Deccan Land

Deccan

JULY 2025

JULY



జులై - 2025
DECCAN LAND, HYDERABAD
155
JULY - 2025

PRGI Regn. No. TELTEL/2012/46784
₹30
సంపుటి : 13
సంచిక : 11

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక





VOL 13వ వసంతంలో
155 ISSUES నూట యాభై ఐదవ సంచిక
పూర్తి చేసుకున్న దక్కన్ ల్యాండ్



- పర్యావరణ వివేకం కావాలి
- అద్భుతమైన అల్లాదుర్గం చరిత్ర
- వేగం, భద్రత, ఖచ్చితత్వం: క్వాంటం టెక్నాలజీ
- మహిళా స్ఫూర్తి ప్రదాత దుర్గాబాయి దేశ్‌ముఖ్




VOL **13**వ వసంతంలో

**155** ISSUES నూట యాభై ఐదవ సంచిక

పూర్తి చేసుకున్న దక్కన్ ల్యాండ్





దక్కన్

పన్నెండు వసంతాల ప్రస్థానం...

తెలంగాణ ఉద్యమ కాలంలో ఆవిర్భవించిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక 2025 జులై సంచికతో 155 నెలలు పూర్తి చేసుకుంది. ఈ కాల వ్యవధిలో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేసి, పునర్నిర్మాణ అవసరాన్ని చాటి చెప్పేందుకు 'దక్కన్‌ల్యాండ్' ఇప్పటి వరకు వెలువడిన సంచికలను (2012, 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020, 2021, 2022, 2023, 2024) సంకలనాలుగా (12 నెలలకు ఒక సంకలనంగా) రూపొందించి పాఠకుల కోరిక మేరకు అందిస్తున్నాం. భవిష్యత్తులో కూడా వచ్చే సంచికలను సంకలనాలుగా తీసుకు వస్తామని తెలియ జేస్తున్నాం. ఆసక్తి కలవారు ఒక్కో సంకలనాన్ని రూ. 400-లకు పొందవచ్చు (పార్శిల్ ఛార్జీలు అదనం).




**సంకలనాలు పొందేందుకు మా చిరునామా:**

ఎడిటర్, 'దక్కన్‌ల్యాండ్'
"చంద్రం" 3-6-712/2, స్ట్రీట్ నెం. 12,
హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029, తెలంగాణ
మొబైల్: 9030626288
Email: desk.deccan@gmail.com
Website: www.deccanland.com

**ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకోసం:**

NAME : DECCAN LAND
BANK : KOTAK MAHINDRA BANK
ACCOUNT NO : 7111218829
IFSC CODE : KKBK0000555
BANK CODE : 000555
MICR CODE : 500485007




## UNESCO, INDIA TENTATIVE LIST (TL) SITE - 2025

**Serial Nomination for Ashokan Edict Sites along the Mauryan Routes:**
Bihar, Uttar Pradesh, Madhya Pradesh, Delhi,
Karnataka, Adhra Pradesh, Gujrat : India

Category: Cultural

## అశోకుని శాసన ప్రదేశాలు

అశోకుని శాసనాలు పురాతన నగరం హరప్పా పతనం తరువాత భారతదేశంలో మొట్టమొదటి లిఖిత శాసనాలుగా గుర్తింపు పొందాయి. విశేషమేమిటంటే, ఈ శాసనాలలో చాలా వరకు వాటి అసలు ప్రదేశాలలో కనిపిస్తాయి ఎందుకంటే అవి స్థిరమైన బండరాళ్లలో చెక్కబడ్డాయి. రాళ్ళు, స్తంభాలపై ఉన్న ఈ శాసనాల ద్వారా, అశోకుడు తన రాచరిక జీవితంలోని కీలకమైన క్షణాలను పంచుకున్నాడు. తన సామ్రాజ్యంలో, దాని సరిహద్దులకు మించి కూడా ప్రజల జీవితాలను మార్చడానికి ప్రయత్నిస్తున్నప్పుడు అతను తన స్వంత ప్రయాణాన్ని ఎలా మార్చుకున్నాడో అతని మాటలు ఒక సంగ్రహావలోకనం ఇస్తాయి.

*ప్రత్యేక వ్యాసం : 27వ పేజీలో*

TRC
TELANGANA
RESOURCE CENTRE

**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: desk.deccan@gmail.com website : www.deccanland.com







## జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు

సామాన్య గీతకార్మికుడై వుండి స్థానిక భూస్వాములను ఎదుర్కొంటూ మొఘల్ పాలకులతో పోరాటం చేసే స్థాయికి, ఖిలషాపురం నుండి గోల్కొండ వరకు ఎదిగిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. మొఘల్ సేనలతో జరిగిన పోరాటంలో 1709లో అమరుడైన పాపన్న తలను ఢిల్లీకి పంపి, మొండాన్ని గోలకొండ కోటగోడకు వేలాడదీసినట్లు చరిత్ర చెబుతుంది. ఆ ప్రదేశాన్ని గుర్తించి అక్కడ 'సర్దార్ సర్వాయి పాపన్న స్మారకాన్ని' నెలకొల్పాలి. అలాగే తెలంగాణలో కొత్తగా ఏర్పడిన జనగామ జిల్లాలోనే ఖిలాషాపురం ఉంది కాబట్టి, ఆ జిల్లాకు 'సర్దార్ సర్వాయి పాపన్న' పేరు పెట్టాలని మొదటి నుండి బహుజన వర్గాలు చేస్తున్న కోరికను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ...

– **రంజిత్ గౌడ్,** నల్లగొండ

❖ ❖ ❖

## ముడుమాల్ మెగాలిథిక్ మెన్హిర్స్

ప్రాచీన చరిత్రకు నిలువెత్తు నిదర్శనం మన ముడుమాల్ మెగాలిథిక్ మెన్హిర్స్. స్టోన్‌హెంజ్ సరసన ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కే అవకాశం కల్గిన మన ముడుమాల్‌కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ, తెలంగాణ ప్రభుత్వం దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్టుతో 2023లో ఒప్పందం కుదుర్చుకొని, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సంస్థ ఛైర్మన్ వేదకుమార్ ఆధ్వర్యంలో 2021లో పరిరక్షణ మరియు అధ్యయనం ప్రారంభించడం తెలంగాణకు గర్వకారణం. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ పరిశోధించిన వివరాలను వరల్డ్ హెరిటేజ్ సెక్షన్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు ఇస్తే అవి యునెస్కోకు సమర్పించాయి. ముడుమాల్‌కు 2025లో యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటు కల్పించడం చాలా సంతోషదాయకం.

– **సత్తార్,** మహబూబ్‌నగర్

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక

ఆషాఢ బోనం తెలంగాణ సంస్కృతికి ప్రతీక. తెలంగాణలో గొలుసుకట్టు చెరువులు తవ్వించిన కాకతీయులు తెలంగాణ సంస్కృతికి ఒక అర్థం చెప్పారు. వారు తవ్వించిన చెరువుల కింద కనీసం 10 నుండి 15 గ్రామాల సాగు, తాగునీటి అవసరాలు తీరేవంటే వారు ఎంత ముందు చూపుతో ఆలోచించారో అర్థం అవుతుంది. అలాగే గ్రామ దేవతలు అయిన పోచమ్మ ఎల్లమ్మ లాంటివి ప్రతి గ్రామంలో చూడొచ్చు. ఆ ఆలయాలు అన్ని చెరువు కట్టల మీద ఉంటూ, కట్టమీది పోచమ్మ, కట్టమీది ఎల్లమ్మ, కట్టమీది మైసమ్మ, దేవాలయాలుగా ప్రసిద్ధి చెందాయి. ప్రతాప రుద్రుని కాలంలో జగదాంబిక అమ్మవారిని పూజించడంతో మొదలైన ఈ సంస్కృతి కొన్ని వందల ఏండ్లుగా కొనసాగుతూ తెలంగాణకే గొప్ప గర్వకారణంగా నిలిచింది.

గోల్కొండ ప్రాంతము కావొచ్చు, లాల్ దర్వాజ ప్రాంతం కావొచ్చు, బల్కంపేట ప్రాంతం కావొచ్చు నిజానికి తెలంగాణకు ప్రకృతిని ఆరాధించే గుణం ఎక్కువగా ఉన్నది. అది దసరా సందర్భంలో కూడా గమనించవచ్చు.

పరవస్తు లోకేశ్వర్‌గారి గురించి చదువుతుంటే హైద్రాబాద్‌లో ఉండే బాషా సౌందర్యం మొత్తం తెలంగాణ భాష సౌందర్యంను చదువుతున్నట్టే అనిపించింది. నాస్తికుడుగా ఆయన సాగించిన ప్రయాణం పూర్వ కాలంలో వాడబడిన వాడుక బాషా పదాల గురించి తెలుసుకునే అవకాశం దొరికింది. ఆయన కథ చదువుతున్నప్పుడు 1872లో తెలంగాణలోకి వచ్చిన ఆర్య సమాజం హైద్రాబాద్‌లో స్వాతంత్ర ఉద్యమం తద్వారా వచ్చిన చైతన్య ఉద్యమాలు అందుకోసం ప్రయత్నం చేసినా మనుషులు అప్రయత్నంగానే మనసులో మెదిలారు. ఆయన 73 ఏండ్ల జీవితాన్ని చూడడం అంటే తెలంగాణలో ఉన్న భూస్వామ్య వ్యవస్థను, అందుకు వ్యతిరేకంగా వచ్చిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంను నేర్చుకోవడమే. ఇది ఇప్పటి కాలపు నాలాంటి వాళ్లకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వచ్చే సంచికలో ఆయన మరిన్ని విషయాలు పంచుకోవాలి అని ముఖ్యంగా ఆంధ్ర మహాసభ తెలంగాణ సమాజం యొక్క చైతన్యం ఎలా దోహదం చేసింది వివరిస్తారని ఆశిస్తూ..

–**భారత అవినాష్,** జనగామ

## పరిశోధకులకు శుభవార్త

### దక్కన్ ల్యాండ్‌కు ISSN ఆమోదం

**దక్కన్ ల్యాండ్ మాసపత్రిక** ISSN (International Standard Serial Number) **ఆమోదం పొందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. మా** ISSN **2581-3188. ప్రముఖ, ఔత్సాహిక, పరిశోధకులు తమ పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక రచనలను ప్రచురింప జేసి వినియోగించుకోవడం ద్వారా ప్రాచుర్యం చేసుకోవడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాం.**

**రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా :**
**"చంద్రం"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029 Telangana.
**సంప్రదించవల్సిన ఆఫీస్ ఫోన్ : 9030626288**
E-mail: desk.deccan@gmail.com
website: www.deccanland.com

**- ఎడిటర్**

ISSN 2581-3188

విషయసూచిక

# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 13 సంచిక : 11 పేజీలు : 60

జులై- 2025

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
edit.deccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

వాణిజ్య ప్రకటనలు
**కె. సచిన్**
86866 64949

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**

కవర్‌పేజీ
**అశోకుని శాసన ప్రదేశాలు**

layout - Composing & Printed @
DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020
Mobile: 90599 50055
deccanpress.hyd@gmail.com


కార్యాలయ చిరునామా
TELANGANA RESOURCE CENTRE
DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288
Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com

**కృతజ్ఞతలు**
దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.

# లోపలి పేజీల్లో...



కవర్ స్టోరీ
27వ పేజీలో



చదరంగం చరిత్ర
భారత్‌దే



మట్టి మనుషులను
మరువొద్దు!


మహిళా స్ఫూర్తి ప్రదాత దుర్గాబాయి దేశ్‌ముఖ్ ............ దక్కన్ న్యూస్ ............ 6
ప్రపంచ దినోత్సవాలు ఆచరణకు స్ఫూర్తి ..... (ఎడిటోరియల్) ......... వేదకుమార్. యం ............ 7
వజ్రాలు కాని వజ్రాలు ............ చకిలం వేణుగోపాలరావు ............ 9
"స్వంత కథ" ............ పరవస్తు లోకేశ్వర్ ............ 11
తెలుగువారి తొలి రాజధాని కోటలింగాల ............ ఈమని శివనాగిరెడ్డి-స్థపతి ............ 13
సమస్త ప్రకృతికి ప్రణామం ............ జుగాష్‌విలి ............ 14
పర్యావరణ వివేకం కావాలి ............ డా॥ ఆర్. సీతారామారావు ............ 15
చదరంగం చరిత్ర మనదే ............ దక్కన్ న్యూస్ ............ 16
వేగం, భద్రత, ఖచ్చితత్వం: క్యూటీ ............ పుట్టా పెద్ద ఓబులేసు ............ 17
ప్లాస్టిక్ ఉత్పత్తితో గుండెకు ముప్పు ............ ప్రీతి బెనర్జీ ............ 21
చాడ బౌద్ధ పురావస్తు ప్రదేశ సందర్శన ............ దక్కన్ న్యూస్ ............ 23
భూమికి దూరమవుతున్న చందమామ ............ కె. సత్యప్రసన్న ............ 24
ఉమ్మడి పశ్చిమ గోదావరి: శిలా మరియు ఖనిజ సంపద ............ కమతం మహేందర్‌రెడ్డి ............ 25
మౌర్య మార్గాల వెంబడి అశోకుని శాసన ప్రదేశాలు ............ వంశీమోహన్ నర్ల ............ 27
ముడుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ సైట్ సందర్శన ............ సయ్యద్ ఖైజర్ భాషా ............ 33
బౌద్ధ మత స్ఫూర్తి - బుద్ధారం కీర్తి ............ ద్యావనపల్లి సత్యనారాయణ ............ 35
ప్రపంచ జనాభా పెరుగుతూ పోతుంది ............ కె.సచిన్ ............ 38
అరుణాచలం సృజించిన అపూర్వ విజ్ఞాన సాహిత్య వల్లరి ...... డా॥ నాగసూరి వేణుగోపాల్ ............ 39
భావోద్వేగాలకు జీవం పోసిన పుస్తకం : అన్/ఫ్రేమ్డ్ లైవ్స్ ............ డా॥ ఎ.ఆర్. కమల్ రాయ్ ............ 43
అద్భుతమైన అల్లాదుర్గం చరిత్ర ............ శ్రీరామోజు హరగోపాల్ ............ 45
జానపద ఇంద్రజాల కళారూపాలు ............ ఆమంచ లోకేష్ ............ 49
ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు ............ ఎసికె. శ్రీహరి ............ 51
సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ............ చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ............ 52
మట్టి మనుషులను మరువొద్దు! ............ విలేజ్ ............ 53
సేంద్రియానికి మద్దతు - భావితరాలకు భవిష్యత్తు ............ సముద్రాల విజయ్ కుమార్ ............ 55
పూటకూళ్ళవ్వ (కథ) ............ మాదారపు వాణిశ్రీ ............ 57


**'దక్కన్ ల్యాండ్'**లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, సంస్కృతి, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే **'దక్కన్ ల్యాండ్'** లక్ష్యం.

# మహిళా స్ఫూర్తిప్రదాత

# దుర్గాబాయి దేశ్‌ముఖ్

## జూలై 15న జయంతి

తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధురాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్యసాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు.



మన ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తుల్లో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయ కోవిదురాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించిన దుర్గాబాయి జన్మదినం జులై 15.

### నెహ్రూనే నిలదీసేంత తెగువ..!

దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించ లేదు.

1909వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యం నుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఉద్యమాల్లో పాల్గొని విరామ సమయాల్లో విద్యాభ్యాసం చేసి... ఎంఎ, బిఎల్, బిఎ ఆనర్స్ చేసి న్యాయకోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు. తదనంతరం టికెట్ కొన్నాకనే లోనికి పంపించారు.

గాంధీజీగారి పిలుపుమేరకు పెద్ద సంఖ్యలో నగదు మొత్తాన్ని, నగలను సేకరించిన దుర్గాబాయి... ఓ బహిరంగ సభలో గాంధీగారికి విరాళంగా అందజేశారు. ఆమెలోని ధైర్యసాహసాలకు, దక్షతకు, కృషి, పట్టుదలకు ఇవే నిదర్శనాలు. స్వాతంత్ర్య సమరంలో, ఉప్పు సత్యాగ్రహంలో టంగుటూరి ప్రకాశంపంతులు, దేశోద్ధారకుని కాశీనాథ నాగేశ్వరరావు వంటి దిగ్గజాలతో కలిసి ఈమె పనిచేశారు.

తరువాత దుర్గాబాయి భారత రాజ్యాంగ రచనాసంఘం సభ్యురాలిగా, ప్లానింగ్ కమీషన్ మెంబరుగా, సాంఘిక సంక్షేమ బోర్డు చైర్‌పర్సన్‌గా, బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్ ప్రెసిడెంటుగా పనిచేశారు. నెహ్రూ, అంబేద్కర్‌వంటి నాయకులతో కలిసి పనిచేసిన ఆమె స్త్రీలకు న్యాయపరమైన హక్కుల సాధన కొరకు తీవ్రంగా కృషిచేశారు.

ఆనాటి ఆర్థికమంత్రి మరియు రిజర్వ్‌బ్యాంకు గవర్నరుగా పనిచేసిన శ్రీ చింతామణి దేశ్‌ముఖ్‌ను దుర్గాబాయి వివాహం చేసుకొన్నారు. అణగారిన, వివక్షతకు గురైన స్త్రీల అభ్యున్నతికి ఈమె ఆంధ్ర మహిళా సభను 1937లో స్థాపించారు. ఇందులోని రెండు ఆసుపత్రులు, మూడు పాఠశాలలు, రెండు కాలేజీలు నేటికీ స్త్రీ అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తున్నాయి.

(తరువాయి 8వ పేజీలో)




# ప్రపంచ దినోత్సవాలు నిర్మాణాత్మక ఆచరణకు స్ఫూర్తినిస్తాయి

నిత్యజీవితంలో ప్రతిరోజూ జాగ్రత్తగా పాటించవలసిన విషయాలను మనుషులు సహజంగానే నిర్లక్ష్యం చేస్తుంటారు. దానివల్ల అనేక రకాల కష్టాలకు నష్టాలకు గురవుతారు. ఈ కష్టనష్టాలు సుదీర్ఘ కాలం కొనసాగవచ్చు. కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. కొన్నిసార్లు శాశ్వతం కావచ్చు. నిర్లక్ష్యం చేయబడుతున్న అంశాలను ప్రజలకు గుర్తుచేసి అప్రమత్తం చేయడం కోసం, సరైన ఆచరణకోసం ఒకో అంశానికి ఒకో ప్రత్యేక దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరపుకోవడం మనకు తెలుసు. ప్రతినెలా కొన్ని ఉంటాయి. చారిత్రిక ప్రాధాన్యతను బట్టి, సంఘటనల ప్రాతినిధ్యాన్ని బట్టి ప్రతినెలా కొన్ని దినోత్సవాలుంటాయి.

ప్రపంచ సుస్థిరతకోసం, ప్రజలమధ్య స్నేహసంబంధాలకోసం, వనరుల వినియోగం కోసం, ప్రపంచశాంతి కోసం, ఆరోగ్యకర ప్రపంచం కోసం ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలమధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. వాటి అమలులో అన్ని దేశాలు నిబద్ధతతో ఉండాలి. కాని ఆచరణలో వైఫల్యాల వల్ల ఫలితాలు సాధించడంలో విఫలమవుతున్నాయి. ఈ ప్రపంచ దినోత్సవాలు ఆయా వ్యవస్థలలో కదలికలు తెస్తాయి.

ఐక్యరాజ్య సమితి నిర్ణయానుసారమో, సంబంధిత వ్యవస్థల సూచనవల్లనో ఈ తేదీలు నిర్ణయించబడతాయి. ఆ తేదీలలో ప్రపంచ వ్యాప్తంగా ఆయా అంశాలపై ప్రదర్శనలు, చర్చలు, ప్రచారాలు, సమావేశాల ద్వారా ప్రజలలో అవగాహన పెంచి కార్యోన్ముఖులను చేయడానికి ఈ దినోత్సవాలు స్ఫూర్తినిస్తాయి.

ప్రకృతి, పర్యావరణం, వైద్యం, ఆరోగ్యం, భూమి, జల సంబంధాలు, వివిధరకాల కాలుష్యాలు, క్రీడలు, కళలు, సంస్కృతి, భాష, ప్రపంచశాంతి వంటి పలు అంశాల గురించి ఈ దినోత్సవాలు జరుపుకుంటున్నాం.

ఈ జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవం, 2న ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం, 3న ప్లాస్టిక్ రహిత ప్రపంచ దినోత్సవం, 11న ప్రపంచ జనాభా దినోత్సవం, 12న పేపర్ బ్యాగ్ డే దినోత్సవం, 20న అంతర్జాతీయ చదరంగ దినోత్సవం, 28న ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం వంటి వివిధ ప్రపంచ దినోత్సవాలను జరుపుకుంటున్నాం.

ఇవన్నీ ఆయా రంగాలలో విశిష్టమైనవే. కనుక అన్నిటినీ గౌరవించాలి. విజయవంతంగా జరుపుకోవాలి. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యాలకు, మేధోవికాసానికి దోహదపడే అంశాలే.

మనిషి జీవితం ఏఏ అంశాలపై ఆధారపడి వుందో ఆ అన్ని అంశాలపట్ల సరైన అవగాహన కలిగి వుండాలి. ఆ అంశాల గుణదోషాలను అర్థం చేసుకోవాలి. రావాల్సిన మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆచరణల పట్ల విచక్షణతో మెలగాలి.

ఈ దినోత్సవాలు జరుపుకోవడంలో ప్రధాన ఉద్దేశం యిదే. వీటిని సద్వినియోగం చేసుకొని మన జీవితాలను మెరుగుపరుచుకుందాం.

వేదకుమార్.యం

(మణికొండ వేదకుమార్)
ఎడిటర్

(6వ పేజీ తరువాయి)

1943లో దుర్గాబాయి ఆంధ్రమహిళ అనే పేరుతో ఒక మాస పత్రికను కూడా నడిపారు. తద్వారా సరళమైన భాషలో ఆలోచనాత్మకమైన అంశాల్ని ముందుపెట్టి ప్రజల్ని చైతన్యవంతం చేయగలిగారు. తదనంతర కాలంలో దానిపేరు 'విజయదుర్గ'గా మార్చారు. ఆ పత్రికను ఇంగ్లీషు, తెలుగు రెండు భాషల్లో ప్రచురించారు. 'లక్ష్మి' అనే నవల సీరియల్‌గా ప్రచురించారు. చిన్నతనం నుంచీ శారద, భారతి, గృహలక్ష్మి, ఆంధ్రమహిళ పత్రికల్లో అనేక వ్యాసాలు రాశారు. ప్రేమ్‌చంద్ కథలను తెలుగులోకి అనువదించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1971లోనే ఆమె వయోజన విద్యాప్రాప్తికి చేసిన ఎనలేని కృషికిగానూ "నెహ్రూ లిటరరీ అవార్డు"ను అందుకున్నారు. అవే గాకుండా.. ప్రపంచశాంతి బహుమతినీ, పాల్.జి. హెూస్‌మ్యాన్ బహుమతులను కూడా ఆమె అందుకున్నారు. భారత ప్రభుత్వం ఆమెను పద్మవిభూషణ్‌తో సత్కరించింది. కాగా... పద్మవిభూషణ్ అందుకున్న తొలి తెలుగు మహిళగా కూడా దుర్గాబాయి రికార్డులకెక్కారు.




బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు. అయితేనేం మరణంలేని ఓ వ్యవస్థగా ఆమె ఎప్పుడూ మనమధ్యనే చిరస్థాయిగా నిలిచి ఉంటారు.

– దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

## చందాదారులుగా చేరండి... చేర్పించండి...

***పాఠకులకు, రచయితలకు, పరిశోధకులకు... నమస్సులు.***

తెలంగాణ ఉద్యమ సందర్భంలో పుట్టిన తెలుగు మాసపత్రిక దక్కన్‌లాండ్. తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో ఉద్యమానికి దిశా నిర్దేశం చేసేలా ఎందరో ప్రముఖుల వ్యాసాలను అందించింది. టిఆర్‌సి 'చర్చ' సారాంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళింది. తెలంగాణ భావజాలాన్ని బలోపేతం చేసింది. స్వరాష్ట్ర ఆవిర్భావం తర్వాత దక్కన్‌లాండ్ తెలంగాణ పునర్ నిర్మాణంతో తనదైన పాత్రను పోషిస్తున్నది. తెలంగాణ తనదైన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, మరింత పరిపుష్ఠం చేసుకునేదానికి దోహదం చేస్తున్నది.

ఈ నేపథ్యంలో సామాజిక అంశాలతోపాటు, పర్యావరణం, చరిత్ర, వివిధ చేతివృత్తుల కళారూపాలు, నైపుణ్యాలు, వారసత్వం, పర్యాటకం లాంటి అంశాలపై కథనాలను వెలువరిస్తున్నది. ప్రజా సంక్షేమం కోసం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తుంది. 2012 సెప్టెంబర్‌లో ప్రారంభమైన పత్రిక ఇప్పటి వరకూ మీ అందరి సహకారాలతో కొనసాగుతూ వస్తుంది. ఇప్పటికే ఎంతో మంది మిత్రులు, శ్రేయోభిలాషులు, తమ చందాలతో పాటు, చందాదారులను చేర్పించడంలో తమ సహకారాన్ని అందిస్తున్నారు. వారికి ధన్యవాదాలు.

అయినప్పటికీ పత్రిక నిర్వహణ కష్టసాధ్యంగా ఉంది. దక్కన్‌లాండ్ మనందరిది. పదికాలాల పాటు పత్రిక సజావుగా వెలువడే బాధ్యత మన అందరిదీ.

చందా పూర్తయిన వారు తమ చందాలను రెన్యూవల్ చేసుకుని కాంప్లిమెంటరీ కాపీలు అందుతున్న వారు కూడా చందాదారులుగా చేరి, మిత్రులను చేర్పించి సహకరిస్తారని ఆశిస్తూ...

ధన్యవాదాలతో... మీ

**– మణికొండ వేదకుమార్**

సంపాదకులు

**చందా వివరాలు:**

వార్షిక చందా : రూ. 300 2 సం॥లకు : రూ. 600

*'దక్కన్ ల్యాండ్' పేరిట ఎం.ఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

**చిరునామా :**

**DECCAN LAND :**

**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com ww.deccanland.com

**దక్కన్‌ల్యాండ్ బ్యాంకు ఖాతా వివరములు:**

| | |
|---|---|
| Name | : DECCAN LAND |
| Bank | : KOTAK MAHINDRA BANK |
| A/c No | : 7111218829 |
| IFSC Code | : KKBK0007463 |
| Branch Code | : 007463 |

# వజ్రాలు కాని వజ్రాలు

వజ్రాలు సహజ పరిస్థితిలో భూమి అడుగున లోతుల్లో అధికపీడనం ఉష్ణోగ్రత వద్ద ఏర్పడి పైపొర లోపలికి అంతర్గమాల ద్వారా చేరిన కర్బన రూపాలు. ఇవి చాలా అరుదుగా మాత్రమే దొరుకుతాయి. వజ్రాలకు ఉన్న వాణిజ్య విలువవల్ల అందరికీ అందుబాటులో ఉండవు. ఈ కారణంగా అనేక ఇతర ఖనిజ/కృత్రిమ పదార్థాలు వజ్రాలకు ప్రత్యామ్నాయంగా వాడబడుతున్నాయి. వాణిజ్యపరంగా వీటిని కూడా “వజ్రాలు” అనే అంటారు. వీటికిగల వజ్రాన్ని పోలిన లక్షణాలవల్ల తరచుగా వజ్రాలు అనే పదం వీటికి కూడా వర్తింప చేస్తున్నారు.


వాటిలో కొన్ని

**మార్క్విస్ వజ్రం:**

మార్క్విస్ ఆకారంలో మలచిన సింథటిక్ జిర్కాన్. దాని అసాధారణ ప్రకాశం కారణంగా వజ్రం అని పిలువబడుతుంది.

**తెల్ల పుష్పరాగము:**

(సింథటిక్ లేదా సహజమైనది) దాని రంగులేని రూపాన్ని కలిగి ఉండటం వలన వజ్రాలు అని పిలుస్తారు. వక్రీభవన సూచిక 1.61 నుండి 1.63 వరకు మరియు కాఠిన్యం మోహ్స్ స్కేలుపై 8గా ఉంటుంది. ఇది తెల్లగా మెత్తగా కనిపించేలా ఉంటుంది.



**క్యూబిక్ జిర్కాన్(CZ):**

ఇది ఒక సింథటిక్ జిర్కాన్, దాని వజ్రం లాంటి రూపం కారణంగా CZ అని ప్రసిద్ది చెందింది. జిర్కాన్ వక్రీభవన సూచిక 1.81 నుండి 2.01 మరియు కాఠిన్యం 6 నుండి 7.5 వరకు ఉంటుంది.

సహజ వజ్రాల లభ్యత తక్కువ ఉండటం, అందులోను జెమ్ గ్రేడ్ వజ్రాలు అరుదుగా ఉండటం వల్ల వీటి ప్రత్యామ్నాయాల కోసం మార్కెట్లో నిరంతరం ప్రయత్నాలు జరుగుతున్నాయి. వీటిలో కొన్ని వజ్రాలకు దగ్గరి పోలికలు ఉన్న ఇతర రత్నాలు కాగా ఇంకొన్ని కృత్రిమ రత్నాలు, అనుకరణలు (Imitations) ఉన్నాయి. రత్నం రూపాన్ని అనుకరించేవి, కానీ విభిన్న రసాయనిక కలయికలను కలిగి ఉండే పదార్థాన్ని సిమ్యులెంట్స్ (సమరూపకాలు) అంటారు. మరొక రత్నం స్థానంలో దానికి బదులుగా ఉపయోగించే పదార్థాన్ని ప్రత్యామ్నాయం (substitute) అంటారు.

**మోయిసనైట్:**

CZ వంటి తక్కువ ధరకు దొరికే సమరూపాలు కాకుండా, మోయిసనైట్ (Moissanite) అనే ఖనిజం (ల్యాబ్ సృష్టించిన కృత్రిమ పదార్థాన్ని) డైమండ్ సిమ్యులేంట్‌గా కూడా ఉపయోగిస్తారు. ఇది చాలా తక్కువ పరిమాణంలో సహజంగా కూడా లభిస్తుంది. హెన్రీ మోయిసన్ అనే ఫ్రెంచ్ శాస్త్రజ్ఞుడు దీన్ని 1893లో అరిజోనాలో ఒక మీటియోరైట్ క్రేటర్ లో కనుగొన్నారు. ప్రస్తుతం ఎక్కువభాగం కృత్రిమంగా తయారు చేయబడుతుంది. ఇది ఒక silicon carbide (SIC). దీని ప్రకాశం మరియు కాఠిన్యం వజ్రానికి చాలా దగ్గరగా ఉంటుంది. 2.65 వక్రీభవన సూచిక, డబుల్ వక్రీభవనం మరియు తక్కువ కాఠిన్యం (9.25) కారణంగా దీనిని వజ్రం నుండి వేరుగా గుర్తించవచ్చు. అయితే ధర CZ కంటే ఎక్కువ కానీ వజ్రంతో పోలిస్తే చాలా తక్కువ. సాధారణంగా ఇది రంగు లేకుండా ఉంటుంది కాని అరుదుగా ఇతర రంగుల్లో కూడా ఉంటుంది. ఆభరణాల తయారీ, వజ్రానికి ప్రత్యామ్నాయం గానే కాకుండా దీనికి ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ, ఎనర్జీ స్టోరేజ్, తదితర పారిశ్రామిక ఉపయోగాలు ఉన్నాయి.

**White sapphire:**

రంగులేని రూపం మరియు తేజస్సు కారణంగా తెల్లని నీలమణి వజ్రాన్ని తలపిస్తుంది. వక్రీభవన సూచిక 1.76 నుండి 1.82 వరకు, మోహ్స్ స్కేల్ పై కాఠిన్యం 9 ఉంటుంది. వజ్రం కంటే తక్కువ ధర ఉన్నప్పటికీ నాణ్యతలో దగ్గరగా ఉండటం వల్ల ఇది వజ్రానికి ఉత్తమ ప్రత్యామ్నాయం కావచ్చు.

**స్పినెల్:**

సింథటిక్ స్పినెల్ వజ్రం యొక్క మెరుపును అనుకరిస్తుంది కాబట్టి దీనిని వజ్రం యొక్క సిమ్యులెంట్‌గా కూడా పరిగణిస్తారు. దీని వక్రీభవన సూచిక 1.71 మరియు కాఠిన్యం 7.5 నుండి 8 వరకు ఉంటుంది. వజ్రం యొక్క అగ్ని మరియు వ్యాప్తి దీనికి లోపించింది.

**హెర్కిమర్ డైమండ్స్:**

హెర్కిమర్ డైమండ్స్ అనేవి ప్రధానంగా హెర్కిమర్ కంట్రీ న్యూయార్క్‌లో కనిపించే ఒక రకమైన క్వార్ట్జ్ స్ఫటికాలు. అవి మంచి స్పష్టత మరియు ప్రకాశం కలిగిన డబుల్ కోణాకార స్పష్టమైన స్ఫటికాలు. వజ్రంలా మెరిసే ప్రత్యేక లక్షణాల కారణంగా వాటిని హెర్కిమర్ వజ్రాలు అని పిలుస్తారు.

ఇవి భారతదేశంలో కూడా దొరుకుతాయని తెలిసింది. కెరిమెరి సమీపంలోని ఇంటర్‌ట్రాపియన్ బెడ్స్ నుండి హెర్కిమర్ డైమండ్స్‌ను మా కొత్త తెలంగాణచరిత్రబృందం నివేదించడం గమనార్హం.



**కృత్రిమ వజ్రాలు:**

ప్రయోగశాలలో తయారుచేసిన వజ్రాలు లేదా కల్చర్డ్ వజ్రాలు అని కూడా పిలువబడే సింథటిక్ వజ్రాలు ఇటీవలి సంవత్సరాలలో ప్రజాదరణ పొందుతున్నాయి. ఈ వజ్రాలు సహజ వజ్రాలను ప్రతిబింబించే అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సృష్టించబడ్డాయి. కానీ పర్యావరణ ప్రభావాలు మరియు ఖర్చు గణనీయంగా తక్కువగా ఉంటుంది.ప్రస్తుతం మార్కెట్లో సింథటిక్ వజ్రాలు ట్రెండ్ అవుతున్నాయి. ప్రపంచ సింథటిక్ వజ్రాల మార్కెట్ 2020 నుండి 2025 వరకు 21.4 CARGతో వృద్ధి చెందుతుంది అని మార్కెట్ వర్గల అంచనా. ఈ అసాధారణ వృద్ధికి ప్రధాన కారణం కృత్రిమవజ్రాలు సహజవజ్రాల కంటే చాలా చౌకగా ఉండటం, సహజవజ్రాల రూపాన్ని మరియు అనుభూతిని కోరుకునే వినియోగదారులకు కృత్రిమ వజ్రాలు ఆకర్షణీయమైన ప్రత్యమ్నాయంగా మారాయి.

కాని ఈ వజ్రాలకు కొన్ని నాణ్యతా నియంత్రణ సమస్యలతో పాటు, పునఃవిక్రయ విలువ లేకపోవటం వంటి ప్రతికూలతలు ఉన్నాయి. పైగా గ్రాహకులు వీటిని నిజమైన సహజ వజ్రాలుగా భావించి మోసపోయే అవకాశం కూడా ఉంటుంది.

కృత్రిమ వజ్రాలు ప్రయోగశాలలో సృష్టించబడి, వజ్రాల యొక్క రసాయనిక భౌతిక లక్షణాలు కల పదార్థాలు. వీటిని సహజ వజ్రాల నుండి వేరుగా గుర్తించడం చాలా కష్టతరం. ఇవి రెండు రకాలు ఒకటి హై ప్రెషర్ హై టెంపరేచర్ (HPHT) పద్ధతిలో తయారు చేసినవి. రెండు కెమికల్ వేపర్ డిపాజిషన్ ప్రక్రియ ద్వారా తయారు చేసినవి (CVD). అతి సూక్ష్మ వజ్రాలను తయారు చేసే "డెటోనేషన్ సింథసిస్" అనే మూడవ ప్రక్రియ కూడా (Detonation synthesis) ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. Crystalization inside Liquid metal మరియు Ultra sound cavitation అనే ఇంకో రెండు ప్రక్రియల పైకూడా పరిశోధనలు జరుగుతున్నాయి.

(తరువాయి వచ్చే సంచికలో)

-చకిలం వేణుగోపాలరావు
డిప్యూటి డైరెక్టర్ జనరల్ జిఎస్ఐ(రి)
m: 9866449348
e : venugopal.chakilam1@gmail.com

- శ్రీరామోజు హరగోపాల్,
m : 99494 98698
e: akshara25@gmail.com

చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన



పెద్దలు రాసిన పిల్లల కథలు
(ఉమ్మడి పది జిల్లాలు)
10 పుస్తకాల సెట్ ధర రూ.350.
తగ్గింపు ధర రూ.300
ప్రతులకు
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.
మరియు
'భూపతి సదన్' 3-6-716, స్ట్రీట్
నెం.12, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88
email: edit.chelimi@gmail.com
website : www.balachelimi.com

# "స్వంత కథ"

(గత సంచిక తరువాయి)

సరే. మళ్లీ మనం మా బాపు పరవస్తు జియ్యరు స్వామి గారి వద్దకు వెళ్లుదాం. ఆయనా, ప్రజాకవి కాళోజీ నారాయణరావుగారు ఇద్దరూ 1915వ సంవత్సరంలోనే మడికొండ గడ్డమీద జన్మించారు. వారిద్దరు సమకాలికులు. ఇద్దరు కూడా హన్మకొండలోని "మర్కజీ" స్కూలు విద్యార్థులే. మా బాపు "తహెతానియా" అంటే మిడిల్ స్కూలు అయిపోగానే టీచర్ ట్రేయినింగ్ కోర్సు చేసి ఏకోపాధ్యాయ పాఠశాలలో టీచర్ ఉద్యోగం 1935లో సంపాదించినాడు. మరాఠ్వాడా గ్రామాలలో టీచర్‌గా పనిచేస్తూ 1948 పోలీస్ యాక్షన్ పూర్తికాగానే హైద్రాబాద్ నగరానికి పర్మనెంటుగా తబాదలా అయినాడు.



ఇక మా అమ్మ జగన్నాథమ్మ. ఆమె తిరునగరి వంశానికి సంబంధించినది. ఆమె పుట్టినిల్లు హైద్రాబాదు నగరం. ఆమె పేరు పుట్టుక వెనుక కూడా ఒక పిట్ట కథ ఉంది. ఆమె నాయనగారు అంటే నా మాతామహుడు ఒక భక్తుడు. కాలి నడకన పుణ్యతీర్థాలకు సంచారం చేసేవాడు. ఒకసారి ఆయన ఓఢ్రదేశంలోని పూరీ జగన్నాథ దేవాలయానికి వెళ్లి వచ్చేసరికి ఆయన అర్ధాంగి అంటే మా అమ్మమ్మగారు ఆడ పిల్లకు జన్మనిచ్చిందట. జగన్నాథుని దర్శనానంతరం పుట్టిన బిడ్డ కావున జగన్నాథమ్మ అని నామకరణం చేసాడట. ఆయన కవి, పండితుడు. గొంతెత్తి శ్రావ్యంగా పాండు రంగని కీర్తనలు పాడేవాడట. అపుడపుడు ఆరవ నిజాం మెహబూబ్ అలీ పాషా దర్బారుకు వెళ్లి ఒక పద్యమో, పంచరత్నాలో పాడితే నవాబుగారు సంతసించి ఒక అష్రఫీ (బంగారు నాణెం) ఇచ్చేవాడట. ఆయన అట్లా వచ్చిన అష్రఫీలన్నీ జమచేసి ఒక బంగ్లా కట్టుకున్నాడట. మా మాతామహుడి వంశపారం పర్య లక్షణాల వలన నాకు సాహిత్యాభిలాషా, సంచార సుగుణాలు అబ్బినవని నా అభిప్రాయం.

నాకు నా బాల్యదశలో మా ఇల్లు మా కుటుంబమే నా మొదటి పాఠశాలగా మారింది. ఇల్లు ఇల్లంతా విద్యాగంధ సువాసనలే. మా అమ్మమ్మకు రెండు కండ్లూ కనిపించవు. అయినా మా పెద్దక్క ఆమెకు కథల పుస్తకాలు చదివి వినిపిస్తుంటే సందర్భానుసారంగా ఆమె నవ్వుతూ ఏడుస్తూ ఆ కథలు వినేది. తాను కూడా తన మనవరాళ్లకు కట్టుకథలు, పిట్టకథలు వినిపించేది. ఇంట్లో మా అమ్మా, బాపు, అక్కలు అందరూ చదువరులే. లైబ్రరీల నుండి పుస్తకాలు తెప్పించుకుని చదివేవారు.

నా అదృష్టం కొద్ది నాకు పాలు, పాట, రంగురంగుల బొమ్మల కథల పుస్తకాలు ఏకకాలంలో తొలి బాల్యదశలో పరిచయం అయినాయి. అదెట్లా అంటే ఇంటిపని వంటపని అంతా అయినాక మా అమ్మ నన్ను పక్కలో పండబెట్టుకుని, పాలు త్రాగిస్తూ, తను చేతిల చందమామ, రంగుల బొమ్మల కథల పుస్తకం పట్టుకుని ఏకదీక్షగా చదువుకుంటూ ఆ అక్షరాల ప్రపంచంలో లీనమైపోయేది. నేను పాలు తాగినంత సేపు తాగి కడుపునిండినాక పాట కోసమో, పదం కోసమో అమ్మ ముఖంవైపు తల ఎత్తి చూసేసరికి అమ్మముఖం చందమామ కథల పుస్తకం వైపు తిరిగి ఉండేది. నేను మళ్లీ ఆ పత్రిక వైపు ముఖం తిప్పి చూసేవాడిని.

అదొక రంగురంగుల ప్రపంచం. బొమ్మల ప్రపంచం. ఆ బొమ్మలన్నీ నన్నే చూస్తూ, నాతో మాట్లాడుతున్నట్లుగానే అనిపించేది. రాక్షసులను, మాంత్రికులను, దయ్యాలను చూస్తుంటే భయం అనిపించి, దేవతలు, దేవుండ్లు, పక్షులు, జంతువుల బొమ్మలు తెలియని సంతోషాన్ని కలిగించేవి. అక్షరజ్ఞానం లేని నాకు రంగు రంగుల బొమ్మల ద్వారా జ్ఞానమార్గం లోకి ఓం ప్రథమంగా అడుగుపెట్టాను.

రంగుల బొమ్మల తర్వాత పాటలు నా బాల్య జీవితాన్ని, కాంతిమయంగా వెలిగించాయి. మా ఇల్లు ఇల్లంతా కూచుంటే ఒక కథ నిలుచుంటే ఒక పాటలా ఉండేది. మా అమ్మది కమనీయమైన కంఠస్వరం. పాటలో ఒక పదాన్ని విడగొట్టి, విడగొట్టిన విరామంలో ఒక తీగలాంటి అలౌకిక రాగాన్ని తీసేది. బాలుడినైన నాకు ఆ పాట అర్థం కాకున్నా ఆ రాగం నన్ను బలంగా పట్టుకుని వెంటాడేది. ఆ పాటలు, ఎప్పుడు, ఏ కాలంలో ఎవరు రాసారో ఎవరికీ ఇప్పటికీ తెలియదు.

*'ఆచ్చి పిట్టమ్మా – పిట్టరావే పిట్టా – పిల్లల్లా తల్లీ.*
*కోలా తేవే పిట్టా – కోమాండ్లా తల్లీ.*
*రావే రావే పిట్టా – రతనాల పిట్టా.*
*మా చిన్ని నాయినా – ఏందుకేడ్చిండు.*
*ఏడ్వాకూ ఏడ్వాకూ – ఒ చిన్ను నాయినా*
*ఏడిస్తే నీ కండ్లూ – నీలాలూ కారు*
*నీ కండ్లా నీలాలూ – నే జూడాలేను.*
*నా చిన్ని నాయినా – ఎక్కడాడి వచ్చే*
*తంగేడు చెట్టు క్రిందా – రింగాడి వచ్చే.*
*ఏడ్వాకూ ఏడ్వాకూ – నా చిన్ని నాయినా*
*ఏడిస్తే నీ మామ – బుద్ధులూ చెప్పు.'*

అమ్మ పాడే మరో భజన గీతం నన్ను మంత్రించి, మరిపించి, మురిపించేది.

*'రండయ్యో, రండయ్యో – పండారీ పురమునకూ*
*పదామూ రండయ్యో. – రంగా శ్రీరంగా*
*ఏదీ గతినాకూ.'* – పండరి పురమున
ఇటుక రాతిపై పడుకుని ఉన్నాడే.

మా చిన్నప్పుడు మేం చాలా బక్క ప్రాణులం. ఊc అంటే రోగాలు. ఆc అంటే రోగాలు. మాకు రోగాలు వస్తే రాత్రుళ్లు నిద్రలు లేకపోయేది. శివరాత్రి జాగారాలే. అమ్మకు పగలంతా చాకిరితో నడుములు విరిగేపని. ఒళ్లు హూనం హూనం అయ్యి రాత్రి పూట

మొద్దు నిద్రపోయేది. మేం జ్వరం బాధతో మూలుగుతుంటే మా బాపుకు నిద్రపట్టకపోయేది. మా పక్కన పడుకుని జోకొడుతూ ఆ అంటూ రాగాలాపన మొదలు పెట్టగానే మా మూలుగులు ఆగిపోయేవి.

*బుజబుజ రేకుల బుజ్జయ్యా – కథ చెబుతా విను కన్నయ్యా*
*కాకి బజారుకు పోయిందీ – మాంసం ముక్కా తెచ్చిందీ*
*చెట్టు మీదా కూచుందీ – నక్కా ఒకటి వచ్చిందీ*
*మాంసం ముక్కను చూసింది....*

ఇట్లా పాటను అసువుగా అప్పటికప్పుడు కల్పించి రాగయుక్తంగా పాడేవాడు. మా అమ్మాబాపులు మాకు వారసత్వ సంపదగా ఆస్తులను ఇవ్వకున్నా కథలను, పాటలను దండిగా, మెండుగా ఇచ్చారు. అమ్మ చెప్పే ఆవు–పులి కథ వింటుంటే నాకు దుఃఖం ముంచుకొచ్చేది. "చేపా చేపా ఎందుకెండలేదు" చివర్ల ఓ చీమ చెప్పిన జవాబు విని కిలకిలా నవ్వేది. మా నాయనమ్మ చెప్పే జిత్తులమారి నక్కబావ కథలు ఆమె ప్రారంభించక ముందే మాకు నవ్వులు వచ్చేవి. ఇల్లు అలుకుతూ అలుకుతూ చివరికి తన పేరునే మరిచిపోయిన ఈగ కథ కూడా మాకు ఇష్టంగా ఉండేది. మనుషులను తినే పెద్ద పులి అన్నా, పగబట్టే పాములన్నా కరిచే కుక్కలన్నా మాకు భయం ఉండి రాత్రుళ్లు కలల్లోకి వచ్చి మమ్మల్ని రాత్రిపూట మేల్కొల్పేవి. కొంచెం పెద్దగయినాక దొంగలు మా కలల్లోకి వచ్చి మమ్మల్ని భయపెట్టేవారు.

**మా అమ్మాబాపులు మాకు వారసత్వ సంపదగా ఆస్తులను ఇవ్వకున్నా కథలను, పాటలను దండిగా, మెండుగా ఇచ్చారు. అమ్మ చెప్పే ఆవు–పులి కథ వింటుంటే నాకు దుఃఖం ముంచుకొచ్చేది.**

ఇక మా బాపు సర్కారీ ప్రాథమిక పాఠశాలకు "సదర్ సాబ్" అంటే హెడ్‌మాస్టర్. ఎండాకాలం సెలవులలో ఆయన స్కూలు గ్రంథాలయం నుండి తెలుగు పిల్లల కథల పుస్తకాలు పట్టుకొచ్చేవాడు. ఇక ఆ నెలన్నర ఇంటిల పుస్తకాల పండుగ. ప్రతి కథకు బొమ్మలుండేవి. కథ మధ్యలో బొమ్మల్ని చూస్తూ ఊహ లోకాలలో తేలిపోయేవారం. ప్రతి కథ చివరలో కథకు సంబంధించిన పాట రాగయుక్తంగా ఉండేది.

చిట్టి పొట్టి కథలు, పాటలు చందమామ పత్రిక దాటి పిల్లల నవలా పఠనం, టీచర్‌గా పనిచేస్తున్న మా చిన్నక్క వెంకటమ్మ పుణ్యమా అని ప్రారంభమయ్యింది. ఆమె తన స్కూలు నుండి ఒక అద్భుతమైన నవల పట్టుకొచ్చి నా జీవితాన్ని ఒక మలుపు త్రిప్పి కొత్త మజిలీలోకి ప్రవేశపెట్టింది. అది ఆర్.కె. నారాయణ్ రాసిన "స్వామి స్నేహితులు" తెలుగు అనువాద నవల. దాంతో నాకు నా ఊహలోకాల కొత్త ద్వారాలు తెరుచుకున్నాయి. స్వామి పాత్ర నా (Alter Ego) ఆత్మకు ప్రతిబింబ మయ్యింది. నా లోపలి మనోవీధులు మరింత విశాలమైన్నాయి. మా అమ్మా, బాపుకు గ్రంథాలయంలో సభ్యత్వం ఉన్నందున నాతో నవలలు తెప్పించుకునేవారు. అట్లా నాకు కొన్ని పిల్లల నవలలు దొరికాయి. పోలవరపు శ్రీహరి రావు రాసిన "బజారు బిడ్డలు" గొల్లపూడి మారుతీరావు రాసిన "రజనీకాంత్" గీతా సుబ్బారావు రాసిన "పారిపోయిన బఠానీ" పిల్లల నవలలు నా రాబోయే "భవిష్యత్ చిత్ర పటాన్ని" చిత్రిక పట్టటమే గాక తీర్చిదిద్దాయి.

అది డిటెక్టివ్ నవలలు సాహిత్య లోకాన్ని రాజ్యమేలుతున్న కాలం. నేను కౌమార దశను దాటి నవ యవ్వన ప్రాంగణంలో కాలిడుతున్న కాలం. ఇంట్లో అందరూ ఆ పుస్తకాలు చదువుతున్నపుడు వారందరి కన్నా ముందే నేను వాటిని కరకరా పరపరా నమిలి మింగేసేవాడ్ని. కొమ్మూరి సాంబశివరావు, టెంపోరావు, విశ్వప్రసాద్‌ల రచనలు నాకు ప్రాణప్రదమైన్నాయి. నా రక్తంలోని సాహస ప్రవృత్తిని అవి రెచ్చగొట్టటమే గాక చక్కిలిగింతలు పెట్టే ఆ లలిత లలిత శృంగారం నాలో "నిద్ర పోతున్న చెరువులో నీలి అలల్లాగ" ప్రకంపనాలు సృష్టించేవి. చిన్న పిల్లలు డిటెక్టివ్ పుస్తకాలు చదువరాదని మా బాపు హిత బోధ చేసినా మనం మాత్రం "హమ్ నహీఀ సుద్‌రింగే" బాపతు.

ఒక రోజు సాయంకాలం మల్లెపందిరి క్రింద మంచమేసుకుని, కాలు మీద కాలువేసుకుని పురుసత్‌గ కొమ్మూరి సాంబశివరావు "నల్లతేలు" డిటెక్టివ్ నవల చదువుతుంటే పానకంలో పుడకలా మా ట్యూషన్‌సార్ వచ్చి 'ఏమోయ్! నువ్వు డిటెక్టివ్ నవలలు కూడా చదువుతావా? ఇట్లయితే నువ్వు బాగుపడ్డట్టే! పదిసార్లు రాసినా నువ్వు హెచ్.ఎస్.సి పరీక్షలు పాస్ కావు అని ఘోరాతిఘోరంగా కోపిష్ఠి విశ్వామిత్రుడిలా శపించాడు.

ఆ తర్వాత నేను ఇంకా ఇంకా బాగా చెడిపోయాను. స్కూలు చదువులు, పాఠ్య పుస్తకాలు రసవిహీనంగా, రంగు రుచి వాసనా లేని ఇసుప గుగ్గిళ్లలాగా అనిపించసాగాయి. తరగతి గదిలో ఒక మూల ఆఖరి బెంచీలో ఆసీనుడనై ఇలను వదిలి కలల్లో, ఊహల్లో రంగుల లోకాల్లో తేలిపోయేవాడిని.


ఆ తర్వాత రోగం ముదిరి పైత్యం పెరిగింది. ఏకంగా స్కూలుకు డుమ్మాకొట్టి గ్రంథాలయాల్లో కూచుని గంటలు, గంటలు పుస్తకాల రుచి మరిగాను. వరుసగా పదిరోజులు స్కూలు మానేసినందున ఇంటికి కబురందిన వార్త నాకు తెలిసి, దేహ శుద్ధికి శంకించి ఆపైన జంకి బైరాగీటిక్కెట్టు మీద బెజవాడ బండీ పట్టుకున్నాను. ఆ నగరంలో మురమరాలు బుక్కుతూ అందులోకి గల్లా ఉప్పు, పచ్చి మిరపకాయ ముక్కలు నంచుకుంటూ, సర్కారీ నల్లాల క్రింద మూతి పెట్టి నీళ్లు త్రాగుతూ, "ఉప్పులు–ఉపోసాలు" పడుతూ ఇండ్ల అరుగుల మీదా, బజారుల్లోని ఫుట్‌పాత్‌ల మీదా నిద్రపోతూ, బైరాగులతో, సన్యాసులతో కొన్ని దూరాలు నడుచుకుంటూ "బజారు బిడ్డ" వలె బ్రతికి ఇంటిమీది మనాదితో గృహోన్ముఖుణ్ణి అయినాను. నా దేశ సంచారానికి అది తొలిమెట్టు. అప్పటికి నాకు సంజీవ్‌దేవ్, రాహుల్ సాంకృత్యాయన్‌లు పరిచయం కాలేదు. ఆదినారాయణ ఇంకా పుట్టలేదు.

త్రికరణశుద్ధిగా వాంఛించి, ఏరీ కోరి హెచ్‌ఎస్‌సీ పరీక్షలు నిర్లక్ష్యంగా సగంసగం రాసి ఉద్దేశ్యపూరకంగానే, విజయవంతంగా విఫలమైనాను. ఆ విధంబుగా పూజ్యులైన నా మాతా, పితరులకు నేనొక సమస్యాత్మక పుత్ర రత్నాన్ని కూడా అయినాను.

నేరం నాది కాదు నాలోపల నరనరాల్లో ప్రవహించే నా పూర్వుల రక్తానిది. జన్యు కారణ సంభూతుడిని. నా రక్తంలో సంచార తత్వానికి నా పూర్వీకులు కూడా బాధ్యులే.

(తరువాయి వచ్చే సంచికలో)

–పరవస్తు లోకేశ్వర్,
m: 91606 80847
e : lokeshwar.hyderabadi@gmail.com



# తెలుగువారి తొలి రాజధాని కోటలింగాల

శాతవాహనులు తమ పరిపాలన ప్రారంభించింది ప్రతిష్ఠాన (పైథాన్)పురం నుంచి కాదనీ, తెలుగుకు 'ఆణ'మైన తెలంగాణాలోని కోటలింగాల కోటనుంచి అని తెలిసిన తరువాత తెలంగాణాతో పాటు తెలుగునేలంతా పులకించింది. గర్వంతో తొణికిసలాడింది. 1978లో రాష్ట్ర పురావస్తుశాఖ, వి.వి.కృష్ణశాస్త్రి, ఎన్నెస్ రామచంద్రమూర్తిల ఆధ్వర్యంలో కోటలింగాల (ప్రస్తుతం జగిత్యాల జిల్లా)లో జరిపిన తవ్వకాల్లో విస్తుబోయే పురాతన ఆనవాళ్లు బయల్పడినాయి. శాతవాహన వంశ మూలపురుషుడైన ఛి(సి)ముక శాతవాహనుడు సా.శ.పూ. 1వ వతాబ్దిలో సామంత స్థాయి నుంచి, రాజుగా ఎదిగి, సొంత రాజ్యానికి హద్దుల్ని, సరిహద్దుల్నీ నిర్ణయించి, శతృతుర్భేద్యమైన కోటను కట్టుకొన్నాడు. కోటలింగాలను రాజధానిగా చేసుకొని పాలించాడు. తవ్వకాల్లో సా.శ.పూ.4వ శతాబ్ది (మౌర్యుల సమకాలీనం)కి చెందిన మట్టి, ఇటుకలతో కట్టిన కోటగోడలు, నాలుగు మూలల్లో బురుజులు, ఎదురుగా రాజప్రాసాదం, ప్రవేశగోపురంతో పాటు, ఇళ్లు, మరెన్నో కట్టడాల పునాదులు, పురావస్తువులు వెలుగుచూశాయి. మెగస్తనీసు ఇండికాలో పేర్కొన్న ముప్పై కోట గోడలతో నున్న ఆంధ్రుల నగరాల్లో కోటలింగాల కూడ ఒకటని తెలుసుకొన్న పురావస్తు పరిశోధకుల ఆంనదానికి అవధులు లేవు.



కోటలింగాల్లో దొరికిన నాణేలను ప్రముఖ శాసన పరిశోధకులు పీపీ పరబ్రహ్మశాస్త్రి, నాణేలను తనదైన శైలిలో పరిశోధించి, శాతవాహనుల కంటే ముందు కాలానికి చెందిన స్థానిక పాలకులు, గోబధ, నరన, కంవాయ, సమగోవుని నాణేలను పరిశీలించి అవి సా.శ.పూ.3వ శతాబ్ది నాటివనీ, వాటిపై నున్న పేర్లు తెలుగువని డా. దేమె రాజారెడ్డి తెలియజేశారు. తద్వారా, కోటలింగాల నుంచి మౌర్య సమకాలికులైన ఈ నలుగురు తెలంగాణా తొలి తరం రాజులుగా పాలించారనీ, చుట్టూ మట్టి కోటగోడను కట్టుకొని, కోటలింగాలను తమ రాజధానిగా చేసుకొన్నారనీ, కోటలింగాలే, తెలుగువారి తొలి రాజధాని అని చెప్పటానికి వీలు చిక్కింది. అస్మకరాజధాని బోధన్ (బోదన) అని సాహిత్యాధారమున్నా, మౌర్యుల కంటే ముందే తెలంగాణాలో రాచరికం పురుడు పోసుకొందని, కోటలింగాల్లో బయల్పడిన పురాతన మట్టికోట, వస్తుసామగ్రి నిరూపించాయి. తెలంగాణా చరిత్రలో నిలువెత్తు మైలురాయిలా నిలిచాయి.

–ఈమని శివనాగిరెడ్డి–స్థపతి,
m : 9848598446
e : nagireddy@malaxmi.in

# సమస్త ప్రకృతికి ప్రణామం

## జులై 28 ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

ప్రస్తుతకాలంలో మనిషి తెలిసి కొంత తెలియక కొంత చేస్తున్న తప్పు ఏదైనా ఉందంటే ప్రకృతిని కాలుష్యం చేయడం. ప్రకృతి కాలుష్యం అవడం వల్ల మనిషి చుట్టూ ఎన్నో సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రతి సంవత్సరం జులై 28వ తేదీన ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా ప్రపంచమంతటా ఏర్పడుతున్న కాలుష్యం, ప్రకృతి విషయంలో మనుషులు చేస్తున్న తప్పులు, ప్రకృతిని కాపాడుకునే మార్గాలు. ప్రణాళికలు వంటివి చర్చించడం, నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది.



ప్రపంచవ్యాప్త అన్నీ దేశాలు తీసుకునే ఈ నిర్ణయాల గురించి పక్కన పెడితే ఈ ప్రపంచం మీద అధిపత్యం చూపిస్తున్న మనుషులమైన మనం ప్రకృతి పరిరక్షణ కోసం ప్రకృతిని అంతో ఇంతో మనకు తోచినంత కాపాడుకుంటే ఆ ప్రకృతి మన రేపటితరాలకు మంచి చేస్తుంది.


విశాల విశ్వంలో భూమిపై ఉన్న ప్రకృతి మాత్రమే జీవకోటికి అవసరమైన నీరు, ఆహారం, ప్రాణవాయువు అందిస్తుంది. సకల జీవరాశిలో మానవుల వాటా తక్కువ, కానీ ప్రకృతికి మానవుడు చేసే హాని మాత్రం ఎక్కువ. ప్రకృతిని పరిరక్షించడం, భూమి మీద ఉన్న సహజ వనరులు క్షీణించకుండా కాపాడటం, జీవవైవిధ్యాన్ని సంరక్షించడం అనే ప్రాముఖ్యతను ఈ దినోత్సవం మనకు గుర్తు చేస్తుంది. పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచడానికి అనేక సంస్థలు చాలా కృషి చేస్తున్నాయి. సుస్థిరమైన జీవనం కోసం ప్రజలందరూ సమిష్టిగా తీసుకోవాల్సిన చర్యలను ప్రేరేపించడానికి పర్యావరణ సమతుల్యత అనేది చాలా అవసరం. మానవ చర్యలు పర్యావరణానికి హాని కలిగించడమే కాకుండా, ప్రకృతిలోని సహజ వనరులన్నీ హరించుకు పోయేలా ఉన్నాయి. భవిష్యత్తులో మనుగడ చాలా కష్టంగా మారుతుంది. ప్రకృతిని కాపాడటం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి.

### ప్రకృతి ప్రాముఖ్యత గురించి..

ప్రకృతిని సంరక్షించడం కోసం చెట్లను నాటడం, రీ సైకిల్ చేసిన ఉత్పత్తులను ఉప యోగించడం వంటివి చేయాలి. నీటి కాలుష్యం, నేల కాలుష్యం, కరువు, వరదలు, వన్యప్రాణులు అంతరించి పోవడం, సహజ వనరులు క్షీణించడం వల్ల ఇతర వినాశకరమైన ప్రభావాల వల్ల తీవ్రమైన పరిణామాలను ఎదురు కొంటున్నందున ప్రపంచవ్యాప్తంగా అన్ని స్థాయిలలో పరిరక్షణ ప్రయత్నాలు చేయాలి. ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు ప్రకృతి ప్రాముఖ్యత గురించి విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహించాలి. స్థిరమైన జీవనం వైపు గణనీయమైన మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించాలి. ప్రకృతిని కాపాడు కున్నప్పుడే భవిష్యత్ తరానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఇవ్వగలం.

– జుగాష్విలి
m : 8309452998

## పర్యావరణంపై ప్రత్యేక వ్యాసాలు



**మన దక్కన్‌ల్యాండ్** మాసపత్రికలో పర్యావరణం, వారసత్వం, విపత్తుల నివారణ, గ్రామీణ పట్టణ ప్రణాళిక, వ్యవసాయ రంగం, వైద్య, విద్య, సహజ వనరుల పరిరక్షణ మరియు సద్వినియోగం, జీవ వైవిధ్యం, జీవన విధానంపై కథనాలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల పట్ల దృష్టి సారించాలని దక్కన్‌ల్యాండ్ ఎడిటోరియల్ బోర్డు భావిస్తున్నది. ఇందుకు మీ అందరి సహాయ సహకారాలు కోరుతున్నాం. పర్యావరణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం.

**రచయితలు పై అంశాల మీద లోతైన విశ్లేషణలు, విషయాలతో తమ కథనాలను పంపగలరు.**

**చిరునామా :**

TELANGANA RESOURCE CENTRE

**DECCAN LAND : "CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com www.deccanland.com

# పర్యావరణ వివేకం కావాలి

పర్యావరణ వ్యవస్థలు కొనసాగాలంటే జీవవైవిధ్యం కొనసాగాలి. జీవవైవిధ్యం కాపాడబడాలి. సామాజిక జీవితంలో, చరిత్రలో మానవాళి పాత్ర ఎలా మారుతూ వచ్చిందనేది ముఖ్యంగా చూడాలి. కొన్ని ప్రత్యేక కాలాల్లో, స్థలాల్లోకి మన దృష్టిని సారించినప్పుడు మన చారిత్రక అనుభవాలు నేడు ఏమి జరుగుతుందనేది అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తుంది. మానవ చరిత్రలో పర్యావరణ పరంగా మాట్లాడితే నిజంగా ఏం జరిగిందనేది తెలుసుకోగలం. మానవులు బహువిధాలుగా భూవ్యవస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్నారనేది వాస్తవం. ఈ సంబంధాలు కొన్ని విధాలుగా సుస్థిరమైన సంతులనాన్ని కలిగి ఉండి, అవి మనకొక వాగ్దానాన్ని కూడా ఇస్తుంటాయి. కొన్ని మాత్రం విధ్వంసభరితంగా ఉండి అసలు విషయాన్ని తేటతెల్లం చేస్తుంటాయి. ఏది ఏమైనా చరిత్ర ఇచ్చిన అనుభవం ఏది ఏమిటనే విషయాన్ని మనకు బోధిస్తుంది.

ఇప్పుడు మనం చూస్తున్నది, జరుగుతున్న విధ్వంస క్రమం. యిలాగే కొనసాగుతుందా అంటే లేదని కాదని చెప్పగలం. జీవ భౌతిక ఆవరణాన్ని తీవ్రంగా విధ్వంసపరుస్తున్న కార్యకలాపాలు ఏమిటి? ఏవి ఆధిక్యాన్ని కలిగి ఉన్నాయి? ఏవి సమతుల్యతను కలిగి ఉన్నాయనేది అర్థమవుతుంది. కలుషితమైన నీరు. గాలి, ఆమ్ల నిక్షేపాలు, ఓజోన్‌పొర క్షీణత, గ్లోబల్ వార్మింగ్, అణుధార్మికత గల పదార్థాల విస్తరణ, అడవుల తరుగుదల, జీవవైవిధ్య క్షీణత, జీవ జాతుల అంతరింపు, భూసారం కోల్పోవటం, అధిక జనాభా పెరుగుదల ఇత్యాదులన్నీ మానవ చర్యా ఫలితాలే. అయితే గతంలో ఇటువంటి విధ్వంసక దశలు ఇంత తీవ్రంగా కాకపోయినా పరిమిత భూభాగాలలో జరిగాయి అనేది వాస్తవం. అయితే ఇవి క్షీణించిన ఆవరణ వ్యవస్థలను ఇవి రూపుదిద్దాయి. అప్పటి ఆర్థిక అభివృద్ధిని బట్టి రూపొంది ఉంటాయి. నేలలో లవణత వృద్ధి పొందటమనే మొసపటేమియా అనుభవం, దక్షిణ దిగువ భూభాగంలో అడవుల తరిగిపోవటమనే మయన్ అనుభవం, అదే అటవి సంపద క్షీణించటమనే రోమన్ల అనుభవాలు, మధ్య ధారా తీరంలోని నేలలు, వణ్యప్రాణులలో తరుగుదల కూడా ఈ కోవకే చెందుతాయి.



అయితే ఆయా ప్రత్యేక స్థలకాలాల్లో మానవులు సుస్థిరమైన జీవన విధానాలను సాధించారా లేదా అనేది ప్రశ్నార్థకం. అదే నిజమైతే ఆవరణ వ్యవస్థలను మానవులు దోపిడీ చేయటమనేది పరిమితం చేయబడిందనేది కూడా నిజమే. నిజానికి ఈ విధ్వంసాలను, నిలువుదోపిడీ పద్ధతులను మానవాళి సరైన వైఖరులు కలిగి ఉండి సరైన చర్యలను మానవ సమాజాలు చేపట్టడం ద్వారా మొత్తం సమాజాన్ని విధ్వంసాల బారినపడకుండా కాపాడుకోగల వీలును, అవకాశాలను సృష్టించుకున్నట్లు అవుతుంది. స్థానిక హెూపి, బాలినీస్ వ్యవసాయ విధానాలు ప్రాచీన ఈజిప్టు వాసులు నైలునదితో లాభదాయక సంపర్కం, ఇంకా ఆర్థికం లాంటివి ఒక సానుకూల ఆశావహ స్థితిని స్పష్టం చేస్తున్నాయి. నిజానికి ఇవన్నీ అత్యంత పురాతన వ్యవసాయ ఆధారిత ఆర్థికాలు. అయితే ఇటువంటి జన సమూహాల విజయాలు వేర్వేరు దశల్లో భిన్నభిన్నంగా అమలు పరచబడ్డాయి. అయితే ఇటువంటివి ఆధునిక పారిశ్రామిక సమాజాలలో కనుగొనటం అత్యంత కష్టం. ఎందుకంటే ఆధునిక పారిశ్రామికాలు అత్యంత వేగవంతమైన మార్పులకు కారణమవుతాయి. సమయం కూడా తక్కువే. పొందిన ఫలితాలు అంత స్పష్టంగా కనిపించవు. అయితే ఉత్తర ఐరోపా దేశాలు స్థిర జనాభాను కలిగి ఉండటం ద్వారా సాపేక్షంగా స్వచ్ఛమైన పర్యావరణాన్ని నిలుపుకోగలిగాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు పర్యావరణం పట్ల శ్రద్ధ కలిగి ఉండి విశ్వసించదగిన ప్రజాస్వామ్యం కలిగి ఉన్నట్లయితే ఇవి పర్యావరణాన్ని విధ్వంసం నుండి కాపాడేందుకు మంచి నమూనాలుగా నిలవగలిగి ఉండేవి.

సమీప చరిత్రలో విధ్వంస పద్ధతుల ఆధిక్యతను ప్రతిఘటించిన ఉదంతాలు ఉన్నాయి. సహజ ఆవరణ వ్యవస్థలు ఎలా పని చేస్తాయి అనే జ్ఞాన అవగాహన పెరగాలి. అలాగే ఎకాలజీకి సంబంధించిన శాస్త్ర పరిజ్ఞానం కూడా పురోగమించాలి. అయితే ఇది కేవలం సమాచార వృద్ధిగా మిగల కూడదు. ఎంతో శ్రమించి అర్థం చేసుకున్న శాస్త్రజ్ఞానంగా ఆచరణకు ఉద్యుక్తం కావాలి.

మనం పర్యావరణ విషయంగా తీసుకునే ప్రతి నిర్ణయం ఆవరణ వ్యవస్థకు విధేయంగా ఉంటూ ఉండాలి. మనకు శాస్త్రం సూచించే సహజ వ్యవస్థలు నిర్వహణ అనేది ఒక ఉమ్మడి అవగాహన, ఆచరణగా మారాలి. శాస్త్రం ఎప్పుడూ ఒక డాగ్మా కాదు. అది అవగాహన పరచుకునేందుకు సాగే అన్వేషణ. శాస్త్రం పట్ల పలు సందేహాలు ఎప్పుడూ ఉండేవే. శాస్త్ర ప్రాతిపదిక లేని దేనినీ విశ్వసించకపోవటం ఒక ఎత్తయితే, అసలు శాస్త్రం ఆవిష్కరించే విషయాలను అనాలోచితంగా నిరాకరించటం ఒక ప్రమాదకర ధోరణి. పర్యావరణ విధ్వంసాన్ని నిలువరించడానికి తగిన సాంకేతికత కూడా ఒక ఆశను కలిగిస్తుంది. ఆధునిక యుగంలో టెక్నాలజీ అనేది విధ్వంస పూరితంగానే మారిందనేది సత్యం. ప్రతి పర్యావరణ విధ్వంసానికి టెక్నాలజీ సూచించే పరిష్కారాల మీదనే ఆధారపడకూడదు. పర్యావరణ వివేక, విజ్ఞతలు నేటి అవసరం.

– డా॥ ఆర్. సీతారామారావు
m : 9866563519
e: sitametaphor@gmail.com



# చదరంగం చరిత్ర మనదే

## జూలై 20న ప్రపంచ చదరంగ దినోత్సవం

ప్రజలు అత్యంత ఇష్టపడే బోర్డ్ గేమ్‌లలో చదరంగం కూడా ఒకటి. ప్రపంచంలోని ప్రతిమూలలో చెస్ ఆడే వారు ఉంటారు. చెస్ ఆటను నిజ జీవితానికి సూచికగా తరచూ చెప్తారు. 'జీవితమే ఒక చదరంగం' అంటూ ప్రస్తావించడం తెలిసిందే. ఈ చెస్ అనేది ఇద్దరు కలిసి ఆడే ఆట. దీనిని ఆడటానికి మంచి ఏకాగ్రత, చురుకైన మెదడు, అద్భుతమైన వ్యూహాలు, అంకితభావం అవసరం. ఆటలో గెలవాలంటే ఎత్తుకు పైఎత్తులు వేయడం తెలిసుండాలి. ఈ ఆటలో ఒక రాజసం ఉంది. అందుకే మామూలు వ్యక్తులే కాకుండా రాజకీయంలో ఉండే వారూ ఈ ఆటను ఎక్కువ ఇష్టపడతారు.

ప్రతి సంవత్సరం, జూలై 20న అంతర్జాతీయ చదరంగం దినోత్సవాన్ని చాలా వైభవంగా జరుపుకుంటారు. ఈ మేధోపరమైన, సాంస్కృతిక, చారిత్రక ఆటకు గుర్తింపు తీసుకురావడం కోసం జూలై 20న ప్రపంచ చదరంగా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది.

### చదరంగం ఆట మూలాలు భారతదేశంలోనే

చరిత్ర ప్రకారం, చదరంగం ఆట మూలాలు భారతదేశంలోనే ఉన్నట్లు అర్థమవుతుంది. గుప్తుల కాలంలో ఉత్తర భారత ఉపఖండంలో ఆడిన చతురంగ ఆటలో భాగంగానే చదరంగం మూలాలు ఉన్నాయని నమ్ముతారు. వివిధ దేశాల మధ్య వాణిజ్యం ప్రారంభమైనపుడు వర్తకుల ద్వారా భరతఖండం నుంచి పశ్చిమాన పర్షియా వరకు ఈ చదరంగం ఆట వ్యాపించింది. అక్కడ వారు ఈ ఆటను చత్రంగ్ లేదా షత్రంజ్ అనే పేరుతో పిలిచేవారు. చదరంగం ఆట ప్రారంభ సూచనలు 600 CE నాటి పర్షియన్ మాన్యుస్క్రిప్ట్‌లో గుర్తించడం జరిగింది. దీనిని భారత ఉపఖండంకు చెందిన రాయబారి ద్వారా నాటి పర్షియన్ రాజు ఖోస్రో-Iకి బహుమతిగా అందించారు. కాలక్రమేణా, ఇది ఐరోపా, రష్యాలోనూ ప్రజాదరణ పొందింది. ఈక్రమంలో ఈ ఆట 2,000 కంటే ఎక్కువ వేరియంట్‌లుగా రూపాంతరం చెందింది. ఈ రోజు మనకు తెలిసిన ఆధునిక చెస్‌గా పరిణామం చెందింది.

### చెస్ ఆడితే కలిగే ప్రయోజనాలు

- మీ IQని పెంచుతుంది
- అల్జీమర్స్ రాకుండా సహాయపడుతుంది
- మెదడుకు రెండు వైపులా వ్యాయామం చేస్తుంది
- మీ సృజనాత్మకతను పెంచుతుంది
- మీ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది
- మీలో సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంచుతుంది.
- ఇది మీ పఠన నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది.
- మీ ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది.
- ఒత్తిడిలోనూ మెరుగ్గా, చురుగ్గా ఆలోచింపజేస్తుంది.
- ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.
- జీవితంలో ఓటమి, గెలుపులు సహజమని నేర్పుతుంది.

- దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

# వేగం, భద్రత, ఖచ్చితత్వం @ క్యూటీ

రాయి రాయి రాపిడితో నిప్పుపుట్టినా, వెదురుపొదల గాలిచేరి పాట పుట్టినా, అవసరాలు తీరుటలో సాధనాలు ముఖ్యం, సాధనాలు పుట్టుకయే విజ్ఞానపు గమ్యం అన్న విజ్ఞుల మాటలు అక్షర సత్యాలు. నేటి కన్నా రేపు మరింత సౌఖ్యవైన, సౌకర్యవంతమైన భవిష్యత్‌ను పొందాలన్న మానవుని నిరంతర తపన, వైజ్ఞానిక రంగంలో అనేక నూతన సాంకేతికతలను సృజియించింది. అలా మానవాళిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితిలోకి నిలిపే మరో వినూత్న సాంకేతిక పరిజ్ఞానమే క్యూటీ. **క్యూటీ అంటే క్వాంటం టెక్నాలజీ.** మనదేశంతో పాటు, మన దేశంలోని విభిన్న రాష్ట్రాలు క్వాంటం టెక్నాలజీకి అమిత ప్రాధాన్యమిస్తున్నాయి. అంతేకాదు, ఐక్యరాజ్యసమితి 2025వ సంవత్సరాన్ని **"ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ"**గా ప్రకటించడం, క్వాంటం టెక్నాలజీకి ఉన్న విశేష ప్రాముఖ్యతను తెలుపుతోంది. ఈ నేపథ్యంలో క్వాంటం టెక్నాలజీ యొక్క విశిష్టతలను, విశేషాలను మనం కూడా తెలుసుకుందాం.




### అసలు క్వాంటం టెక్నాలజీ అంటే..!!

"క్వాంటా"కు ఏకవచన రూపాన్ని క్వాంటం అంటారు. ఇది లాటిన్ పదం. ఏదైనా భౌతిక చర్యలో పాల్గొన్న భౌతిక రాశి యొక్క విభజించదగిన అతి చిన్న రూపాన్ని "క్వాంటం" అంటారు. లాటిన్ భాషలో క్వాంటం అనగా మొత్తం (An Amount), ఎంత (How Much) అని అర్థం.

ఏదైనా ఒక భౌతికరాశిలోని అణువులు మరియు అతి సూక్ష్మ ప్రాథమిక కణాల ప్రవర్తనను లేదా స్వభావాన్ని వివరించే సాంకేతికతను "క్వాంటం సాంకేతికత" (Quantum Technology) అంటారు. ఏదైనా ఒక భౌతిక రాశిలోని పరమాణువులు, ఎలక్ట్రాన్లు, ప్రోటాన్ల వంటి సూక్ష్మ కణాల ప్రవర్తనను సంపూర్ణంగా ఈ సాంకేతికత ద్వారా అర్థం చేసుకోవచ్చు.

మాక్స్ ప్లాంక్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, నీల్స్‌బోర్, ష్రోడింగర్ వంటి శాస్త్రవేత్తలు క్వాంటం సాంకేతికత పైన విశేష పరిశోధనలు చేశారు. వారి పరిశోధనలు ఆధునిక భౌతిక శాస్త్ర ఆవిర్భావానికి పునాది వేశాయి.

వెర్నర్ హైసెన్ బర్గ్ అన్న జర్మన్ భౌతిక శాస్త్రవేత్త ఆధునిక క్వాంటం మెకానిక్స్‌కు పునాది వేస్తూ 1925లో ఒక కీలక పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు. దీనికి గానూ ఇతనికి 1932లో నోబెల్ బహుమతి లభించింది. హైసన్ బర్గ్ తన పరిశోధనా పత్రాన్ని ప్రచురించి 2025 నాటికి ఒక శతాబ్దం పూర్తి కావడాన్ని స్మరించుకోవడానికి మరియు క్వాంటం సాంకేతికత పట్ల ప్రజలలో అవగాహన పెంచడానికి ఐక్యరాజ్యసమితి 2025వ సంవత్సరాన్ని అంతర్జాతీయ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరంగా ప్రకటించింది.

### క్వాంటం సాంకేతికత – ఎలా పనిచేస్తుంది

క్వాంటం ఫిజిక్స్ యొక్క మూలభావనల ఆధారంగా సాధారణ సాంకేతికతతో పోలిస్తే, క్వాంటం సాంకేతికత మెరుగైన పనితీరును ప్రదర్శిస్తుంది. క్వాంటం సాంకేతికత మాత్రమే ప్రదర్శించే కొన్ని ప్రత్యేక లక్షణాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఇవి క్వాంటం సాంకేతికత పనితీరులో కీలకపాత్ర పోషిస్తాయి.

#### i) క్వాంటం సూపర్ పొజిషన్:

సాంప్రదాయ భౌతిక శాస్త్రంలో ఒక కణానికి ఏ సమయంలోనైనా ఒక నిర్దిష్టస్థానం ఉంటుంది. మనం కొంత వరకు ఖచ్చితత్వంతో దాని స్థానాన్ని గుర్తించగలం. కానీ క్వాంటం ఫిజిక్స్‌లో ఏదైనా ఒక కణం ఒక నిర్దిష్ట స్థితిలో కాకుండా, ఒకే సమయంలో బహుళ స్థితులలో, స్థానాలలో ఉంటుంది. ఉదా॥ ఒక లైట్ స్విచ్ ఆన్ లేదా ఆఫ్ అనే నిర్దిష్ట స్థితిలో ఉంటుంది. కానీ ఒకే సమయంలో ఆన్, ఆఫ్ రెండు స్థితులలో ఉండవచ్చు. అణువులు, ఎలక్ట్రాన్లు, ప్రోటాన్ల వంటి కణాలు, కణస్థితిలోనూ మరియు తరంగ స్థితిలో ఉండడాన్ని **"సూపర్ పొజిషన్"** అంటారు.

చెరువులో ఏదైనా అలికి ఏర్పడినప్పుడు ఒక అలఏర్పడి, అది అలా కదులుతుండగానే మరో అల ఏర్పడి మొదటి అలలో కలిసిపోయిన చందంగా క్వాంటం సూపర్ పొజిషన్‌లో కూడా ఒక స్థితి మరో స్థితిలో కలిసిపోయి కణాలు బహుళ స్థితులలో ఉంటాయి.

#### ii) క్వాంటం ఎంటాంగిల్ మెంట్:

ఒక కణం సూపర్ పొజిషన్‌లో ఉన్నప్పుడు ఆ కణంలో జరిగే మార్పు, అది ఎంత దూరంలో ఉన్నప్పటికీ వాటి మధ్య దూరంతో సంబంధం లేకుండా తక్షణమే మరొక కణాన్ని ప్రభావితం చేయడాన్ని **క్వాంటం ఎంటాంగిల్‌మెంట్** అంటారు. ఈ దృగ్విషయాన్ని 1964లో జాన్ బెల్ అన్న భౌతిక శాస్త్రవేత్త నిరూపించాడు. క్వాంటం ఎంటాంగిల్ మెంట్ స్థితి నందు కణాలు

ఒకదానితో మరొకటి అనుసంధానించబడి, స్వతంత్రంగా వర్ణించలేని స్థితిలో ఉంటాయి. సంక్లిష్ట సమస్యలను క్వాంటం ఎంటాంగిల్ మెంట్ విధానం ద్వారా తక్షణమే పరిష్కరించేందుకు వీలుగా క్వాంటం అల్గారిథంలు రూపొందించబడ్డాయి.

**iii) క్వాంటం టెలీ పోర్టేషన్:**

తెలియని క్వాంటం స్థితిని ఎక్కువ దూరాలకు బదిలీ చేయడాన్ని క్వాంటం టెలీ పోర్టేషన్ అంటారు.

**iv) క్వాంటం ఇంటర్‌ఫెరెన్స్:**

ఇంటర్ ఫెరెన్స్ అనగా జోక్యం చేసుకోవడం అని అర్థం. సబ్ అటామిక్ కణాలు సూపర్ పొజిషన్ స్థితిలో ఉన్నప్పుడు తమని తాము ఇతర కణాలతో సంకర్షణ చెందడం ద్వారా పరస్పరం బలోపేతం కావడం లేదా రద్దు కాబడినట్లయితే ఆ దృగ్విషయాన్ని క్వాంటం ఇంటర్ ఫెరెన్స్ అంటారు. క్వాంటం ఇంటర్ ఫెరెన్స్ 2 రకాలుగా ఉంటుంది. అవి

**i) కన్‌స్ట్రక్టివ్ ఇంటర్ ఫెరెన్స్ (నిర్మాణాత్మక జోక్యం):**

సబ్ అటామిక్ కణాలు ఒకదానితో మరొకటి సంకర్షణ చెంది బలోపేతం కావడాన్ని 'కన్‌స్ట్రక్టివ్ ఇంటర్ ఫెరన్స్" అంటారు.

**ii) డిస్ట్రక్టివ్ ఇంటర్ ఫెరెన్స్ (విధ్వంసక జోక్యం):**

సబ్ అటామిక్ కణాలు ఒకదానితో మరొకటి సంకర్షణ చెంది రద్దు కావడాన్ని "డిస్ట్రక్టివ్ ఇంటర్ ఫెరెన్స్" అంటారు. ఉదా॥కు మళ్ళీ చెరువులో అలలు అన్న ఉదా॥ను పరిశీలిస్తే, చెరువులో రెండు రాళ్ళను వేయడం వల్ల, రెండు అలలు లేదా తరంగ సమూహాలు ఏర్పడతాయని భావించినట్లయితే, కొన్ని ప్రదేశాలోల రెండు అలలు లేదా తరంగాల ఎత్తైన బిందువులు లేదా శిఖరాలు ఢీకొంటాయి. ఫలితంగా పెద్ద తరంగం ఏర్పడుతుంది. మరికొన్ని ప్రదేశాలలో ఒక అల లేదా తరంగం యొక్క ఎత్తైన బిందువు మరొక అల లేదా తరంగం యొక్క దిగువు బిందువు లేదా పతన బిందువును ఢీకొంటుంది. దీంతో రెండూ రద్దు అవుతాయి.

**iv) క్వాంటం అబ్జర్‌వెన్స్ (క్వాంటం పరిశీలన):**

సబ్ అటామిక్ స్థాయిలో కణాలు సూపర్ పొజిషన్‌లో ఉన్నప్పుడు ఒకదానితో మరొకటి పరస్పరం చర్య జరిపి, వాటి స్థితులను మార్చుకోవడాన్ని క్వాంటం అబ్జర్‌వెన్స్ లేదా క్వాంటం మెజర్‌మెంట్ అని కూడా అంటారు. ఈ స్థితిలో కణాలు సూపర్ పొజిషన్ నుండి ఒక నిర్దిష్టమైన స్థితిలోకి మారతాయి. ఇలా మారడాన్ని వేవ్ ఫంక్షన్ పతనం (Wave function collapse) లేదా క్వాంటం ప్రాపర్టీ పతనం (Collapse of Quantum Property) అంటారు.

**క్వాంటం సాంకేతికత – అనువర్తనాలు:**

**i క్వాంటం మెకానిక్స్ :**

20వ శతాబ్దంలో క్వాంటం మెకానిక్స్ అనే కొత్త శాస్త్రం ప్రారంభమైంది. ఇది పరమాణువులు, ఎలక్ట్రాను, ప్రోటాన్లు వంటి సూక్ష్మ కణాల ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి తోడ్పడుతుంది. ముందే చెప్పుకున్నట్లు క్వాంటం మెకానిక్స్ పురోగతి, ఆధునిక భౌతిక శాస్త్ర అభివృద్ధికి పునాది వేసింది. క్వాంటం మెకానిక్స్ ప్రకారం సూక్ష్మ కణాలు సాంప్రదాయ భౌతిక శాస్త్రనియమాలను పాటించవు. వాటి ప్రవర్తన అనిశ్చితంగా ఉంటుంది. వాటి ప్రవర్తనను ప్రాబబులిటీ వేవ్స్ ద్వారా వివరించవచ్చు. ఇది సూపర్ పొజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి కొత్త భావనలను పరిచయం చేసింది.

**ప్రయోజనాలు:**

- నేడు మన నిత్య జీవితంలో భాగమైన స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లు, ఇంటర్నెట్ పనితీరుకు క్వాంటం మెకానిక్స్ సూత్రాలే ఆధారం.
- స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లలో వినియోగించే ట్రాన్సిస్టర్లు, లేజర్లు, అటామిక్ గడియారాలను క్వాంటం మెకానిక్స్ నియమాల ఆధారంగానే తయారు చేస్తారు.

**ii) క్వాంటం కమ్యునికేషన్:** క్వాంటం కమ్యునికేషన్ విధానంలో సుదూర ప్రాంతాలకు సమాచారాన్ని సురక్షితంగా ప్రసారం చేయవచ్చు. సాంప్రదాయ డిజిటల్ కమ్యూనికేషన్ విధానంలో సందేశాలను "కీ"లను ఉపయోగించి డీ క్రిప్ట్ చేసి ఎన్‌క్రిప్ట్ చేస్తారు. మరియు సాంప్రదాయ బైనరీ బిట్స్ (0 లేదా1) లలో ప్రసారం చేస్తారు. కానీ క్వాంటం కమ్యూనికేషన్‌లో క్వాంటంకీ డిస్ట్రిబ్యూషన్ (QKD) విధానం, ఎన్‌క్రిప్షన్ కీలను వినియోగించ దానికి బదులుగా క్యూబిట్స్ (Q Bits)ను వినియోగించి సందేశాలను డీ కోడ్ మరియు ఎన్‌కోడ్ చేసి ప్రసారం చేస్తారు.

క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ (QKD) విధానంలో క్వాంటం ఎన్ క్రిప్షన్ అనే సాంకేతికత ద్వారా ఫోటాన్లను ఉపయోగించి క్యూబిట్స్ (Q Bits)ల ద్వారా "కీ"లను రూపొందిస్తారు. ఇవి చాలా సున్నితంగా ఉంటాయి. అందువల్ల వాటిని హ్యాక్ చేయడం అసాధ్యం. ఒక వేళ హ్యాక్ చేయడానికి ప్రయత్నిస్తే క్వాంటం సూత్రాల ప్రకారం ఫోటాన్లతో తయారు చేయబడిన "కీ"లు వాటి స్వరూపాన్ని మార్చుకుంటాయి.

**ప్రయోజనాలు:**

**i) బ్యాంకింగ్ రంగం:**

క్వాంటం ఎన్‌క్రిప్షన్ విధానంలో ఆన్‌లైన్‌లో బ్యాంకింగ్ లావాదేవీలను సురక్షితంగా నిర్వహించవచ్చు.

**ii) రక్షణ రంగం :**

సైనిక, ప్రభుత్వానికి చెందిన విలువైన సమాచారాన్ని సురక్షితంగా భద్రపరచడానికి క్వాంటం కమ్యూనికేషన్ తోడ్పడుతుంది.

**iii) పర్సనల్ కమ్యూనికేషన్:**

వ్యక్తిగత సమాచారం సురక్షితంగా ప్రసారం కావడానికి ఈ సాంకేతికత తోడ్పడుతుంది.

3) క్వాంటం కంప్యూటింగ్:

గత మూడు దశాబ్దాలుగా క్వాంటం కంప్యూటింగ్ రంగం విస్తృతంగా అభివృద్ధి చెందింది.

సాంప్రదాయ కంప్యూటర్లు సాధారణ బైనరీ బిట్లు (0,1) ఆధారంగా పనిచేస్తే, క్వాంటం కంప్యూటర్లు క్యూ బిట్ల (Q Bits) ఆధారంగా పనిచేస్తాయి. ఒక క్యూబిట్ ఒకేసారి 0 గానీ, 1 గానీ

కాకుండా, రెండూ కలిసిన స్థితిలో మరొక క్యూబిట్ స్థితి మీద ప్రభావం చూపగలదు. దీనినే **ఎంటాంగిల్ మెంట్** అంటారు.

సూపర్ పొజిషన్, ఎంటాంగిల్ మెంట్ సామర్థ్యాల వల్ల క్వాంటం కంప్యూటర్లు సంక్లిష్ట సమస్యలను పరిష్కరించే సామర్థ్యం మెరుగు పడడంతో పాటు, వేగం కూడా పెరుగుతుంది. సాధారణ కంప్యూటర్ ఒక సమస్యను పరిష్కరించడానికి ఒక్కో మార్గాన్ని వెతుక్కుంటూ వెళుతుంది. క్వాంటం కంప్యూటర్లు ఒకేసారి అన్ని మార్గాల్లో పరిష్కార మార్గాలను అన్వేషిస్తాయి.

**ప్రయోజనాలు:**


i **సూపర్ ఫాస్ట్ కాలిక్యులేషన్:** క్వాంటం కంప్యూటర్లు క్లిష్టమైన గణిత సమస్యలను సెకన్లలో పరిష్కరించగలవు. ఇవే సమస్యలను సాంప్రదాయ కంప్యూటర్లు పరిష్కరించడానికి వేల సంll రాలు పట్టవచ్చు.

ii **డ్రగ్ డిజైనింగ్:** క్వాంటం కంప్యూటర్లు అణువుల ప్రవర్తనను అనుకరించగలవు, ఇది కొత్త మందుల అభివృద్ధిని వేగిర పరుస్తుంది.

iii) **ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్:** క్వాంటం కంప్యూటర్లు AI అల్గారిథమ్‌లను మరింత శక్తివంతంగా మార్చగలవు.

**ప్రగతిపథంలో క్వాంటం కంప్యూటింగ్:**

గూగుల్, ఐబీఎమ్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు ఇప్పటికే క్వాంటం కంప్యూటర్ల అభివృద్ధిలో శరవేగంగా అడుగులు వేస్తున్నాయి. ఇవి భవిష్యత్‌లో మెడిసిన్, ఫైనాన్స్, సైంటిఫిక్ రీసెర్చ్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకు రాగలవని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.



క్వాంటం ఎంటాంగిల్ మెంట్

**4) క్వాంటం సిమ్యులేషన్:**

సిమ్యులేషన్ అనగా అనుకరణ. పెద్ద క్వాంటం వ్యవస్థలను అర్థం చేసుకోవడానికి లేదా సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి క్వాంటం సిమ్యులేషన్ విధానాన్ని వినియోగిస్తారు.

ఒక క్వాంటం వ్యవస్థ, మరొక క్వాంటం వ్యవస్థను ఉపయోగించి దానిని అనుకరిస్తే దానిని నియంత్రించడం మరియు అధ్యయనం చేయడం సులభం. క్వాంటం సిమ్యులేటర్లు అదే నియమాల ప్రకారం పనిచేస్తాయి. కాబట్టి వాటికి క్వాంటం మెకానిక్స్ నియమాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదు.

**ప్రయోజనాలు:**

మిస్ ఫోల్డెడ్ ప్రోటీన్ల వల్ల అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి జన్యు సంబంధిత వ్యాధులు ఏర్పడతాయి. క్వాంటం సిమ్యులేషన్లు ఈ ప్రోటీన్ల మడతలను అర్థం చేసుకోవడంలో సహాయపడతాయి. అలాగే ఈ వ్యాధులను నయం చేయడంలో తోడ్పడుతాయి.

**5) క్వాంటం సెన్సింగ్ & మెట్రాలజీ:**

ఇది ఒక అధునాతన సెన్సార్ టెక్నాలజీ. ఇది అణు స్థాయిలో కదలికలో మార్పులను, విద్యుత్ మరియు అయస్కాంత క్షేత్రాలను విశ్లేషించడం ద్వారా అత్యంత ఖచ్చితమైన కొలతలను గుర్తించేందుకు తోడ్పడుతుంది.

**ప్రయోజనాలు:**

i **వైద్యరంగం:**

క్వాంటం సెన్సర్లు మన శరీరంలోని తలెత్తే అతి చిన్న మార్పులను వెంటనే గుర్తించగలవు. తద్వారా క్యాన్సర్ వంటి మొండి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు.

ii **భూ కంపాలు, పర్యావరణ పరిశీలన:**

క్వాంటం సెన్సర్లు భూకంపాలను ముందుగానే గుర్తించగలవు. తద్వారా భారీస్థాయిలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చు. అదేవిధంగా వాతావరణంలో తలెత్తే విపరీత మార్పులను కూడా ముందస్తుగా గుర్తించవచ్చు.

**6) క్వాంటం పదార్థాలు:**

క్వాంటం మెటీరియల్స్‌ను సోలార్ సెల్స్ మరియు శక్తి సమర్థవంతమైన పరికరాలైన బ్యాటరీలు, ఆరోగ్యరంగంలో సెన్సర్లు మరియు ఇమేజింగ్ డివైజెస్ వంటి డయాగ్నస్టిక్ పరికరాల తయారీలో వాడతారు.

**క్వాంటం టెక్నాలజీ, పరిమితులు:**

క్వాంటం-టెక్నాలజీతో బహుళ ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని పరిమితులు కూడా ఉన్నాయి.

i **అవుట్‌పుట్ అబ్జర్వేన్స్:**

ఈ విధానంలో క్వాంటం కంప్యూటేషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత అవుట్ పుట్ ద్వారా వచ్చిన సమాచారాన్ని తిరిగి పొందినట్లయితే డేటా దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది.

ii **డీ కోహెరెన్స్:**

క్వాంటం సాంకేతికత ద్వారా గణన చేసేటప్పుడు స్వల్ప స్థాయిలో ఆటంకం కలిగినా మొత్తం గణన ప్రక్రియ అంతా నిలిచి పోతుంది. దీనినే డీకోహెరెన్స్ అంటారు.

iii **భద్రతాపరమైన సమస్యలు:**

క్వాంటం ఎన్‌క్రిప్టెడ్ సమాచారాన్ని డి క్రిప్షన్ సామర్థ్యం కలిగిన అక్రమ వినియోగదారులు సులువుగా పొందగలిగే అవకాశం ఉంటుంది. తద్వారా కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలు దోపిడీకి గురయ్యే అవకాశం ఉంది.

**iv దోష దిదుద్దబాటు:**


క్వాంటం కంప్యూటింగ్‌లో దోష దిద్దుబాటుకు అవకాశం ఉండదు. గణన ప్రక్రియలో ఒక్క దోషం తలెత్తినా మొత్తం గణన ప్రక్రియ అంతా నిలిచిపోతుంది.

**v క్వాంటం గేట్లు :** పై ఎండ్ కంప్యూటింగ్ అప్లికేషన్లు అధిక క్యూబిట్లు మరియు అధిక క్వాంటం గేట్లు పరిమితిని ఎదుర్కొంటున్నాయి.

**క్వాంటం సాంకేతికత – ఇండియా :** మన దేశంలో క్వాంటం సాంకేతికతను ప్రోత్సహించడం కోసం భారత ప్రభుత్వం ఈ క్రింది చర్యలు చేపట్టింది.

**నేషనల్ క్వాంటం మిషన్ :**

క్వాంటం సాంకేతికత ఆధారిత ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి, క్వాంటం టెక్నాలజీ మరియు అప్లికేషన్స్‌లో (QTA) మన దేశాన్ని అగ్రగామి దేశాలలో ఒకటిగా నిలపడానికి, QTAలో శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధనలను పెంచడానికి మరియు ప్రోత్సహించడానికి మరియు శక్తివంతమైన, వినూత్నమైన పర్యావరణ వ్యవస్థను సృష్టించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం 2023లో ఈ మిషన్‌ను ఆమోదించింది.



క్వాంటం సూపర్ పొజిషన్

**లక్ష్యాలు:**

- సూపర్ కండక్టింగ్ మరియు ఫోటోనిక్ టెక్నాలజీ వంటి వివిధ ప్లాట్ ఫామ్‌లపై రాబోయే 8 సం॥రాలలో 50-1000 క్యూబిట్ల సామర్థ్యం కలిగిన క్వాంటం కంప్యూటర్‌లను అభివృద్ధి చేయడం.
- మన దేశంలో 2000 కి॥మీ కంటే ఎక్కువ పరిధిలో ఉన్న గ్రౌండ్ స్టేషన్ల మధ్య సురక్షితమైన ఉపగ్రహ ఆధారిత క్వాంటం కమ్యూనికేషన్లను అభివృద్ధిని చేయడం.
- ఇతర దేశాలతో సుదూర క్వాంటం కమ్యూనికేషన్లను అభివృద్ధి పరచడం.
- 2000 కి॥మీ పరిధిలో ఇంటర్-సిటీ క్వాంటం "కీ" పంపిణీ మరియు మల్టీనోడ్ క్వాంటం నెటవర్క్‌లను అభివృద్ధి పరచడం.

**ప్రధాన దృష్టి (Focus):**

అణుగడియారాలలో, అధిక సున్నితత్వంతో కూడిన మాగ్నెటోమీటర్లు, కమ్యూనికేషన్లు మరియు నావిగేషన్, అదేవిధంగా ఖచ్చితమైన సమయనిర్ధారణకు అవసరమైన అణు వ్యవస్థల అభివృద్ధిపై ఈ మిషన్ దృష్టి సారిస్తుంది.

సూపర్ కండక్టర్లు, టోపోలాజికల్ పదార్థాలు మరియు సెమీ కండక్టర్ నిర్మాణాలు వంటి వివిధ క్వాంటం పదార్థాల రూపకల్పన మరియు సంశ్లేషణపై కూడా ఈ మిషన్ దృష్టి సారిస్తుంది.

**క్వాంటం పరిశోధన సౌకర్యం:**

క్వాంటం సాంకేతికత రంగంలో పరిశోధన మరియు శిక్షణను ముందుకు తీసుకెళ్ళడానికి భారత సైన్యం మధ్యప్రదేశ్‌లోని మిలిటరీ కాలేజ్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్, ఇంజనీరింగ్ నందు క్వాంటం ల్యాబ్‌ను స్థాపించింది.

**QEST (క్వెస్ట్) :** క్వాంటం టెక్నాలజీ రంగంలో పరిశోధనా సౌకర్యాలను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వ సైన్స్ & టెక్నాలజీ విభాగం క్వెస్ట్ (క్వాంటం ఎనేబుల్డ్ సైన్స్ & టెక్నాలజీ) ఇనిషియేటివ్‌ను ప్రారంభించింది.

**Q Sim tool Kit :** ఇది పరిశోధకులు మరియు విద్యార్థులు క్వాంటం కంప్యూటింగ్ యొక్క ఆచరణాత్మక అంశాలను నేర్చుకోవడంలో మరియు అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. అదే విధంగా క్వాంటం కోడ్ నైపుణ్యాలను సంపాదించడానికి, అలాగే నిజమైన క్వాంటం హార్డ్‌వేర్‌ను రూపొందించడానికి ఒక వేదికను అందిస్తుంది.

**సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (C-DOT):** ఇది మనదేశంలో ప్రముఖ టెలికం పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ. క్వాంటం కీ డిస్ట్రిబ్యూషన్ (QKD)తో ఉత్పత్తులను అభివృద్ధి చేసి ఈ రంగంలో పరిశోధనలను కొనసాగిస్తోంది.

**తొలి క్వాంటం వ్యాలీ:**

దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఐబీఎం, టీసీఎస్ మరియు ఎల్ & టీలతో ఇటీవల అవగాహన ఒప్పందం కుదుర్చుకొంది.

**ప్రైవేటు సంస్థల తోడ్పాటు:**

గూగుల్, ఐబీఎం వంటి టెక్ దిగ్గజాలు, BOSONQ, QRD lab మరియు QPiAI వంటి భారతీయ స్టార్టప్ కంపెనీలు కూడా మన దేశంలో క్వాంటం సాంకేతికతను అభివృద్ధి పరచడంలో తోడ్పాటునందిస్తున్నాయి.

**చివరిగా:** ఐక్యరాజ్యసమితి 2025వ సంవత్సరాన్ని క్వాంటం టెక్నాలజీ సం॥రంగా ప్రకటించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఈ రంగంలో మరిన్ని పరిశోధనలు జరిగే అవకాశం ఉంది. తద్వారా క్వాంటం ఎనర్జీ, క్వాంటం బ్యాటరీలు, క్వాంటం ఇంటర్నెట్ వంటి వినూత్న ఆవిష్కరణలు సాకారమై, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించి, మనదేశం కూడా క్వాంటం టెక్నాలజీ రంగంలో గ్లోబల్ పవర్‌గా ఎదగాలని ఆశిద్దాం.

-పుట్టా పెద్ద ఓబులేసు,
స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
రావులకొలను, సింహాద్రిపురం, కడప,
m : 9550290047

ద



# ప్లాస్టిక్ ఉత్పత్తితో గుండెకు ముప్పు

రోజువారి వినియోగంలో ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ వస్తువులు మన మరణాన్ని శాసిస్తున్నాయి. భారతదేశంలో థాలేట్స్‌తో ముడిపడి ఉన్న అత్యధిక గుండె జబ్బు సంబంధ మరణాలు ఉన్నాయని అధ్యయనం కనుగొంది. ప్రపంచవ్యాప్తంగా థాలేట్-సంబంధిత గుండె జబ్బుల మరణాలలో దాదాపు మూడింట ఒక వంతు భారతదేశంలోనే సంభవించాయి. ఇది ప్లాస్టిక్ ఉత్పత్తులకు బలమైన నిబంధనల అవసరాన్ని ప్రాధాన్యత చేస్తుంది. ఆహార పాత్రలు, వైద్య పరికరాలు, బొమ్మలు, షాంపూలు, లోషన్లు వంటి అనేక గృహోపకరణాలలో థాలేట్లు ప్రబలంగా ఉన్నాయి.

ది లాన్సెట్ ఈబయోమెడిసిన్‌లో ప్రచురితమైన ఇటీవలి అధ్యయనం, ప్లాస్టిక్‌లను మరింత సరళంగా మార్చడానికి సాధారణంగా ఉపయోగించే రసాయనం అయిన డి-2-ఇథైల్‌హెక్సిల్ థాలేట్ (DEHP)కి గురికావడానికి, గుండె జబ్బుల మరణాలకు మధ్య ముఖ్యమైన సంబంధాన్ని గుర్తించింది.

మూల్యాంకనం చేయబడిన 200 దేశాలలో, భారతదేశంలో DEHP-సంబంధిత హృదయ సంబంధ మరణాలు అత్యధికంగా ఉన్నాయి. ప్రపంచ మరణాలలో దాదాపు మూడవ వంతు ఉన్నాయి. ఆహార పాత్రలు, వైద్య పరికరాలు, బొమ్మలు, షాంపూలు, లోషన్లతో సహా అనేక గృహోపకరణాలలో DEHP ప్రబలంగా ఉంటుంది.

NYU లాంగోన్ హెల్త్ పరిశోధకులు నిర్వహించిన ఈ అధ్యయనం, 200కి పైగా దేశాలు, భూభాగాల నుండి మూత్ర నమూనాలు, పర్యావరణ డేటాను విశ్లేషించింది. 2018లో, DEHP ఎక్స్పోజర్ 55 నుండి 64 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులలో దాదాపు 356,238 మరణాలకు కారణమైందని, ఆ వయస్సులో ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బుల మరణాలలో 13 శాతానికి పైగా ఉందని వారు కనుగొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా DEHP- ఆపాదించదగిన గుండె జబ్బుల మరణాలలో భారతదేశంలో అత్యధిక సంఖ్య నమోదైంది. 55 నుండి 64 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులలో 1,03,587 మరణాలు సంభవించాయని అంచనా.

భారత్‌తో పోల్చితే, ప్లాస్టిక్ ఉత్పత్తిదారు, వినియోగదారు అయిన చైనా కూడా 33,858 మరణాలను నమోదు చేసింది. ఇండోనేషియా తర్వాత 52,219 మరణాలతో మూడవ స్థానంలో నిలిచింది.

ఈ స్పష్టమైన వ్యత్యాసం భారతదేశం మోస్తున్న అసమాన భారాన్ని ప్రత్యేకించి చెబుతుంది. DEHP ఎక్స్‌పోజర్‌తో ముడిపడి ఉన్న ఈ వయస్సులో ప్రపంచవ్యాప్తంగా జరిగిన 3,56,238 మరణాలలో దాదాపు మూడవ వంతు దీనికి కారణం.

భారతదేశంలో ప్లాస్టిక్ పరిశ్రమ వేగంగా విస్తరించడం, DEHP కలిగిన ఉత్పత్తుల విస్తృత వినియోగం, కొన్ని ఇతర దేశాలతో పోలిస్తే బలహీనమైన నియంత్రణ నియంత్రణలు

కారణంగా మరణాలు పెరిగాయని పరిశోధకులు పేర్కొన్నారు.

ప్రభావిత ప్రాంతాలలో విధానపరమైన జోక్యంలో జాప్యం. ఈ దారుణమైన ఫలితాలకు గణనీయంగా దోహదపడి ఉండవచ్చని పరిశోధకులు సూచించారు. కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యునైటెడ్ స్టేట్స్ వంటి దేశాలు 2008లోనే చర్యలు తీసుకోవడం ప్రారంభించగా, చైనా, భారతదేశంలో ప్రయత్నాలు చాలా ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. "2018 నుండి, ప్లాస్టిక్ వ్యర్థాలతో సహా 24 వర్గాల విదేశీ వ్యర్థాలను నిషేధించినట్లు చైనా ప్రభుత్వం నివేదిస్తోంది. అయితే భారతదేశం తన ఆహార ప్యాకేజింగ్ రంగంలో DEHP పరిమి తులను చేర్చింది. కానీ ఈ నిబంధనలు చాలా ఇటీవలివి" అని రచయితలు నివేదికలో రాశారు.



DEHP ఎక్స్‌పోజర్ గుండె ధమనులలో వాపుతో ముడిపడి ఉంటుంది. కాలక్రమేణా గుండెపోటు, స్ట్రోక్‌ల ప్రమాదాన్ని పెంచుతుంది.

దాదాపు 75 శాతం మరణాలు ఆసియా, మధ్యప్రాచ్యం, పసిఫిక్ వంటి ప్రాంతాలలో సంభవించాయి. ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలపై అసమాన ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది.

ఈ అధ్యయనం ఒక నిర్దిష్ట వయస్సు సమూహంపై దృష్టి సారించినప్పటికీ, ప్లాస్టిక్ ఎక్స్‌పోజర్‌తో ముడిపడి ఉన్న మరణాల నిజమైన స్థాయి ఇంకా ఎక్కువగా ఉండవచ్చని పరిశోధకులు సూచించారు.

హృదయ సంబంధ మరణాలకు అదనంగా, DEHP ఎక్స్‌పోజర్ ఊబకాయం, మధుమేహం, సంతానోత్పత్తి సమస్యలు మరియు క్యాన్సర్ వంటి వివిధ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది.

అకాల పుట్టుక వంటి పరిస్థితులలో థాలెట్‌ల పాత్రతో సహా, థాలెట్‌ల యొక్క విస్తృత ఆరోగ్య ప్రభావాలను అంచనా వేయడానికి మరింత పరిశోధన అవసరమని పరిశోధకులు సూచించారు.

DEH ఎక్స్‌పోజర్ యొక్క ఆర్థిక చిక్కులు కూడా ముఖ్యమైనవని రచయితలు గుర్తించారు. DEHP-సంబంధిత మరణాల అంచనా వేసిన ఆర్థిక ప్రభావం $510 బిలియన్ల నుండి $7 ట్రిలియన్ల వరకు ఉంటుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, ఆర్థిక వ్యవస్థలపై గణనీయమైన భారాన్ని హైలైట్ చేస్తుంది.


ముఖ్యంగా వేగంగా పారిశ్రామికీకరణ చెందుతున్న దేశాలలో ఈ విష పదార్థాలకు గురికావడాన్ని తగ్గించడానికి ప్రపంచ నియంత్రణలు అత్యవసరంగా అవసరమని ఈ అధ్యయనం నొక్కి చెప్పింది.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి వ్యక్తిగత ప్రయత్నాలను కూడా పరిశోధకులు సమర్థించారు. "సువాసన" వంటి అస్పష్టమైన పదార్థాల లేబుల్‌లను కలిగి ఉన్న ఉత్పత్తులను నివారించాలని మరియు సురక్షితమైన వ్యక్తిగత సంరక్షణ, శుభ్రపరిచే ఉత్పత్తులను ఎంచుకోవడానికి ఎన్విరాన్‌మెంటల్ వర్కింగ్ గ్రూప్ డేటాబేస్‌ల వంటి సాధనాలను ఉపయోగించాలని వినియోగదారులను ప్రోత్సహించారు.

– ప్రీతి బెనర్జీ


*(డౌన్ టు ఎర్త్ మ్యాగజైన్)*

అనువాదం: ఎసికె. శ్రీహరి










**చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో** బాలచెలిమి ప్రచురించిన **'సిద్ధిపేట జిల్లా బడిపిల్లల కథలు-1,' 'సిద్ధిపేట జిల్లా బడిపిల్లల కథలు-2', 'తురగా జానకీరాణీ - పిల్లల కథలు', 'పర్యావరణ కథల పోటీలు-2023'** అనే నాలుగు కథల పుస్తకాలు వెలువడినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాము.

ప్రతులు కావల్సిన వారు ఈ క్రింది చిరునామా నుండి పొందవచ్చును.

విడి ప్రతి వెల: రూ.50/-

'Bhoopathi Sadan' 3-6-716, Street No.12, Himayathnagar, Hyderabad-500029, Telangana. Mob: 9030626288

మరియు

- Nava Telangana
- Manchi Pustakam
- Nava Chetana
- Navodaya Book House





# చాడ బౌద్ధ పురావస్తు ప్రదేశ సందర్శన

**2025** మే 20న, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ఇంజినీర్ వేదకుమార్ మణికొండ గారు, తెలంగాణ రాష్ట్రం భువనగిరి జిల్లాలోని చాడ బౌద్ధ పురావస్తు ప్రదేశాన్ని సందర్శించారు. ఇది ఎంతో ప్రాచీనమైన, సంస్కృతితో నిండిన బౌద్ధ స్థలం.ఈ సందర్శన సమయంలో అక్కడ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తవ్వక పనులు కూడా పరిశీలించబడ్డాయి

ఈ సందర్శనలో ఆయనతో పాటు ప్రఖ్యాత పురావస్తు నిపుణులు ప్రొఫెసర్ కె.పి.రావు, ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త, హైదరాబాద్ విశ్వవిద్యాలయ మాజీ ఆచార్యులు శ్రీ బాబ్జీరావు, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI) మాజీ అధికారి, డాక్టర్ ప్రవీణ్, బౌద్ధ పురావస్తు రంగంలో పరిశోధకుడు, శ్రీ నాగరాజు, పురావస్తు శాఖ అధికారి, తెలంగాణ ప్రభుత్వం మరియు వారి సహచరులు పాల్గొన్నారు.



ఈ సందర్శనలో ప్రదేశంలో ఉన్న బౌద్ధ స్థూపం, విహార సముదాయం మరియు ఇతర నిర్మాణ అవశేషాలను పరిశీలించారు. ప్రాచీన కట్టడాల నిర్మాణ శైలి, చరిత్రలో వాటి ప్రాముఖ్యత గురించి నిపుణులు విలువైన సమాచారం పంచుకున్నారు. తవ్వకాల సమయంలో చారిత్రక నిర్మాణ అవశేషాలు, బౌద్ధ విహార నిర్మాణపు భాగాలు, స్తూపపు భాగాలు, మరియు పురాతన మట్టికొమ్ములు, విగ్రహావశేషాలు వెలికి తీయబడ్డాయి. నిపుణులు ఈ తవ్వకాలను నిశితంగా పరిశీలిస్తూ, వాటి నిర్మాణ శైలి, కాలానికి సంబంధించిన వివరాలు, చరిత్రపట్ల వెలుగులోకి తీసుకువచ్చే విషయాలపై చర్చించారు.

ఈ ప్రదేశం క్రీస్తుపూర్వం మొదటి శతాబ్దం నుండి బౌద్ధుల ఆధ్యాత్మిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నదన్న అంచనాకు తవ్వకాల నుండి లభిస్తున్న ఆధారాలు బలం ఇస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా వేదకుమార్ మణికొండ గారు మాట్లాడుతూ, చాడ వంటి బౌద్ధ ప్రదేశాలను సంరక్షించడం అనేది తెలంగాణ యొక్క బహుళ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి కీలకమని తెలిపారు. ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, ప్రజాసంఘాలు కలిసి ఈ పురావస్తు ప్రదేశాన్ని రక్షించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతానికి చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి, విస్తృత స్థాయిలో తవ్వకాలు, పూర్వవైభవ పునరుద్ధరణ, డాక్యుమెంటేషన్ చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో స్థానిక ప్రజల భాగస్వామ్యంతో వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చర్చ జరిగింది.

ఈ సందర్శన ద్వారా చాడ ప్రాంత పురావస్తు ప్రాధాన్యతను మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి, ఇటువంటి విలువైన చారిత్రక ప్రదేశాలను సంరక్షించేందుకు ఒక ముందడుగు వేసారు.

– దక్కన్‌న్యూస్

m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

# భూమికి దూరమవుతున్న చందమామ

## జులై 20 అంతర్జాతీయ చంద్ర దినోత్సవం

మానవుడు తలుచుకుంటే సాధించలేనిది ఏమి లేదంటారు. అవును ఒక్కోసారి ఇది నిజమే అనిపిస్తుంది. భూమి కాకుండా చంద్రుడి పైకి వెళ్తారని ఎవరైనా అనుకున్నారా.. కానీ చంద్రుడిపై అడుగు పెట్టారు. జాబిలిపై తొలి అడుగుకి జులై 20కి 56 ఏళ్లు. జులై 20, 1969న మానవుడు చంద్రుడిపై అడుగు పెట్టాడు. నాసా 1968లో 'అపోలో-11'లో వ్యోమగాములు నీల్ ఆర్మ్ స్ట్రాంగ్, మైకేల్ కొల్లిన్స్, ఎడ్విన్ ఇ ఆల్డ్రిన్‌లను చంద్రుడి పైకి పంపింది.

మన భూమిపై రోజుకి 24 గంటలు. ఆ ప్రకారమే మనం మన టైమ్ లైన్ సెట్ చేసుకుంటాం. ఎన్ని గంటలు పనిచెయ్యాలి, ఎన్ని గంటలు నిద్రపోవాలి.. అన్నీ 24 గంటల ప్రకారమే జరుగుతాయి. ఐతే.. రోజుకి 25 గంటలు ఉంటే.. అదో థ్రిల్ కదా. ఒక గంట అదనంగా మిగిలింది అని అనుకుంటూ పనులు చేసుకుందాం. ఐతే.. ఈ థ్రిల్ మనం పొందలేం. మనకు ఆ అదృష్టం లేదు. భవిష్యత్ ప్రజలు మాత్రం పొందుతారు. ఎలాగో తెలుసుకుందాం.



భూమి నుంచి చంద్రుడు క్రమంగా దూరమవుతున్నాడని శాస్త్రవేత్తలు తెలిపారు. దీనిపై ఈమధ్య కొన్ని అధ్యయనాలు చేసి, ఇది నిజమే అని తేల్చారు. భూమి నుంచి చంద్రుడు సంవత్సరానికి సుమారు 3.8 సెంటీమీటర్ల వేగంతో దూరంగా వెళ్లిపోతున్నాడు. ఈ విషయం ఇదివరకే తెలుసు. ఐతే.. ఈ దూరం కొంచమే కదా అని ఇన్నాళ్లూ పట్టించుకోలేదు. కానీ.. రాన్రానూ ఈ దూరం పెరుగుతోంది. ఇది సమస్య కాబోతోంది.

భూమికి చందమామ దూరం అయితే.. భూమిపై కాలంలో మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంటే.. భూమి ఇప్పుడు తిరుగుతున్నంత వేగంగా కాకుండా.. కొద్దిగా నెమ్మదిగా తిరిగే పరిస్థితి వస్తుంది. అంటే.. అప్పుడు రోజుకి 24 గంటలు కాకుండా.. 25 గంటలు ఉంటాయి. ఐతే.. ఇది ఇప్పుడే జరగదు. ఇలా అవ్వాలంటే.. కొన్ని వందల కోట్ల సంవత్సరాలు పడుతుంది అని అధ్యయనాల ప్రకారం తెలిసింది. అంటే ఫ్యూచర్ ప్రజలకు రోజు 25 గంటలు ఉంటుందన్నమాట.


అసలు భూమి తిరిగే వేగం ఎందుకు తగ్గుతుంది అనేది మనకు వచ్చే డౌట్. మన భూమిపై ఏం జరిగినా.. దాని వెనక చందమామ ఉంటుంది. సముద్రాల్లో వచ్చే అలలకు కారణం చందమామే. అది మనకు దూరంగా ఉంది కాబట్టి.. అలల వేగం తక్కువగా ఉంది. అదే చందమామ.. మనకు చాలా దగ్గర్లోనే ఉంటే.. మనం రోజూ సునామీలను చూసేవాళ్లమే. అలా జరగకుండా.. జాబిల్లి దూరంగా ఉండటం వల్ల.. చిన్న చిన్న అలలను చూస్తున్నాం.

భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉంది కాబట్టి.. అది చందమామను ఆకర్షించింది. ఐతే.. అదే చందమామను మార్స్, గురుగ్రహం వంటివి కూడా ఆకర్షిస్తూ ఉంటాయి. అలా క్రమంగా వాటి ఆకర్షణ చందమామపై పెరుగుతూ.. చంద్రుడు, భూమికి దూరం అవుతూ.. దూరంగా వెళ్లిపోతున్నాడు. ఐతే.. చందమామకు కూడా గ్రావిటీ పవర్ ఉంటుంది. ఆ పవర్ ప్రభావం భూమిపై ఉంటుంది. ఆ పవర్‌ని టైడల్ వేవ్స్ అంటారు. ఆ వేవ్స్ ప్రభావం పడి.. భూమి గిరగిరా తిరుగుతోంది.

చందమామ దూరం అయితే.. టైడల్ వేవ్స్ ప్రభావం భూమిపై తగ్గుతుంది. దాంతో.. భూమి ఇప్పుడు తిరుగుతున్నంత వేగంగా తిరగదు. అలా చందమామ దూరం అవుతున్న కొద్దీ.. భూమి వేగం తగ్గిపోతుంది. అలాగే.. అలల జోరు, ఎత్తు, ఉద్ధృతి కూడా తగ్గిపోతుంది. ఈ మొత్తం ప్రక్రియను "టైడల్ యాక్సిలరేషన్" అని పిలుస్తారు. అపోలో మిషన్ల సమయంలో చంద్రుడిపై ఉంచిన రిఫ్లెక్టర్ల ద్వారా లేజర్ కిరణాలను ఉపయోగించి శాస్త్రవేత్తలు.. ఈ దూరాన్ని కచ్చితంగా కొలిచారు. అందువల్ల చందమామ దూరం అవుతోంది అనేది కచ్చితమైన విషయం. ఇందులో ఎలాంటి అనుమానమూ లేదు. కాకపోతే.. చందమామ దూరం అయ్యే కొద్దీ.. మనకు అది మరింత చిన్నగా కనిపిస్తూ ఉంటుంది. అది మనకు ఆవేదన కలిగించే విషయం.

ఈ కొత్త అధ్యయనం ఖగోళ శాస్త్రంలో కొత్త చర్చలకు దారి తీసింది. చంద్రుడు దూర మవడం వల్ల భూమి గురుత్వాకర్షణలో మార్పులు రావచ్చని చెబుతున్నారు. అందువల్ల ఇతర గ్రహాలతో భూమికి ఉండే లింక్, పరస్పర చర్యలపై కూడా ప్రభావం ఏర్పడవచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై మరింత పరిశోధన అవసరమనీ, భవిష్యత్ మిషన్ల ద్వారా చంద్రుడి కక్ష్య మార్పులను మరింత కచ్చితంగా అధ్యయనం చేయాలని వారు సూచిస్తున్నారు.

- కె. సత్యప్రసన్న
e: desk.deccan@gmail.com




# ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా
# శిలా మరియు ఖనిజ సంపద

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా 7780 చదరపు కిలోమీటర్లలో విస్తరించి యున్నది. ఈ జిల్లాకి ఉత్తర మరియు ఈశాన్యంలో తెలంగాణకు చెందిన ఖమ్మం జిల్లా కలదు. పశ్చిమం మరియు నైరుతిలో కృష్ణా జిల్లా, తూర్పు దిశలో తూర్పుగోదావరి జిల్లా, దక్షిణంలో సముద్రం కలవు. ఇక్కడ కోస్తాప్రాంతం E-W దిశలో ఉంటుంది.

ఈ ప్రాంతం గుండా చెన్నై-హౌరా నేషనల్ హైవే మరియు బ్రాడ్‌గేజ్ రైల్వేలైన్ వెళ్తువి. ఈ జిల్లాని మూడు ఫిసియోగ్రాఫిక్ ప్రాంతాలుగా విభజించవచ్చును. దక్షిణ ప్రాంతంలో కృష్ణా - గోదావరి నదుల డెల్టా ఉంటుంది. మధ్య భాగం మెట్ట ప్రాంతంగా ఉంటుంది. ఎత్తు పల్లాలతో అక్కడక్కడా చిన్న గుట్టలు ఉంటవి. ఉత్తర ప్రాంతంలో పాలకొండ హిల్ రేంజస్‌ని చూడగలం. ఇవి ఈస్టన్ ఘాట్స్‌కు చెందినవి.

ఈ జిల్లాలో గోదావరి, దాని ఉపనది ఎర్రకాలవ మరియు తమ్మిలేరు నదులు వీటి డ్రైనేజీ నెట్ వర్క్ నీటి అవసరాలను పూర్తి చేస్తాయి.

ఈ జిల్లాలో ఆర్క్యన్-పేలియో ప్రొటిరోజోయిక్ పీరియడ్‌కు చెందిన ఈస్ట్రన్‌ఘాట్ సూపర్‌గ్రూప్ గోండ్‌వానా సూపర్‌గ్రూప్, డెక్కన్ ట్రాప్ యొక్క శిలలు మరియు రాజమండ్రి సాండ్ స్టోన్, లాటరైట్ క్యాపింగ్స్, క్వాటర్‌నెరీ సెడిమెంట్స్.

ఈస్ట్రన్ ఘాట్‌కు చెందిన కొండలైట్, చార్నొకైట్ గ్రూప్ యొక్క శిలలు జంగారెడ్డిగూడెం, పోలవరం ప్రాంతాలలో చూడగలము. వీటిలో గ్రానైట్ నైస్ ప్యాచస్ కలవు. గోండ్‌వానా సూపర్‌గ్రూప్‌కు చెందిన తాల్‌చీర్, బారాకర్, కాంతీ, కోటా, గంగ్‌పూర్ ఫార్మేశన్స్‌కు చెందిన సెడిమెంటరీ శిలలు మరియు అప్పర్ గోండ్‌వానాకు చెందిన గొల్లపల్లి, రాఘవాపురం, తిరుపతి ఫార్మేశన్స్‌కు చెందిన శిలలు కోస్తా ప్రాంతంలో చూడగలము. గోండ్‌వానాకు చెందిన సెడిమెంటరీ శిలలు చింతలపూడి, జిలుగు మిల్లి మరియు ద్వారకా

తిరుమలా ప్రాంతాలలో చూడగలము. బారాకార్ ఫార్మేశన్‌కు చెందిన సాండ్ స్టోన్, శేల్ మరియు కోల్ బెడదనూర్ వద్ద ఉన్నది. డెక్కన్ ట్రాప్ బసాల్టిక్ ఫ్లోన్‌ని దుద్దకూర్, దేవరపల్లి వద్ద చూడగలము. పన్‌గడి వద్ద ఇంట్రా ట్రోపియన్ సెడిమెంట్స్ ఉన్నవి. ఈ ట్రాప్స్ పైన అక్కడక్కడా ఫెరుజినస్ సాండ్ స్టోన్, క్లే, పెబుల్ బెడ్స్ లిగ్నైట్‌లని భీమడోలుకు చాగల్లుకు మధ్య ప్రాంతంలో చూడగలము.

లాటరైట్ క్యాపింగ్స్‌ని చాలా వరకు రాజమండ్రి సాండ్‌స్టోన్ మరియు వైట్‌క్లే పైన చూడగలము. బాక్‌సైటిక్ లాటరైట్ ఫ్లాట్ టాపడ్‌కొండలపైన దాదాపు 1000 మీటర్ల ఎత్తులో కొండలైట్ చార్నోకైట్ శిలలపైన చూడగలము.

క్వాటర్‌నెరీ సెడిమెంట్స్‌ని దక్షిణ ప్రాంతంలో చూడగలం. ఈ సెడిమెంట్స్ ఫూలియల్ మరియు మెరైన్ ఎన్విరాన్‌మెంట్స్‌కు చెందినవి. ఫ్లూవియల్ సెడిమెంట్స్ ఫ్లడ్‌ప్లేన్, లెవి ఏక్టివ్ చానెల్లో కలవు, మెరైన్ సెడిమెంట్స్ పేలియే బీచ్ రిడ్జ్, పేలియొటైడల్ ఫ్లాట్, ఏక్టివ్ బీచ్‌లో చూడగలము. ప్రముఖమైన కొల్లేరు లేక్ నైరుతిలో ఉన్నది. ఫ్లడ్‌ప్లేన్ డెల్టాలోని ఎక్కువ ప్రాంతంలో వుంటుంది. దీనిలో బ్లాక్‌సిల్టీక్లే ఉంటుంది. లెవీలో బ్రౌన్‌సిల్ట్, ఏక్టివ్ చానల్‌లో కోర్స్ సాండ్, పేలియొ చానెల్స్‌లో పైన బ్లాక్ క్లే మూడు మీటర్లు దానికింద కోర్స్ సాండ్ పేలియో బీచ్‌రిడ్జిస్ రెండు మీటర్ల ఎత్తు ఉంటవి. వీటిలో బ్రౌన్ సాండ్, టైడల్ ఫాట్స్‌లో బ్రౌన్ సిల్టిక్లే, బీచ్‌లో గ్రే ఫైన్ సాండ్ కలదు. క్వాటర్‌నెరీ పీరియడ్‌లో టెక్‌టానిక్ మూవ్‌మెంట్స్ జరిగినట్టు ఆధారాలు ENE - WSW ట్రెండింగ్ ఫాల్ట్ నర్సాపూర్ యానం మధ్యలో ఉంటుంది.

గ్రౌండ్ వాటర్ హార్డ్‌రాక్ టెర్రేన్‌లో ఫ్రాక్చర్ కన్‌ట్రోల్డ్‌గా ఉంటుంది. క్వాటర్‌నెరీ సెడిమెంట్స్‌లో భూగర్భజలాలు షాలో డెప్త్‌లో దొరుకును, పేలియొ చానెల్స్‌లో 10 మీ నుండి 12 మీ లోతులో దొరుకును. ఈ జోన్స్ చాలా మంచి అక్విఫెర్స్. బీచ్ రిడ్జస్‌లో పై పది నుండి పన్నెండు మీటర్లనలో మంచి నీరు ఉంటుంది. దాని క్రింద ఉప్పు నీరు దొరుకుతుంది. ఈ జిల్లాలో దక్షిణంలో డెల్టాయిక్ అల్లూవియల్ సాయిల్స్, కోస్తాలో సముద్రతీరాన సాండీ సాయిల్స్ మరియు ఉత్తర ప్రాంతంలో రెడ్ సాండీ సాయిల్స్ దొరుకును. ఈ ప్రాంతం సీస్ మోటెక్టానిక్ స్టడీ ప్రకారం జోన్-3లో ఉన్నట్టు నిర్ధారించారు.

**ఖనిజ సంపద:** ఈ జిల్లాలోని ముఖ్యమైన ఖనిజాలు క్లే, కోల్, గ్రాఫైట్, లైమ్‌స్టోన్, గ్యాలీనా, జిప్సం, బ్లాక్ సాండ్, మైకా, రేడియొఏక్టివ్ ఖనిజాలు, వల్కానిక్ యాశ్ మరియు ఆయిల్ నేచురల్ గ్యాస్.

**క్లే:** ప్లాస్టిక్ క్లే నిక్షేపాలు ద్వారకా - తిరుమలా కొత్తపల్లి ప్రాంతాలలో దొరుకుతుంది. భీమడోలు వద్ద దీనిని మైనింగ్ చేసారు కొంతకాలం క్రితం పాటరీ మ్యానుఫ్యాక్చరింగ్ కోసం వీటి నిక్షేపాలు కూచిపూడి మరియు అడమిల్లి వద్ద కూడా దొరుకుతవి.

**కోల్:** వీటి నిక్షేపాలు బెడదనూరు వద్ద బారాకర్ ఫార్మేశన్‌లో ఉన్నవి.

**గ్రాఫైట్:** వీటి మంచి నిక్షేపాలు రెడ్డి బొడేర్ వద్ద కలవు. ఇది ఒక సాఫ్ట్ క్రిస్ట లైన్ ఫార్మ్ కార్బన్‌కు దీనిని క్రూసిబుల్స్, లూబ్రికెంట్స్, పేంట్స్, పెన్సిల్ లెడ్ ఫౌండ్రీ ఫేసింగ్స్, డైనమోస్, బ్రవస్, ఎలక్ట్రోడ్స్ మరియు డ్రై బ్యాటరీస్‌లో ఉపయోగిస్తారు.

**లైమ్‌స్టోన్:** లైమ్‌స్టోన్ ముఖ్యంగా సిమెంట్ పరిశ్రమలో రా మెటీరియల్‌గా వాడతారు. ఇది కాకుండా మెలర్జికల్, కెమికల్, ఆల్‌క్లైన్, పేపర్, సుగర్, గ్యాస్ మరియు లెదర్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. ఈ జిల్లాలో సిమెంట్ గ్రేడ్ లైమ్‌స్టోన్ పన్‌గడి ప్రాంతంలో ఇంటర్‌ట్రాపియన్ బెడ్స్‌లో దొరుకుతుంది.

**గ్యాలీనా:** చిన్న మొత్తంలో వీటి నిక్షేపాలు మార్లగూడెం వద్ద కలవు.

**జిప్సం:** వీటి నిక్షేపాలు కొల్లేరు లేక్ యొక్క క్లే బెడ్స్‌లో దొరుకును.

**బ్లాక్ సాండ్:** ఈ బ్లాక్ సాండ్ కాన్‌సన్‌ట్రేశన్స్ నర్సాపూరుకు దక్షిణలో బీచ్‌లో కలవు. ఇవి ప్లేసర్ డిపాజిట్స్. ఇందులో చాలా వరకు రూటైలు, ఇల్మనైట్ (టైటానియం ఖనిజాలు), మాగ్నటైట్ (ఐరన్ ఖనిజం) మరియు గార్నెట్స్‌తో కూడి యుంటుంది.

**మైకా:** వీటి మైనర్ అక్కరెన్సెస్ కొవ్వురుపాడు వద్ద కలవు. దీనిని పలు పరిశ్రమలలో ఉపయోగిస్తారు. చాలా వరకు బయోటైట్ ముస్కోవైట్ మైకానె దొరుకుతుంది. కానీ ఇప్పుడు లెపిడోలైట్ కోసం అన్వేషణ జరుగుతుంది. ఎందుకంటే ఇది లీథియం మైకా లీథియం బ్యాటరీస్ మరియు ఎలక్ట్రానిక్స్‌లో చాలా ఉపయోగాలు ఉండటం వల్ల.

**రేడియో ఏక్టివ్ ఖనిజాలు:** తోరియం, యురేనియం అనామలీస్ పోలవరం ప్రాంతంలో రిపోర్ట్ చేసారు.

**వల్కానిక్ యాశ్:** వల్కానిక్ యాశ్ నిక్షేపాలు ఎర్ర కాలవ ఫ్లడ్ ప్లేన్ మరియు చానల్ బెడ్‌లో అనంతపల్లికి వాయువ్యంలో కనుగొన్నారు. ఇది సుమాత్రా ద్వీపంలో జరిగిన వల్కానిసమ్‌తో కొరిలేట్ చేయబడినది. దీనిని డేటింగ్ చేసి 75000 సంవత్సరాల క్రితం జరిగి వల్కనసిమ్‌తో కొరిలెట్ చేసారు. దీనిని డిటర్‌జెండ్స్‌లో ఉపయోగిస్తున్నారు.

**ఆయిల్-న్యాచురల్ గ్యాస్:**

కృష్ణా - గోదావరీ డెల్టాలలో ఓఎన్‌జీసీ ఆఫ్ శోర్ ఎక్స్‌ప్లోరేశన్ చేసి 1980లో మొట్టమొదటి సారి ఆయిల్‌ని కనుగొన్నఅరు తరువాత 75 స్ట్రకచర్లను కనుగొన్నారు. ప్రస్తుతం కైకలూరు, నర్సాపూర్, రాజోలు, అమలాపురం, భీమనపల్లి మరియు ఈ బేసిన్‌లో పలు ప్రాంతాలో ఎక్స్‌ప్లోర్ చేస్తున్నారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఓఎన్‌జీసీ వారు దాదాపు -6.3 మిలియన్ టన్స్ అయిల్ మరియు గ్యాస్ రిజర్వ్స్ ఉన్నట్టుగా నిర్ధారించారు.

- కమతం మహేందర్ రెడ్డి
m : +91 90320 12955
e : mahikam.reddy0@gmail.com



## మౌర్య మార్గాల వెంబడి

# అశోకుని శాసన ప్రదేశాల సీరియల్ నామినేషన్

యునెస్కో ఇటీవల భారతదేశానికి చెందిన 6 సైట్స్‌ను తన తాజా టెంటేటివ్ వరల్డ్ హెరిటేజ్ జాబితాకు జోడించింది. వీటిలో 34 ప్రాంతాల్లోని అశోకుడి శాసన ప్రదేశాలు కూడా ఒక సీరియల్ నామినేషన్‌గా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ అశోకుడి శాసన ప్రదేశాలు, ఈ సీరియల్ నామినేషన్ గురించి మరిన్ని వివరాలు...

**నామినేషన్ దాఖలు తేదీ:** 11/02/2025

**ప్రమాణాలు:** (iii) (iv) (v)

**వర్గం:** సాంస్కృతికం

**సమర్పించినవారు:** యునెస్కో భారతదేశ శాశ్వత ప్రతినిధి బృందం

**రాష్ట్రాలు:** హార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, దిల్లీ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్

**రెఫరెన్స్:** 6803

**వివరణ:**

**I. ప్రధాన శిలా శాసనాలు రక్షిస్తున్న విభాగం**

1. గిర్నార్–ప్రధాన శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
2. ధౌలి–ప్రధాన శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
3. జౌగడ – ప్రధాన శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
4. సోపారా–ప్రధాన శిలా శాసనాలు ఛత్రపతి శివాజీ



మహారాజ్ మ్యూజియం
5. కల్సి-ప్రధాన శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
6. ఎర్రగుడి- ప్రధాన శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
7. సన్నతి - ప్రధాన శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ

**II. మైనర్ శిలా శాసనాలు**

8. ససారాం- మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
9. రూపనాథ్ మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
10. బైరత్ మైనర్ శిలా శాసనాలు ఆసియాటిక్ సొసైటీ మ్యూజియం
11. బ్రహ్మగిరి మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
12. సిద్ధాపుర మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
13. జటింగ-రామేశ్వర మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
14. మాస్కీ మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
15. ఎర్రగుడి మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
16. గవిమత్ మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
17. పాలిగుండ మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
18. రాజుల మందగిరి మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
19. గుజ్జారా మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
20. బహాపూర్ మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
21. పంగురారియా మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
22. నిట్టూర్ మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
23. ఉడేగోలం మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
24. రతన్‌పూర్యా చిన్న శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
25. అహ్రౌరా మైనర్ శిలా శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ

**III. స్తంభ శాసనాలు**

26. అలహాబాద్ - కోసంబి స్తంభ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
రాణుల శాసనం
27. లౌరియా-అరరాజ్ స్తంభ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
28. లౌరియా-నందన్‌గర్ స్తంభ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
29. దిల్లీ-మీరట్ స్తంభ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
30. దిల్లీ-తోప్రా స్తంభ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
31. సాంచి స్తంభ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
32. రాంపూర్వ స్తంభ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
లయన్ క్యాపిటల్- ఇండియన్ మ్యూజియం
బుల్ క్యాపిటల్- రాష్ట్రపతి భవన్

**IV. ఇతర శాసనాలు- గుహ శాసనాలు**


33. సారనాథ్ శాసనాలు భారత పురావస్తు సర్వే సంస్థ
క్యాపిటల్ - సారనాథ్ మ్యూజియం
34. బరాబర్ గుహ శాసనం భారత పురావస్తు సర్వే సంస్థ

మౌర్య రాజవంశం మూడవ పాలకుడు అశోక చక్రవర్తి





భారత ఉపఖండాన్ని వర్తమాన శకపూర్వం 268 నుండి 232 వరకు పరిపాలించాడు. నాటి కాలంపై ఆయన గణనీయమైన ప్రభావం కనబర్చాడు. విజయాలకు ప్రసిద్ధి చెందాడు. ప్రధానంగా బౌద్ధమతంలోకి మారడం, తన విస్తృత సామ్రాజ్యం ద్వారా ప్రపంచవ్యాప్తంగా బుద్ధుని బోధనలను ప్రచారం చేయడానికి చేసిన ప్రయత్నాలకు గాను అశోకుడు చరిత్రలో గుర్తుండిపోతాడు. తన చారిత్రక వారసత్వాన్ని కాపాడు కునేందుకు ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశాడు. ఆ నిర్దిష్ట కాలంలో ఎక్కువగా శాసనాల రూపమే ప్రపంచ చరిత్రలో అశోకుడిని ప్రత్యేకంగా నిలబెట్టింది. ప్రాచీన భారతదేశంలో అశోకుడు తన నైతిక సూత్రాలను ప్రజల అవగాహన కోసం రాతి శాసనాలపై చెక్కడం ద్వారా వాటిని తెలియజేయడానికి గణనీయమైన సమయం కేటాయించాడు. ఈ అశోక శాసనాలు బౌద్ధమతం వ్యాప్తికి తొలి ప్రత్యక్ష సాక్ష్యాలను సూచిస్తాయి కాబట్టి అవి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. ఈ శాసనాలలో, అశోకుడు “ధర్మం” అని పిలువబడే బౌద్ధ తత్వ శాస్త్రం పట్ల తన నిబద్ధతను ప్రకటించాడు.



అశోక చక్రవర్తి కాలం తరువాత వచ్చిన పలు రచనలు ఆయన జంబూద్వీపాన్ని (భారత ఉపఖండం) బలప్రయోగం ద్వారానో, లేదంటే సైన్యాన్ని ఉపయోగించడం కంటే కూడా బయటకు కనిపించే దండన లేని క్రమశిక్షణతోనే ప్రజలను చక్కగా పాలించిన చక్రవర్తిగా వర్ణించాయి. అతని విస్తారమైన సామ్రాజ్యం భారతదేశం, నేపాల్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ అంతటా విస్తరించింది. దాదాపు భారత ఉపఖండం మొత్తం కూడా ఇందులో ఉంది. మగధ రాజ్య రాజధానిని రాజగృహం నుండి ఉత్తరాన పాటలీపుత్రానికి మార్చడం ద్వారా అశోకుడు గణనీయమైన మార్పు చేశాడు. ఉత్తర ప్రాంతం వెంట, ఉత్తర-పథం అని పిలువబడే బాగా స్థిరపడిన కమ్యూనికేషన్ నెట్‌వర్క్ ఉండింది. ఇది తక్షశిల దాటి తూర్పు తీరం వరకు తామ్రలిప్తి వద్ద ప్రాంతాలను అనుసంధానించింది. ఈ మార్గం వ్యాపారులు, చిరువ్యాపారులు, కారవాన్ వర్తకులు, మతపరమైన వ్యక్తులు, తరచుగా ప్రయాణించే యువరాజులతో సందడిగా ఉండేది. రాజకీయ, వాణిజ్య కారణాల వల్ల అశోకుడు తన తండ్రి బిందుసారుడి ఆదేశాల మేరకు పాటలీపుత్ర నుండి మాల్వాకు ప్రయాణించాడు. ఈ ప్రయాణం దక్షిణాపథ్ లేదా దక్షిణ మార్గం అని పిలువబడే విస్తృత మార్గాల నెట్‌వర్క్‌లో భాగంగా ఉండే మార్గాన్ని అనుసరించింది. వ్యాపారులు ప్రధానంగా దక్షిణ ప్రాంతాల నుండి వస్తువులను రవాణా చేయడానికి ఈ మార్గాన్ని ఉపయోగించారు. అశోకుడు మాల్వాలోని ఉజ్జయినికి ప్రయాణించేటప్పుడు ప్రాంతీయ తేడాలను గమనించి ఉండవచ్చు. ఈ మార్గాల్లో అనేక అశోక శాసనాలు వ్యాప్తి చెందాయి, దీని వలన అశోకుడి శాసనాలలో ఉత్తరాపథం, దక్షిణాపథం ప్రముఖంగా కనిపించాయి.

ప్రాచీన భారతదేశ రాజకీయ నిర్మాణం ప్రాంతీయ అధికారులతో కమ్యూనికేషన్‌పై ఎక్కువగా ఆధారపడింది. వాయువ్యంలో తక్షశిల, దక్షిణాన మాల్వా, తూర్పున కళింగ ఉన్నాయి. అశోకుడు గుజరాత్ నుండి బెంగాల్ వరకు, ఆఫ్ఘనిస్తాన్ నుండి కర్ణాటక వరకు విస్తరించి ఉన్న సామ్రాజ్యాన్ని వారసత్వంగా పొందాడు. ఈ పరిమాణంలో ఉన్న సామ్రాజ్యాన్ని నిర్వహించడానికి, తరచుగా రాజకుటుంబం నుండి వచ్చిన ప్రాంతీయ నాయకులతో క్రమం తప్పకుండా కమ్యూనికేషన్ అవసరం. ఉజ్జయినిలో వైస్రాయ్‌గా పనిచేసిన అశోకుడు, వివిధ ప్రావిన్సులను పర్యవేక్షించడానికి సన్నిహిత బంధువులకు అధికారాన్ని అప్పగించే పద్ధతిని కొనసాగించాడు. అతను ఈ స్థానిక నిర్వాహకులకు శాసనాల ద్వారా ఆదేశాలు జారీ చేశాడు. కళింగ అనంతర కాలంలో కమ్యూనికేషన్‌లో ఒక ముఖ్యమైన అభివృద్ధి ఏమిటంటే, అశోకుడు తన అనేక ప్రకటనలను రాతిపై చెక్కి



బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించాలనే నిర్ణయం తీసుకోవడం. ప్రారంభంలో, అశోకుడి సందేశాలు సాపేక్షంగా చిన్నవి, సాధారణంగా ఆరు నుండి ఇరవై రెండు పంక్తుల వరకు ఉండేవి. తరువాతి శాసనాలు, 'మైనర్' శిలా శాసనాలుగా సూచించబడతాయి. ప్రధాన శిలా శాసనాలు విస్తృతమైన సందేశాలు, తరచుగా బహుళ శిలా ఉపరితలాలను కవర్ చేస్తాయి. వందకు పైగా పంక్తులను కలిగి ఉంటాయి. 'మేజర్' అనే పదం ఈ సందేశాల పొడవు, ప్రాముఖ్యత రెండింటినీ ప్రతిబింబిస్తుంది.



అశోకుడు తన విస్తృత సామ్రాజ్యం అంతటా ఉన్న నిర్వాహకులకు తన సందేశాల కోసం స్థిరమైన పద్ధతిని ఉపయోగించాడు. దీనిని సాధించడానికి, అతను తన సందేశాల బహుళ కాపీలు దేశవ్యాప్తంగా వెళ్లేలా చూసుకున్నాడు. ఈ శాసనాలు పట్టణాల శివార్లలో, కారవాన్ మార్గాల్లో ఉంచబడ్డాయి. ఇవి ప్రయాణికులకు, సంచార వ్యక్తులకు అందుబాటులో ఉండేలా చేశారు. నేడు, అశోకుడు మొదట్లో తన ప్రావిన్సులకు పంపిన సందేశాల అవశేషాలు ఇప్పటికీ వాటి అసలు ప్రదేశాలలో చాలా వరకు కనిపిస్తాయి ఎందుకంటే అవి స్థిరమైన రాళ్ళు, బండరాళ్లపై చెక్కబడ్డాయి.

ఈ శాసనాలు వివిధ రకాల ఉపరితలాలపై చెక్కబడ్డాయి. వివిధ ప్రాంతాల్లో ఆ వైవిధ్యం కనిపిస్తూ ఉంది. వీటిలో కొన్ని రాజుల మందగిరి (ఆంధ్ర), శ్రీనివాసపురి (న్యూ ఢిల్లీ) సమీపంలో ఉన్న వాటిలాగా సాపేక్షంగా చదునైన క్షితిజ సమాంతర శిలా ముఖాలపై ఉన్నాయి. మస్కి, నిట్టూర్ (కర్ణాటక) వంటి మరికొన్ని శాసనాలు నిలువు ఉపరితలాలపై చెక్కబడ్డాయి. ఈ శిలలు ప్రజలకు చేరువలో ఉండే తీరు కూడా మారుతూ ఉంటుంది. రాజస్థాన్‌లోని జైపూర్ జిల్లాలోని బైరాట్ శాసనం వంటివి కొండ దిగువన ఉన్నాయి. మరికొన్ని, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని ఎర్రగుడి శాసనం వంటివి నిటారుగా, కొంతవరకు ప్రవేశించలేని గట్లపై ఉన్నాయి. బౌద్ధమతానికి మారిన తర్వాతే అశోకుడు తన ప్రజలతో అట్టడుగు స్థాయిలో నిమగ్నమవ్వడం ప్రారంభించాడు, ఎందుకంటే అతని బౌద్ధ పూర్వ దశలో ఈ ఉద్దేశ్యాన్ని ప్రతిబింబించే శాసనాలు లేవు. బౌద్ధ పాలకుడిగా అతని ఉనికి ఉత్తర (ఢిల్లీ, అహరౌర, రతన్‌పూర్వా, ససారం), మధ్య భారతదేశం (గుజ్జర, రూపనాథ్), దక్కన్ వంటి అతని సామ్రాజ్యంలోని అనేక ప్రాంతాలలో స్పష్టంగా కనిపిస్తుంది. నిజానికి, దక్కన్ ప్రాంతం బౌద్ధ మతానికి మారిన వ్యక్తిగా అశోకుడి గుర్తింపును తరచుగా వ్యక్తపరిచింది. ఈ సందేశం పది వేర్వేరు ప్రదేశాలలో చెక్కబడింది. బుద్ధుని ప్రఖ్యాత బిరుదు 'శాక్యముని' నేపథ్యంలో, బౌద్ధుడిని సూచిస్తూ తనను తాను శాక్యుడిగా బహిరంగంగా ప్రకటించుకున్నాడు. ఈ సందేశం యొక్క కొన్ని వెర్షన్లలో, అతను తనను తాను బౌద్ధ విశ్వాసం యొక్క సామాన్య అనుచరుడిని ('ఉపాసకే') అని కూడా పేర్కొన్నాడు.

తరువాతి కాలంలో, ప్రధాన శిలా శాసనాలు పలు ప్రదేశాలలో ప్రదర్శించబడ్డాయి, కానీ అవి సహజ శిలలకు బదులుగా స్తంభాలపై చెక్కబడ్డాయి. ప్రధాన శిలా శాసనాలను చెక్కే కాలం నుండి ఈ స్తంభ శాసనాలను చెక్కే కాలం వరకు ఈ మార్పు ధమ్మం (బౌద్ధ సిద్ధాంతం)లో పాతుకుపోయిన నైతికతను ప్రోత్సహించే అశోకుడి విధానంలో మార్పును సూచిస్తుంది. ఈ స్తంభాలపై సందేశాలు స్థిరంగా ఉన్నాయి. ప్రధానంగా ఉత్తర భారతదేశంలోని





ముఖ్యమైన ప్రాంతాలలో, ముఖ్యంగా లౌరియా-అరరాజ్, లౌరియా-నందనగఢ్, రాంపూర్వాతో సహా గంగా మైదానాల ఉత్తర బిహార్ ప్రాంతంలో ఉన్నాయి. వీటితో పాటుగా, అలహాబాద్‌లో ఇలాంటి సందేశంతో కూడిన ఒక స్తంభం ఉంది, నిజానికి ఇది కౌశాంబి నుండి వచ్చింది.

ఈ రాతి శాసనాలన్నీ ప్రాకృత మాండలికాలను కలిపిన బ్రాహ్మి లిపిలో ఉన్నాయి. భారత పురావస్తు సర్వే మొదటి డైరెక్టర్ జనరల్ అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్, ఈ శాసనాల విశ్లేషణ ద్వారా అశోకుడి చారిత్రక వివరణకు గణనీయంగా దోహదపడ్డాడు.



## అత్యుత్తమ సార్వత్రిక విలువ సమర్థన

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, ఆంధ్ర, కర్నాటక, కళింగ ప్రాంతాలతో సహా వైవిధ్యభరితమైన రాజ్యమంతా కూడా తను జీవించి ఉన్న సమయంలోనే తన జీవితం, విజయాల సంస్కరణ జరగాలని అశోకుడు కోరుకున్నాడు. అశోకుడి మీద వచ్చిన విస్తృతమైన రచనలలో ఈ శాసనాలు ముఖ్యమైన భాగంగా ఉన్నాయి. అతని పాలన ఒక కొత్త దశకు నాంది పలికింది, ఎందుకంటే అతను తన సందేశాలను రాతిపై లిఖించాలని ఎంచుకున్నాడు. తన సందేశాల పలు కాపీలను సృష్టించి, వాటిని వివిధ ప్రావిన్సులకు పంపించాలనే అశోకుడి నిర్ణయం టెక్స్ట్-ఆధారిత సామూహిక సమాచార మార్పిడిని సాధించడం లక్ష్యంగా పెట్టుకుంది - ఇది అతని సందేశం పరిధిని బాగా విస్తరించిన వ్యూహం. మునుపటి పాలకులకు భిన్నంగా, అశోకుడు తన సందేశంలోని పదాల ద్వారా తన ఇమేజ్‌ను స్థాపించడానికి ప్రయత్నించాడు. తన విస్తృత సామ్రాజ్యం అంతటా తన స్థిరమైన ఇమేజ్‌ను తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నాడు. రాజ్యం అంతటా తన ప్రజలు తన ఏకైక స్వరాన్ని వినగలగడం అతనికి చాలా కీలకం. ఈ కొత్త కమ్యూనికేషన్ రూపం శైలి చాలా వ్యక్తిగతీకరించబడింది. ఈ సందేశాలను రాతిపై లిఖించడం ద్వారా, అశోకుడు తన ప్రజలు నివసించిన, వారి విశ్వాసాన్ని ఆచరించే ప్రదేశాలలోనే వారితో అనుసంధానం అవడానికి అపూర్వమైన ప్రయత్నం చేశాడు. ఈ విధానం ద్వారా, అతను ఉపఖండం అంతటా తనకంటూ ఒక ప్రత్యేక ఉనికిని ఏర్పరచుకున్నాడు.

**ప్రమాణాలు (iii):** అశోకుని శాసనాలు బౌద్ధమత సాంస్కృతిక, మతపరమైన ఆచారాలకు ఒక అద్భుతమైన సాక్ష్యం. ఇది చక్రవర్తి విధానాలు, నమ్మకాలు, వారసత్వంపై కీలకమైన వివరాలను అందిస్తుంది. మౌర్య పాలనలో బౌద్ధమత ప్రభావాన్ని, నైతిక ప్రమాణాలను వివరిస్తుంది. అవి ముఖ్యమైన చారిత్రక రికార్డులుగా పనిచేస్తాయి. మౌర్య సామ్రాజ్యం, దాని భూభాగాలు, పరిపాలనా విభాగాలు, ఆ సమయంలో ఉపయోగించిన భాషలు, లిపిల గురించి వివరాలను అందిస్తాయి.

**ప్రమాణాలు (iv):** శాసనాల ద్వారా వచ్చే సందేశాలు వరిసరాలతో సందర్భోచితంగా మిళితమయ్యాయి, ప్రభావిత మయ్యాయి, మెరుగుపరచబడ్డాయి, సవరించబడ్డాయి. అశోక స్తంభాల శాసనాలు పురాతన భారతీయ హస్తకళలు, ఇంజనీరింగ్‌కు అద్భుతమైన ఉదాహరణలుగా ఉండటం వలన అవి నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. స్తంభాలపై క్లిష్టమైన శిల్పాలు, సింహాలు వంటి జంతువుల తలలు ఉన్నాయి. ఈ నిర్మాణ అంశాలు ఆ కాలం



నాటి కళాత్మక నైపుణ్యాలు, సంకేత ప్రాతినిధ్యాలను ప్రతిబింబిస్తాయి.

**ప్రమాణాలు (v):** శిలలపై పదాల ప్రత్యేక కలయిక కారణంగా అశోకుడి ముద్ర స్పష్టంగా ఉంది. అవి స్థావరాలు, స్థూపాల అద్భుతమైన శిథిలాలు. అశోకుడు తన శాసనాలను ప్రధాన వాణిజ్య మార్గాలు, తీర్థయాత్ర స్థలాలు, ముఖ్యమైన జనావాస కేంద్రాల వెంట వ్యూహాత్మక ప్రదేశాలలో ఉంచాడు. అలా చేయడం ద్వారా, అతను తన సందేశాలను వ్యాపారులు, యాత్రికులు, స్థానిక నివాసులతో సహా విస్తృత ప్రేక్షకులకు చేరేలా చూసుకున్నాడు. ఇది మానవ కదలిక, కమ్యూనికేషన్ నమూనాలపై లోతైన అవగాహనను ప్రదర్శిస్తుంది. కమ్యూనికేషన్ కోసం సహజ మార్గాలను సద్వినియోగం చేసుకుంటుంది. మొత్తంమీద, అశోకుడి శాసనాలు పురాతన నాగరికత వారి పర్యావరణంతో ఎలా నిమగ్నమైందో, స్థానిక వనరులు, పరిసరాల లక్షణాలను సద్వినియోగం చేసుకుని ప్రజలతో కమ్యూనికేట్ చేయడానికి, వారి సమాజాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందో వివరిస్తాయి.



అశోకుని శాసనాలు పురాతన నగరం హరప్పా పతనం తరువాత భారతదేశంలో మొట్టమొదటి లిఖిత శాసనాలుగా గుర్తింపు పొందాయి. విశేషమేమిటంటే, ఈ శాసనాలలో చాలా వరకు వాటి అసలు ప్రదేశాలలో కనిపిస్తాయి ఎందుకంటే అవి స్థిరమైన బండరాళ్లలో చెక్కబడ్డాయి. రాళ్ళు, స్తంభాలపై ఉన్న ఈ శాసనాల ద్వారా, అశోకుడు తన రాచరిక జీవితంలోని కీలకమైన క్షణాలను పంచుకున్నాడు. తన సామ్రాజ్యంలో, దాని సరిహద్దులకు మించి కూడా ప్రజల జీవితాలను మార్చడానికి ప్రయత్నిస్తున్నప్పుడు అతను తన స్వంత ప్రయాణాన్ని ఎలా మార్చుకున్నాడో అతని మాటలు ఒక సంగ్రహావలోకనం ఇస్తాయి. అశోకుని శాసనాలు నిజాయితీ, భావోద్వేగం, మరణం, వినాశనం గురించి చర్చలు, అధికారిక ఆదేశాలతో సహా విస్తృత శ్రేణి భావోద్వేగాలను తెలియజేస్తాయి. ఈ శిలా శాసనాల అద్భుతమైన సంరక్షణ గమనార్హం. 2,200 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నప్పటికీ, వాటిలో చాలా వరకు అవి మొదట సృష్టించబడినప్పుడు ఉన్నట్లుగానే కనిపిస్తాయి. అటువంటి పురాతన శాసనాల మనుగడ వాటి అసలు రూపం, ప్రదేశాలలో చాలా అసాధారణమైనది. ఈ శిలా శాసనాలన్నీ భారత పురావస్తు సర్వే ద్వారా రక్షించబడుతున్నాయి.

### ఇతర సారూప్య లక్షణాలతో పోలిక

- శాంటియాగో డి కాంపోస్టెలా మార్గం, స్పెయిన్ (ప్రపంచ వారసత్వ ప్రదేశం, 1993) ప్రమాణాలు: (ii) (iv) (vi)
- ఉత్తరావథ్, బాద్షాహి సడక్, సడక్-ఎ-ఆజం, గ్రాండ్ ట్రంక్ రోడ్ (తాత్కాలిక జాబితా) ప్రమాణాలు: (ii) (iv) (vi)
- ఉత్తర లేదా ప్రిమిటివ్ మార్గం (శాంటియాగో డి కంపోస్టెలా మార్గం పొడిగింపు) (తాత్కాలిక జాబితా) ప్రమాణాలు: (ii) (iv) (vi)
- సెరువిల నుండి శ్రీ పాద (పవిత్ర మందిరం), శ్రీలంకలోని మహావేలి నది వెంబడి పురాతన యాత్రికుల మార్గం (తాత్కాలిక జాబితా) ప్రమాణాలు: (ii) (iii) (vi)
- సెంట్రల్ స్లేవ్ అండ్ ఐవరీ ట్రేడ్ రూట్, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా (తాత్కాలిక జాబితా) ప్రమాణాలు: గుర్తించబడలేదు.
- చైనాలోని సిల్క్ రూట్ యొక్క చైనీస్ విభాగం (తాత్కాలిక జాబితా) ప్రమాణాలు: (i) (ii) (iii) (iv) (v) (vi)

– అనువాదం: వంశీ మోహన్ నర్ల
m : 98489 02520




### డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో
### ఉస్మానియా విశ్వవిద్యాలయం పురావస్తు శాస్త్ర విభాగం విద్యార్థులు మరియు అధ్యాపకులు

# ముడుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ సైట్ సందర్శన

**2025** జూన్ 21న సమ్మర్ సోలిస్టిస్ ముడుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ సైట్, ప్రాంగణాన్ని నారాయణపేట జిల్లా, తెలంగాణ, ఇండియా సందర్శించారు.

నారాయణపేట జిల్లా ముడుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ స్థలంలో కొనసాగుతున్న పరిశోధనలో భాగంగా, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (DHAT) మరియు తెలంగాణ ప్రభుత్వం వారి హేరిటేజ్ విభాగం సంయుక్తంగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం పురావస్తు శాస్త్ర విభాగం విద్యార్థులు మరియు అధ్యాపకులను ఈరోజు సందర్శనకు ఆహ్వానించారు. ఈ సందర్శన లక్ష్యం, దక్షిణ భారతదేశపు ఆదిమ మానవుల జీవనశైలి మరియు అంత్యక్రియల ఆచారాలపై లోతైన అవగాహన కల్పించడం. విద్యార్థులకు, భౌతిక సంస్కృతి, సమాధి రకాలూ, మరియు స్థల నిర్మాణ ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించే అరుదైన అవకాశం కల్పించడం – ఇవి తరగతి గదిలో మాత్రమే నేర్చుకోలేని విలువైన అనుభవాలు.

2025 జూన్ 20 మరియు 21 తేదీలలో, ముడుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ ప్రాంగణాన్ని పలువురు నిపుణులు సందర్శించారు. ఈ బృందంలో ఇంజినియర్ వేదకుమార్ మణికొండ, చైర్మన్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, హైదరాబాదు,








ప్రొఫెసర్ కె.పి.రావు, మెగలిథిక్ నిపుణులు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జయశ్రీ, పురావస్తు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం శ్రీ శ్యామ్ సుందర్-స్థపతి, బుద్ధవనం ఆర్కిటెక్ట్ రామరాజ్ మరియు శ్రీ టి. నాగేశ్, తెలంగాణ ప్రభుత్వ హెరిటేజ్ శాఖ ప్రతినిధి, మహబూబ్‌నగర్ పాల్గొన్నారు.

ఈ బృందం, 2025 జూన్ 21న సమ్మర్ సోలిస్టిస్ సందర్భంగా, సూర్యోదయం మరియు సూర్యాస్తమయ సమయంలో స్థలంలోని మెన్హిర్ స్థితినిర్ణయాల (alignments)ను ప్రత్యేకంగా పరిశీలించింది. ఈ అధ్యయనాలు, గత నాలుగు సంవత్సరాలుగా దెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (DHAT) వింటర్ సోలిస్టిస్ (Winter Solstice), సమ్మర్ సోలిస్టిస్ (Summer Solstice) మరియు ఈక్వినాక్స్ (Equinox)లపై నిర్విరామ పరిశోధనలు చేస్తున్నారు. ఈ అధ్యయనాలు మేగలిథిక్ సమాజాల ఖగోళ విజ్ఞానాన్ని లోతుగా తెలియజేస్తున్నాయి.



సమ్మర్ సోలిస్టిన్ (Summer Solstice) మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, దెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ (DHAT), ముడుమల్ గ్రామంలోని ZPHS హైస్కూల్ విద్యార్థులు మరియు అధ్యాపకులను ముడుమల్ ప్రాచీన స్థలంలో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది.

ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ప్రాచీన, వారసత్వ ఆధారిత విద్యా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించింది. ఇది వారి సాంస్కృతిక అవగాహన మరియు విద్యా విజ్ఞానాన్ని సమృద్ధిగా అభివృద్ధి చేసింది. పాల్గొన్నవారు ఈ విజ్ఞానాన్ని, అనుభూతిని అందించిన డెక్కన్ ట్రస్ట్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

జనాబ్ నిజాముద్దీన్ గారు (హెడ్‌మాస్టర్), శ్రీ జనార్ధన్ రెడ్డి, శ్రీమతి మీనాకుమారి, శ్రీ కుమురయ్య, మరియు శ్రీ శ్రీనివాసులు లాంటి ZPHS ముడుమల్ అధ్యాపకులు పాల్గొన్నారు. డా. ప్రవీణ్ గారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సందర్శనలో పాల్గొన్నవారు ముడుమల్ స్థలాన్ని సంరక్షించడంలో, దాన్ని యునెస్కో ప్రాథమిక వారసత్వ జాబితాలో చేర్చించడంలో ముఖ్యపాత్ర పోషించిన ఇంజనీర్ వేదకుమార్ మణికొండ గారి కృషిని, నిబద్ధతను అభినందించారు.

-సయద్ ఖైజర్ భాషా
m : 9030 6262 88

JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD
(Approved by Council of Architecture, New Delhi - Affiliated to JNA&FAU Hyderabad)
E-mail : jbrarchitecture@jbgroup.org.in, www.jbrachitecture.com

# బౌద్ధ మత స్ఫూర్తి - బుద్ధారం కీర్తి

వనపర్తి జిల్లా గోపాలపేట మండలంలోని బుద్ధారం ఒక విశిష్ట చారిత్రిక గ్రామం. బుద్ధారం పేరులోనే వేల ఏండ్ల చరిత్ర దాగి ఉన్నది. పాత పాలమూరు జిల్లాకు చెందిన ప్రసిద్ధ సాహిత్య చరిత్రకారులు సురవరం ప్రతాపరెడ్డి తన 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' (పుట 35)లో "బుద్ధాపురం ... బుద్ధారెడ్డి పేర కట్టించినదే" అని రాయగా, కపిలవాయి లింగమూర్తి తన 'పాలమూరు జిల్లా దేవాలయాలు' (పుట 193)లో "గోన గణపిరెడ్డి తమ తండ్రి గారి పేర... స్థాపించిన గ్రామానికి బుద్ధవరమని చెరువుకు 'బుద్ధ సముద్రము' అని పేరు" అని రాశారు. ఈ ఇరువురూ బుద్ధారం గ్రామాన్ని క్రీ.శ. 13 వ శతాబ్దంలో గోన వంశీయులు కట్టించారని చెప్పారు. కాని ఎవరూ ఏ ఆధారాన్ని చూపలేదు. కపిలవాయి లింగమూర్తి 'గోన బుద్ధారెడ్డి కొడుకు గణపి రెడ్డి తన తండ్రి పేర బుద్ధారం గ్రామాన్ని కట్టించాడు' అనగా, ప్రస్తుత పుస్తక రచయిత రమేశ్ బాబు బుద్ధారెడ్డి కొడుకులైన కాచ, విఠలులు తమ తండ్రి పేర బుద్ధారాన్ని కట్టించారు' అని రాశారు. ఈయన కూడా ప్రాథమిక ఆధారం చూపలేదు. బుద్ధారం గ్రామ చరిత్రపై ప్రాథమిక ఆధారాలు మృగ్యం కావడం వల్లనే పై రచయితలెవరూ ఆధారాలు చూపలేకపోయారనేది స్పష్టమవుతుంది. అయితే శాసనాది లిఖిత ఆధారాలు ఇప్పటి వరకు వెలుగు చూడకపోయినా బుద్ధారం చుట్టుపక్కల గ్రామ నామాలు సూచించే పురావస్తు విశేషాలను సమన్వయం చేసుకుంటే ఈ గ్రామ చరిత్ర సుమారు మూడు వేల ఏళ్ళ నాటిదని అర్థమవుతుంది.

రెండున్నర వేల ఏళ్ళనాటి బుద్ధుడికి పూర్వమే బుద్ధారం ప్రాంతంలో బృహత్ శిలా యుగం లేదా రాక్షస గూళ్ళ యుగం మనుగడ సాగించింది. ఆనాటి మానవులు ఇనుప ధాతువు కలిగిన రాళ్ళను పగులగొట్టి, పిండి చేసి, ఉడకబెట్టి ఇనుమును బయటికి తీశారు. ఇనుమును ఆనాటి భాషలో 'అయ్' అనేవారు. దేవత కృప వల్ల అంతటి శక్తి తమకు వచ్చేది అనే నమ్మకంతో ఆనాటి మానవులు మమ్మాయి (మమ్మ ం ఆయి లేదా మహామాయి) అనే దేవతను కొలిచేవారు. ఆ దేవత పేరుతో బుద్ధారం సమీపంలో 'మమ్మాయి పల్లె' అనే గ్రామం ఉంది. బుద్ధారం చుట్టూ ఇనుప ధాతువు కలిగిన గుట్టలున్నాయి కాబట్టి ఇక్కడ ఇనుప పరిశ్రమ ఉండేదని చెప్పడం చరిత్ర విరుద్ధం కాదు. ఇక్కడి గండి హనుమాండ్ల ప్రాంతం రెండు-మూడు వేల ఏళ్ళ కిందట ఇనుప పరిశ్రమ కొనసాగిన ప్రాంతమే. ధైర్య శౌర్యాల స్ఫూర్తి కోసమే తొలుత 'వీరున్ని' పూజించేవారు. క్రమంగా ఆ వీరుడు హనుమంతుని రూపాన్ని సంతరించుకున్నాడు.



శిథిలమైన బుద్ధేశ్వర ఆలయం

గట్టి ధాతువు / లోహం ఐన ఇనుము విరివిగా అందుబాటులోనికి వచ్చిన తరువాత, ఆ ఇనుముతో గొడ్డలి వంటి అనేక పదునైన పనిముట్లు చేసుకున్న తరువాత వాటితో మైదాన ప్రాంతంలో ఉన్న అడవులను నరికి, వ్యవసాయ భూములను సిద్ధం చేసుకుని పంటలు పండించుకున్నారు. వ్యవసాయం చేయని సాధు న్యాసులు, ఋషులు పంట పొలాలలో పరిగె ఏరుకునేవారని బుద్ధుని సమకాలికుడైన బావరి అనే ఋషి చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఆయన జగిత్యాల జిల్లాలోని గోదావరి నదీ తీర నివాసి కాబట్టి ఆయనకు ఆయన శిష్యుడు పింగియ ద్వారా బుద్ధుడు తన 'బౌద్ధమతాన్ని ఆవలి తీరం చేర్చండి' అనే సందేశం పంపాడని బౌద్ధ గ్రంథమైన సుత్తనిపాతలోని 'పారాయణ వగ్గ' అనే అధ్యాయం విశదపరిచింది. బుద్ధుని ఆదేశానుసారం బావరి శిష్య ప్రశిష్య పరంపర (500 మంది) బౌద్ధ మతంలోకి మారి బౌద్ధ మతాన్ని గోదావరి తీర ప్రాంతం నుంచి దక్షిణాదిన ఉన్న కృష్ణానదీ తీర ప్రాంతం వైపు ప్రచారం చేశారు.

ఆ సమయానికల్లా బుద్ధారం ప్రాంతం బృహత్ శిలా యుగం లేదా ఇనుప యుగం ప్రభావంతో పాడి పంటలతో విలసిల్లుతున్నది కాబట్టి సరళ భాషలో బౌద్ధ మత బోధనాంశాలైన త్రిరత్నాల గురించి, సమానత్వం గురించి ప్రచారం చేస్తున్న బౌద్ధ సన్యాసులకు బుద్ధారం ప్రాంత ప్రజలు అనురక్తులై ఆశ్రయమిచ్చారు. వారు నివసించిన స్థలాన్ని ఇప్పుడు పాటిగడ్డ (తాండ) అంటున్నారు. వారి ప్రభావంతో ఏర్పడిన గ్రామం ధర్మాపురం. బౌద్ధ 'ధమ్మం' ప్రచారం

జరిగిన స్థలం కాబట్టి ఆ స్ఫూర్తితో దానికి 'ధర్మాపురం' అనే పేరు వచ్చింది. బుద్ధుడు తొలుత సారనాథ్ సమీపంలోని హరిణవనం (జింకలవనం)లో ధర్మం ప్రచారం చేశాడు కాబట్టి ఆ స్ఫూర్తితో బుద్ధారం సమీపంలో 'జింకలబీడు' అనే స్థలనామం వాడుకలోకి వచ్చింది. తదనంతర కాలంలో అక్కడ 'జింకలబీడు' అనే ఒక లంబాడి గిరిజన తాండ ఏర్పడింది. ఇక ఈ రెండు ప్రదేశాలకు ఆధారభూతమైంది బుద్ధారం. ఇది మెట్ట (ఎత్తైన) ప్రదేశం కాబట్టి దీనికి మొదట 'మెట్ట బుద్ధారం' అనే పేరు పెట్టి ఉంటారు. అదీ బౌద్ధ పవిత్ర స్థలమైన బోధ్ గయలోని 'మెట్ట బుద్ధారం' స్ఫూర్తితో. ఈ బౌద్ధ స్థలాలు - మెట్ట బుద్ధారం, ధర్మాపురం, పాటిగడ్డ, జింకలబీడు - అన్నీ క్రీ.శ. 12వ శతాబ్దం నాటి వీర శైవ మతస్థుల విజృంభణలో విధ్వంసానికి గురై ఉంటాయి. బుద్ధారంలోని బుద్ధేశ్వర ఆలయం 12వ శతాబ్ది నాటికి బుద్ధుడి ఆలయమే. పైన పేర్కొన్న స్థలాలలో భారత పురావస్తు శాఖ లేదా రాష్ట్ర వారసత్వ శాఖ తవ్వకాలు జరిపి పరిశోధన చేస్తే తప్పకుండా పైన ప్రస్తావించిన బౌద్ధ మత అవశేషాలు (సుమారు రెండు వేల నాలుగు వందల సంవత్సరాల కిందటివి) వెలుగులోకి వచ్చే అవకాశం మెండుగా ఉంది. పాటిగడ్డతాండలో ఒకప్పటి బౌద్ధ స్థూప - చైత్య - ఆరామ విహార అవశేషాలు బయటపడవచ్చు.

**2350 ఏండ్ల కిందటి మౌర్య సామ్రాజ్యంలో గ్రీకు రాయబారిగా ఉన్న మెగస్తనీస్ తన రచన 'ఇండికా'లో కృష్ణా-తుంగభద్ర తీర ప్రాంతంలో 'నగ్న యతులు' సంచారించే వారని రాశాడు. ఇదే ప్రాంతంలో శైవ 'సిద్ధాంతం', 'అన్ధిర లోకం' అనే అక్షరాలున్న ఇటుకలు వెలుగు చూశాయి కాబట్టి వాటి ఆధారంగా బుద్ధారం ప్రాంతంలో జైన మతం, శైవ మతం కూడా 2400 సంవత్సరాల క్రితం మనుగడలో ఉండేవని, అన్ధ్ర జనపదంలో బుద్ధారం గ్రామం ఉండేదని స్పష్టమవుతుంది.**

2350 ఏండ్ల కిందటి మౌర్య సామ్రాజ్యంలో గ్రీకు రాయబారిగా ఉన్న మెగస్తనీస్ తన రచన 'ఇండికా'లో కృష్ణా-తుంగభద్ర తీర ప్రాంతంలో 'నగ్న యతులు' సంచారించేవారని రాశాడు. ఇదే ప్రాంతంలో శైవ 'సిద్ధాంతం', 'అన్ధిర లోకం' అనే అక్షరాలున్న ఇటుకలు వెలుగు చూశాయి కాబట్టి వాటి ఆధారంగా బుద్ధారం ప్రాంతంలో జైన మతం, శైవ మతం కూడా 2400 సంవత్సరాల క్రితం మనుగడలో ఉండేవని, అన్ధ్ర జనపదంలో బుద్ధారం గ్రామం ఉండేదని స్పష్టమవుతుంది. బుద్ధారం సమీపంలోని నందివడ్డెమాను అనే గ్రామం మొదట జైన తీర్థంకరుడైన వర్ధమాన మహావీరుని స్ఫూర్తితో ఏర్పడిందని చెప్పవచ్చు. కృష్ణా-తుంగభద్ర నదీ తీరాలకి ఆవలి వైపున్న మరో వడ్డెమానులో సమకాలీన జైన మత ఆధారాలు లభించడం గమనార్హం. సారాంశం ఏమిటంటే, సుమారు 2400 సంవత్సరాల కిందటే బుద్ధారం, దాని సమీప స్థలాలలో బౌద్ధ, జైన, శైవ మతాలు మూడు వర్ధిల్లాయని.

ఇక అంధ్ర జనపద పాలన తరువాత సుమారు 2100 సంవత్సరాల క్రితం బుద్ధారం ఆంధ్ర శాతవాహనుల పాలనలోకి వెళ్ళింది. సాతాని కోట, సాతానిపురం అనే సమీప గ్రామాల / కోటల నుంచి బుద్ధారం పాలించబడేది. 1800 సంవత్సరాల కిందట బుద్ధారం శాతవాహన సామంతులై స్వతంత్రించిన విజయపురి (నాగార్జునకొండ) ఇక్ష్వాకుల పాలనలోకి వెళ్ళింది. అనంతరం క్రీ.శ. 4వ శతాబ్దంలో విష్ణుకుండుల పాలనలోకి, 6 వ శతాబ్దంలో వాతాపి (బాదామి) చాళుక్యుల పాలనలోకి, 8వ శతాబ్దంలో రాష్ట్రకూటుల పాలనలోకి, 10 వ శతాబ్దంలో కళ్యాణి చాళుక్యుల పాలనలోకి వెళ్ళింది. కళ్యాణి చాళుక్యుల పాలనా కాలంలో... సుమారు వేయి సంవత్సరాల క్రితం బుద్ధారం సమీప గ్రామమైన ఆవంచ స్థానిక రాజధాని నగరంగా, వ్యాపార వాణిజ్య కేంద్రంగా, ప్రపంచంలో అతిపెద్ద ఏకశిలా వినాయక క్షేత్ర స్థలంగా ఉండేది. ఆ కాలంలో బుద్ధారం ప్రజలు ఆయా సౌకర్యాలను వినియోగించుకునేవారని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు.

కళ్యాణి చాళుక్యుల చివరి కాలంలో... క్రీ.శ. 12వ శతాబ్దంలో కర్ణాటకలోని కళ్యాణిలో బసవేశ్వరుని ఆధ్వర్యంలో వీరశైవ మతం విజృంభించింది. ఆయన మతాన్ని అనుసరించిన మల్లికార్జున పండితారాధ్యులు, అక్క మహాదేవి, పాల్కురికి సోమన మొదలైన పండిత భక్తుల ప్రచార ప్రభావం బుద్ధారం పైన కూడా

DECCAN
దక్కన్
సామాజిక, సాంస్కృతిక ఛానల్
CHANNEL

పడింది. సుమారు 800 సంవత్సరాల క్రితం వరకు బౌద్ధ మతం వర్ధిల్లిన బుద్ధారంలోని స్థూప-చైత్య స్థలంలో బుద్ధేశ్వర ఆలయం నిర్మించబడింది. సమీపంలోని నందివడ్డెమాను రాజధానిగా పాలించిన గోన బుద్ధారెడ్డి పేరుకు కూడా బుద్ధారంలోని బుద్ధుని పేరే స్ఫూర్తినిచ్చి ఉంటుంది. కాని ఆనాటి వీర శైవ మత ప్రభావం వల్ల బుద్ధారెడ్డియో లేక ఆయన కొడుకులైన గణపిరెడ్డి, కాచరెడ్డి, విఠలరెడ్డి... వీరిలో ఎవరో ఒకరో లేక అందరూ కలిసో క్రీ.శ. 13వ శతాబ్దంలో బుద్ధారంలోని బౌద్ధ స్థలంలో బుద్ధేశ్వర ఆలయాన్ని కట్టించారు. ఆలయం కట్టించడానికి, కట్టించిన తరువాత విశేష ప్రచారంలో ఉండడానికి కారణం వీరశైవ జంగములు. వీరు బుద్ధారం గ్రామ సమీపపు జంగమయ్య పల్లెలో నివసించేవారనడానికి నిదర్శనాన్ని ఆ గ్రామం పేరే సూచిస్తున్నది.

బుద్ధారంలో బుద్ధేశ్వర ఆలయం అనే ఏక కూట ఆలయాన్ని కట్టించిన గోన వంశీయులే వైష్ణవ మతానికి సంబంధించిన రామాయణాన్ని కూడా తెలుగులో రచించారు. గోన బుద్ధారెడ్డి తన తండ్రి పేర 'రంగనాథ రామాయణం' రచన ఆరంభించి సింహ భాగాన్ని పూర్తి చేయగా ఆయన కొడుకులు కాచ, విఠలులు పూర్తి చేశారని తెలుస్తున్నది. రంగనాథ రామాయణం తెలుగులో తొలి ద్విపద రామాయణం. ఇందులో వాల్మీకి రామాయణానికి భిన్నంగా పలు స్థానిక కథనాలు ప్రస్తావించబడ్డాయి. ఆ కథనాలు బుద్ధారం ప్రాంతంలోవి కావడం బుద్ధారం ప్రజల రామాయణ విశ్వాసాలను తెలియజేస్తాయి. రంగనాథ రామాయణం ద్వారా బుద్ధారం ప్రాంత రామాయణపు విశ్వాసాలు ఇతర దేశాలకు కూడా వ్యాపించాయి. ఇందుకు నిదర్శనమేమిటంటే, అసలు రంగనాథ రామాయణం తొలి ప్రతి ఆధునికులకు శ్రీలంకలో దొరికిందని ప్రముఖ సాహిత్య చరిత్రకారుడు ఆరుద్ర రాశాడు. ఈ విషయాన్ని మరియు రంగనాథ రామాయణం ప్రచురిత ప్రతిని నేను సాహితీవేత్త సంగనభట్ల నర్సయ్యకు చేరవేయగా ఆయన పరిష్కరణలో ఈ మధ్య తెలుగు విశ్వవిద్యాలయం పరివర్ధిత ప్రచురణ చేసింది. రంగనాథ రామాయణంలో ఆయా కథనాలను ఆనాటి (క్రీ.శ. 13-14 శతాబ్దాలు) తెలంగాణ ఆలయాలలో చిత్రించేవారనే ఆధారాలనూ నేను ఒక పుష్కర కాలం కింద రాచకొండలోని ఒక ఆలయం పై కప్పుకు గుర్తించాను. ఆ వైష్ణవ ఆలయ పై కప్పుకు రంగనాథ రామాలయంలోని పుత్రకామేష్టి యాగం, అశ్వమేధ యాగం సంబంధిత చిత్రాలను చిత్రించారు. ఇలా బుద్ధారం ప్రాంత ప్రజల రామాయణ కథనాలు శ్రీలంక వంటి ఇతర దేశాలకు, రాచకొండ వంటి తెలంగాణ రాజధాని నగరాలకు వ్యాపించాయి.


నూరేళ్ళ నాటి రచ్చకట్ట

గోన వంశీయుల సామ్రాట్టులైన కాకతీయుల పతనం (క్రీ.శ. 1323) తరువాత బుద్ధారం కొంత కాలం బహమనీ సుల్తానుల పాలనలోకి, ఆ తరువాత రాచకొండ పద్మనాయకుల పాలనలోకి వెళ్ళింది. అయితే ఆ రేచర్ల పద్మనాయకులు బుద్ధారం సమీప గ్రామాలైన పిల్లలమర్రి, ఆమన్ గల్ (పాత పాలమూరు జిల్లా) నుండే ఎదగడం గమనార్హం. క్రీ.శ. 14, 15 శతాబ్దాలలో రేచర్ల పద్మనాయకుల పాలనలో కొనసాగిన బుద్ధారం 16వ శతాబ్దారంభం నుండే హైదరాబాద్ ప్రాంతపు గోల్కొండ నుండి తెలుగు దేశాన్ని పాలించిన కుతుబ్షాహీల పాలనలోకి వెళ్ళింది. మూడు వందల ఏండ్ల కింద హైదరాబాద్ అసఫ్జాహీల (నిజామ్) పాలనలోకి వెళ్ళింది. అసఫ్జాహీ వంశపు చివరి (ఏడవ) నిజామ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలన చివరి దశాబ్దంలో (1940 లలో) రజాకార్లు అనే ముస్లిం స్వచ్ఛంద దళాలు హిందువులపై అత్యాచారాలకు పాల్పడగా హిందువులను, పీడిత ప్రజలను కాపాడడానికి 'ఆర్య సమాజ్' కార్యకర్తలు, కమ్యూనిస్టులు కృషి చేశారు. ఈ క్రమంలో ఒకసారి ఆర్య సమాజ్ కార్యకర్తలు బుద్ధారం ప్రాంతంలో చైతన్య ప్రచార నిమిత్తమై మోటర్ సైకిల్ పై ప్రయాణిస్తుండగా రజాకార్లు జీపులో వెంబడించి ఆర్యసమాజ్ కార్యకర్తలపై కాల్పులు జరిపారు. ఆర్య సమాజీయులు తృటిలో తప్పించుకున్నారు. కమ్యూనిస్టులేమో బుద్ధారం సమీపపు పాతజంగమయ్యపల్లిలో గాజుల చంద్రయ్య ఆధ్వర్యంలో పేద ప్రజల పక్షాన భూమి హక్కుల కోసం పోరాటం చేశారు. అనంతరం తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా బుద్ధారం ప్రజలు ఇతోధిక పాత్రను పోషించారు. ఇలా సుమారు రెండున్నర వేల ఏళ్ళ క్రితం బౌద్ధ మత స్ఫూర్తితో ఏర్పడిన బుద్ధారం యుగయుగాలలో తన కీర్తిని ఎల్లెడలా చాటుకుంది చాటుతూనే ఉంటుంది.

- ద్యావనపల్లి సత్యనారాయణ,
m : 94909 57078
e: dyavanapalli@gmail.com

# ప్రపంచ జనాభా పెరుగుతూపోతుంది..
# మరి ఆరోగ్య భద్రత ఏది?

## జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం

ప్రపంచ జనాభా నిమిష నిమిషానికి పెరుగుతోంది. 2023 నాటికి 800 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభా, 2025 నాటికి 823.1 కోట్లు దాటిందని అంచనా. ఈ జనాభాలో అత్యధిక జనాభా కలిగిన దేశాలలో భారత్, చైనా మొదటి రెండు స్థానాలలో ఉన్నాయి. భారత్ ఇటీవలే చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించి మొదటి స్థానంలోకి రాగా, చైనా రెండో స్థానానికి దిగింది.

భారత జనాభా 2025 నాటికి 146.39 కోట్లకు పైగా ఉండగా, చైనా 141.6 కోట్ల జనాభాతో కొనసాగుతుంది. అయితే నానాటికి పెరుగుతూపోతున్న జనాభాతో ప్రయోజనాలు ఏమున్నా, లేకపోయినా సమస్యలు మాత్రం ప్రబలంగా ఉన్నాయి. జనాభాకు సరిపడా వనరులు లేకపోవడం, ఉన్న వనరులు తరిగిపోవడంతో పేదరికం ఎక్కువవుతుంది, ఆకలి బాధలు పెరుగుతున్నాయి.



ప్రతీ ఏడాది జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పెరుగుతున్న ప్రపంచ జనాభా ప్రభావాలు ఎలా ఉన్నాయి, ముఖ్యంగా ఆరోగ్య రంగంపై ఇది ఎలాంటి ప్రభావం చూపుతుంది. జనాభా నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది మొదలైన విషయాలను తెలుసుకుందాం.

### మానవ ఆరోగ్యంపై అధిక జనాభా ప్రభావాలు

జనాభా పెరుగుదల సమాజంపై, పర్యావరణంపై హానికరమైన ప్రభావాలు చూపుతుంది. అంతేకాదు, ఇది మనుషుల ఆరోగ్యంపై దీని ప్రభావం తీవ్రంగానే ఉంది. మానవ ఆరోగ్యంపై అధిక జనాభా ప్రభావాలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూడండి.

జనాభా పెరుగుదల కారణంగా అనేక అంటు వ్యాధులు వ్యాప్తి చెందడం పెరిగింది. కోవిడ్ వంటి మహమ్మారి ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేసింది. క్షయ, మలేరియా, కలరా, డెంగ్యూ జ్వరం, మరెన్నో వ్యాధుల సంక్రమణ ప్రమాదం ఎక్కువైంది.

నీటి వనరులు కలుషితం అవుతున్నాయి, ప్రజలు కలుషితమైన నీరు తాగాల్సి వస్తుంది. ఫలితంగా నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల ప్రమాదం పెరిగింది. వైరస్‌లు మరింత త్వరగా వ్యాప్తి చెందుతాయి, రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రమాదకరమైన ఉత్పరివర్తనలు ఏర్పడతాయి.

వాయు కాలుష్యం పెరిగి శ్వాసకోశ సమస్యలు ఎక్కువయ్యాయి. ప్రజలు ఆస్తమా, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఛాతీ నొప్పి, గొంతు నొప్పి, గుండె జబ్బులు, ఇతర శ్వాసకోశ వ్యాధుల బారినపడుతున్నారు.

ఆహార పదార్థాల కల్తీ పెరిగింది. నాణ్యమైన ఆహారాన్ని తినలేకపోతున్నారు, ఇది అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఆయుర్దాయం తగ్గిస్తుంది. కొందరికి తినడానికి తిండిలేని పరిస్థితి ఉంది.

ఇతర ఆరోగ్య ప్రమాదాలు పెరిగాయి. భూమిపై పెద్ద పరిమాణంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఇవి క్యాన్సర్, నాడీ సంబంధిత వ్యాధులు, పుట్టుకతో వచ్చే వైకల్యాలు మొదలైన అనేక ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తున్నాయి.

### నియంత్రణ ఎలా?

జనాభా పెరుగుదల అనేది నేడు ప్రపంచం ఆందోళన చెందాల్సిన పరిస్థితి. ప్రపంచంలోని అన్ని దేశాలకు తలనొప్పి. అనేక ఆరోగ్య సమస్యలకు మూల కారణం. కాబట్టి ప్రపంచ దేశాలు ఈ సమస్యను గుర్తించి, పెరుగుతున్న జనాభాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలి. ఉన్న జనభాకు సరిపడా వనరులు పెంచాలి. వివిధ అవసరాలకు, ఆరోగ్య రంగంపై ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టాలి. ప్రజల వ్యక్తిగత హక్కులను గౌరవిస్తూ సామాజిక, ఆర్థిక, పర్యావరణ అంశాలను పరిగణనలోకి తీసుకుని, అధిక జనాభాను పరిష్కరించడానికి సమగ్రమైన, బహుముఖ విధానం అవసరమని గమనించడం ముఖ్యం.

– కె. సచిన్,
m : 86866 64949
e: desk.deccan@gmail.com

## అద్వితీయమైన క్లాసికల్, పాపులర్ సైన్స్ తెలుగు కంద పద్యమంజరి

# అరుణాచలం సృజించిన అపూర్వ విజ్ఞాన సాహిత్య వల్లరి

*"... విశాల విశ్వమున భూరి రహస్యములెల్ల విప్ప ఈ మానవజాతి మనుగడకు మంచియగున్ గణితమ్ము వల్లనే-"*

*"గణితము సౌందర్యమునకు వినియోగమునకు నెలవని వివరింపదగున్*

*వినియోగము సేవక వృత్తిని సౌందర్యమ్ముదాత్త తేజము దెలుపున్"*

*"పరిశీలన పరిశోధనలిరు తెరుగుల వృద్ధి గోరి పేరాళముగా*

*వరలను గణిత నమూనాల్ కోరమ్ముట్టై శాస్త్ర ప్రగతి కొరకిద్దరలో"*

- అని ఆచార్య పుదూరు విశ్వనాథ అరుణాచలం (1935-2020) గణిత శాస్త్ర ప్రయోజనాన్నీ, ఇంకా గణితానికుండే సేవక స్వభావాన్ని, సౌందర్య ఉదాత్తతను చాలా స్పష్టంగా చెప్పడమే కాక ఈ శాస్త్రానికి సంబంధించి అబ్జర్వేషన్, రీసెర్చ్ విభాగాలలో మ్యాథమెటికల్ మోడల్స్ ఎలా దోహదపడతాయో కూడా ఈ 'సంగవిద' తొలి పుటల్లోనే వివరిస్తారు.



ఆద్యంతమూ అద్వితీయంగా సాగిన అద్భుతమైన రచన 'సంగవిద'! ఈ పేరు 'సంగవిద' అనగానే ఇదేమిటని అందరికీ సందేహం వస్తుంది. 'సంక్షిప్త గణిత విశ్వదర్శ'ని అంటే గణిత ప్రపంచాన్ని సంక్షిప్తంగా దర్శింప చేసేదని అర్థం. అయితే ఈ నాలుగు మాటలలోని తొలి అక్షరాలను స్వీకరించి, కొత్త అక్షర సమ్మేళనాన్ని డా. పివి అరుణాచలం సృజించారు. ఇలాంటి ప్రక్రియను ఇంగ్లీషులో అయితే 'అక్రొనిమ్' అని అంటాం, తెలుగులో దీన్ని 'హ్రస్వరూపం' అని అనొచ్చు. అంటే శ్రీరంగం శ్రీనివాసరావుని శ్రీ శ్రీ అనడం లాగా అన్నమాట, లేదా జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రిని జరుక్ శాస్త్రి అన్నట్టు! పెద్దలు అరుణాచలం ఇలాంటి ప్రయోగాన్ని తరచూ చేశారు. హైస్కూల్ స్థాయిలలో 'క సా గు', 'గ సా భా' తరహాలోనే వీరు 'లంబ స్పర్శ రేఖల ఖండన బిందు పథం' అనే దానిని 'లస్పథం' అని వాడారు.

అలాగే 'వక్ర నాభుల మార్గం' అనే దానికి 'వనామార్గం' అనే ప్రయోగం చేశారు. ఇలాంటివి ఇంకొన్ని ఉండే ఉంటాయి. మన మాతృభాషలో విజ్ఞానం అనే దృష్టీ, ప్రయత్నం అనేవి మనకు తీవ్రంగా ఉంటే కానీ ఆయన తపన మనకు బోధపడదు.

తర్వాత ఈ పుస్తకం పేరులోనే బ్రాకెట్లో గణితము ప్లస్ సాహిత్యము అని కూడా కనబడుతోంది. అంటే ఇందులో మ్యాథమేటిక్స్, లిటరేచర్ కలిసి ఉంటాయని రచయిత, కాదు కవి సూచిస్తున్నారు. దీన్నే మరో విధంగా చెప్పాలంటే వస్తువు గణితమైతే, వ్యక్తీకరించే విధానం సాహిత్యరూపం అంటే పద్యం. పుస్తకం శీర్షిక క్రింద గణితాత్మకమైన పరిభాషలో కొన్ని చిహ్నాలు కూడా వాడారు. వాటన్నిటిని ఇప్పుడే వివరించి పాఠకులను గాబరా పెట్టాల్సిన అవసరం లేదు. శ్రీశ్రీ పదబంధాలను అనుకరిస్తూ, ఆ స్టాంజాలో ముప్పాతికను స్వీకరిస్తూ "గణితమ్మొక పద్మవ్యూహం... కవిత్వమొక తీరని దాహం" అని పెద్దలు అరుణాచలం అనడమే కాదు, ఆ మాటలను పుస్తకం ఇన్నర్ కవర్ మీద దర్శింప చేస్తారు. ఇది ఈ పుస్తకం నామకరణపు అంతరార్థం గురించి స్థూలంగా చెప్పే సమాచారం లేదా అది పాఠకులకు కలిగించే పర్సెప్షన్.

ఎనిమిదో తరగతిలో సుదీర్ఘమైన ఆల్జీబ్రా లెక్క పూర్తి చేసినాక మా టీచరును నేనే అడిగాను, "ఇలాంటి క్యాలిక్యులేషన్ వల్ల ప్రయోజనం ఏమిటి, ఎక్కడ పనికి వస్తాయి?" అని. ఆయన చాలా మంచివారు కనుక చివాట్లు పెట్టలేదు కానీ నాకు సంతృప్తికరమైన జవాబు మాత్రం ఇవ్వలేకపోయారు. అయితే ఆ విషయాన్ని మేము గమనించినా ఆయన దబాయించలేదు. నేను ఎమ్మెస్సీ ఫిజిక్స్ పూర్తి చేసిన తర్వాత, రీసెర్చ్ కి వెళ్లే ముందు కొన్ని నెలలు హిందూపురం కళాశాలలో పాఠాలు చెప్పినప్పుడు ఇంట్లో ఏడో తరగతి గణిత శాస్త్రం టెక్స్ట్ బుక్ తారసపడింది. ఆ పుస్తకం ముందుమాటలో, "విశ్వాంతరాళంలోని రెండు వస్తువుల మధ్య దూరాన్నీ, ఆ రెండింటి మధ్య పని చేసే బలాలను లెక్క కట్టడానికి గణిత శాస్త్రం పనికి వస్తుం"దని వివరించారు. నిజానికి "ఏమి చదువులో...

ఎందుకో" అనే మాటలు చాలా తరచుగా అంటూ ఉంటారు. కానీ అలా ఏమీ ఉండవేమో! ఎనిమిదో తరగతి మాస్టరు నాకు అర్థమయ్యేట్టు చెప్పి ఉండేవారు తనకు తెలిసి ఉంటే, అది జరగలేదు. స్కూల్లో పాఠాలు బోధించే టీచర్లు గానీ, ఇంట్లో పిల్లల బాధ్యతను గమనించే తల్లిదండ్రులు కానీ ఆ పుస్తకాల మొదటి పేజీల్లో ఉండే ఉపోద్ఘాతాలు లేదా మున్నుడిగా రాసినవి చదివితే ఇలాంటి ధర్మసూక్ష్మాలు బోధపడతాయి. అలాంటి ధోరణి లేకపోవడం వల్లనే మనకు చాలా చిన్న చిన్న విషయాలు తర్వాత తర్వాత మరీ అర్థం కాని జటిలమైన గందరగోళాలుగా మిగిలిపోతాయి. అంటే మనం నేర్చుకునే విద్య, సాధించే నైపుణ్యం ఎవరికోసం, ఎందుకోసం అనే స్పష్టత తెలిసి ఉండాలి. అప్పుడే చదివిన చదువుకే కాదు, జీవితానికి కూడా అర్థం ఏమిటో కొంచెం సిద్ధిస్తుంది. నాకు గుర్తుంది, ఎమ్మెస్సీలో ఫిజిక్స్ ప్రొఫెసర్ "టెక్స్ట్ బుక్ అంటే ఏమిటి", అని ఒక రోజు అడిగారు, మా క్లాస్మేట్స్‌లో కొందరు కొన్ని కొన్ని జవాబులు చెప్పారు. కానీ వాటినన్నింటిని పక్కకు తోసి Text book is one, which gives the concepts అని ఆయన చాలా సూక్ష్మంగా, అర్థవంతంగా చెప్పారు. గైడ్లు, కొశ్చెన్ బ్యాంకులు వంటివి మాత్రమే చదువుకునే ఎంతోమందికి ఇది ఆశ్చర్యంగాను, అర్థం లేని విషయంగానూ అనిపించ వచ్చు.




"imagination is more important than knowledge" అని శాస్త్రలోకపు కుల గురువైన Albert Einstein అంటారు. ఇదే విషయాన్ని అరుణాచలం కవితాత్మకంగా "జ్ఞానము కన్నను ప్రముఖమైనవి భావమ్ములూహలని నుడివిన ఐన్ స్టైను" అని పద్యానువాదం ఇందులోనే కనబడుతుంది. దీన్ని లోతుగా పరికిస్తే మరిన్ని విషయాలు మరింత మార్మికంగా మనకే గోచరమవుతాయి. అందుకే ఆ ఐన్ స్టైన్ మహాశయుడే "Pure Mathematics is in its way, the poetry of logical ideas" అని చెప్పిన విషయాన్ని ముందు పేజీలోనే రచయిత మనకు గుర్తు చేస్తారు. అంతేకాదు, గణిత శాస్త్రజ్ఞుడు సంపూర్ణం కావాలంటే ఎంతో కొంత కవిత్వాంశ ఉండాలని Karl Weierstrass చెప్పిన మాటను కూడా గుర్తు చేస్తారు. ఇంకా Sofia Kovalevskaya మహనీయుడు "ఆత్మలో కవి కానివాడు గణిత శాస్త్రజ్ఞుడు కానేకా"దని చెప్పిన సంగతిని ఇక్కడే గుర్తు చేస్తారు. G K Chesterton ఇదే భావనను ఇంకొంచెం సృజనాత్మకంగా, "కవి స్వర్గలోకంలోకి తల దూర్చాలని ప్రయత్నిస్తే గణిత శాస్త్రవేత్త ఆ స్వర్గాలోకాలనే తన మస్తిష్కంలోకి అమర్చుకోవాలని వాంఛిస్తా"రని మనం అదిరిపోయేట్టు చెప్పారు. ఒక్క క్షణం ఆలోచన చేయండి. గణితం, కవిత్వం ఈ రెండిటిని సమన్వయం చేసిన మహాతత్వవేత్తలను, ఉత్తమ సాహితీమూర్తులను అన్వేషించి వారు చెప్పిన ఉత్తమ అభిప్రాయాలను మనకందించారు అరుణాచలం. ఒకరికి మించిన రీతిలో మరొకరు చెప్పిన భాషితాలను చూస్తే కొంగ్రొత్త తాత్విక దృక్కోణాలు తరిచి చూచేకొద్దీ తారసపడతాయి. అదే సమయంలో ఆచార్య అరుణాచలం ఎంత కాలంగా ఈ ప్రత్యేకమైన బాణీలో అధ్యయనం చేశారో కొంత అవగాహన కూడా కలిగే అవకాశం ఉంది.

స్థూలంగా ఆయా గణితాత్మకమైన వ్యక్తుల గురించి వివరించడానికి కంద పద్యాలని ఎంచుకున్నారు డా.వి.వి. అరుణాచలం. ఇందులో తెలుగువారు, భారతీయులు, ఆసియా వాసులు, ప్రపంచవాసులు ఇలా ఎంతోమందిని అలాగే ఇప్పుడు ఉన్నవారితో పాటు గతంలో గొప్ప చరిత్రను సృష్టించి మహనీయులుగా మన మదిలో నిలిచిపోయిన వారి గొప్పతనం లేదా రూపొందించిన పద్ధతి లేదా సూత్రం మొదలైన వాటిని జటిలమైనవిగా పేరుగాంచిన కందపద్యాలలో సులువుగా వ్యక్తీకరించారు ఈ కవి. పద్య నిర్మాణానికి సంబంధించి మాట్లాడినప్పుడు అరుణాచలం గారిని కవి అని మాత్రమే మనం సంబోధించాలి, ఎందుకంటే వారి సాహితీ నైపుణ్యం అలా ఉంది. తెలుగు పద్య నిర్మాణంలో అత్యంత క్లిష్టమైనది అని పేరుగాంచిన కందపద్యాన్నే ఈ రచనలో విస్తృతంగా వాడారు ప్రస్తుత కవి. దీనికంటే ముందు ఆయన ఈ విషయాలను చెప్పడానికి వచనం కాకుండా చందోబద్ధమైన పద్య ప్రక్రియను ఎందుకు ఎంచుకున్నారని కూడా కొంత తర్కించాలి. మాటలు చెప్పలేని మెలో డ్రామాని, మనో సంక్లిష్టతను చెప్పడానికి సినిమాలో పాట అవసరమవుతుందని వేటూరి సుందర రామ్మూర్తి ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్టు గుర్తు. కొందరికి ఐదారు పద్యాలు లేదా ఇంకొంచెం ఎక్కువ రాసి ఉండవచ్చు. అదే సమయంలో ముగ్గురికి, ఆ మాటకొస్తే బెర్నూలి వంశపు శాస్త్రవేత్తలు ఎనిమిది మందికి కలిపి ఒక పద్యం రాసిన సందర్భం వంటివి కూడా ఈ పుస్తకంలో కనబడతాయి. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి అన్నట్టు వచనమంటే విజ్ఞానమే. దీనినే మనం ఇంకోరకంగా తర్కించి పద్యం అంటే కొంత మార్మికతే అని కూడా చెప్పుకోవాల్సి ఉంది. ఆయా గణిత శాస్త్రపు వ్యక్తుల కృషిలో లేదా ఫలితాల్లో నెలకొన్న జీవనమకరందపు పద్య వ్యక్తీకరణలో ఏదో ఒక రకమైన మేలి ముసుగు వంటి మార్మికత లేకపోతే రక్తి కట్టదు. ఒక పద్యం రాసినా, నాలుగు పద్యాలు రాసినా కవి ఆయా వ్యక్తుల జీవన మర్మాలను అధ్యయనం

చేసే ఈ పద్యాలను చెక్కారు. నిజానికి మాట్లాడితే ప్రతి శీర్షికా పద్యానికి లేదా పద్యాల మాలికకు నేపథ్యం, ఉద్దేశం, సాధించిన ఫలితం అని మూడు కోణాలలో పాఠకులకు విశ్లేషించాల్సి ఉంది. మాస్టారు అరుణాచలం గతించిన ఐదు సంవత్సరాలకు ఈ 'సంగవిద' ప్రచురణ సాకారం అవుతున్నది. మరి 'సంగవిద' ఆధారమైన టీక, తాత్పర్యాలను పోలిన 'సంగవిద కోశము' ఎవరు, ఎప్పుడు చేస్తారు? ఇప్పుడైతే మనం కలనైనా దాన్ని ఊహించలేము!

(మా) క్లాస్ రూమ్ లో యూలర్ గా పలకబడిన లియోనార్డ్ ఆయిలర్ (Leonhard Euler) శీర్షికన ఏడు పద్యాలు కనబడతాయి. ఈ మహానుభావుడు ఎవరు? 1707–1783 మధ్యకాలం జీవించిన గణిత శాస్త్రవేత్త, భౌతిక శాస్త్రవేత్త, ఖగోళవేత్త, తర్కవేత్త, ఇంజనీరు వగైరా! ఇంకా.. గ్రాఫ్ థియరీ, టోపాలజీ వంటి విభాగాలను ఆవిష్కరించిన ఈ శాస్త్రవేత్త అనలిటికల్ నంబర్ థీరీ, కాంప్లెక్స్ అనాలసిస్ మొదలైన విభాగాలలో కూడా చెప్పుకోదగ్గ ఆవిష్కరణలను ప్రవేశపెట్టారు. అంతకుమించి ఆధునిక గణిత శాస్త్రంలో సరికొత్త చిహ్నాలనూ పదజాలాన్ని వారు ప్రవేశపెట్టారు. పై (జూ), క్యాపిటల్ సిగ్మా (ఆ), క్యాపిటల్ డెల్టా(?) వంటి వాటిని తొలిసారి వినియోగించి ప్రాచుర్యంలోకి అర్థవంతంగా తెచ్చిన ఆలోచనాశీలి, సృజనాత్మక మేధావి ఈ శాస్త్రవేత్త. ఇంకా చాలా విషయాలు ఆయన ప్రతిభ గురించి, సాధన గురించి అందుబాటులో ఉన్నాయి. అంతకుమించి ఆయన జీవితం చాలా తృప్తికరంగా, ఆనందంగా సాగింది. ఆయన భార్య మంచి చిత్రకారిణి కూడా. ఆర్కిమెడిస్, న్యూటన్, గౌస్ తర్వాత గొప్ప వ్యక్తిగా అయిలర్ ను పండితులు పేర్కొలేదు గానీ, వారికి తీసిపోని మహానుభావుడని అరుణాచలం ఈ తొలి పద్యాల్లో వాక్కుచ్చారు.




"గణితము శాస్త్రమొ? కళయో? మనకీ మీమాంస వలదు మహిలో శాస్త్రమ్మున కాత్మాయగున్, కళకు ఘన భూషణమై చెలంగు" అని 'గణగణ ఘంటా' అనే పద్యాలలో ఒకచోట అంటారు కవి. దీనిని మనం వివరించనక్కరలేదు. క్రీస్తుపూర్వం 1200 కాలానికి చెందిన లగధ ముని గణిత శాస్త్రపు గొప్పదనాన్ని శ్లోకంగా చెప్పిన పండితుడు, వేదాంగ జ్యోతిష్యాలలో ఘనుడు అంటూ వారికి నమస్సులర్పించి ఈ రచనకు శ్రీకారం చుడతారు. క్రీస్తుపూర్వం 800–740 మధ్యకాలంలో జీవించిన మన భారతీయుడు బౌధాయనుడు 'సమ కోణత్రిభుజపు సూత్రం' (ఆధునిక పరిభాషలో పైథాగరస్ థీరమ్) ప్రతిపాదించినా కూడా ఆ కీర్తి ఆయనకు దక్కలేదంటూ "చరిత్ర నిటువంటి ఘటనలు కొల్లల్" అని ఆ పద్యాన్ని ముగిస్తారు. కేరళ ప్రాంతానికి చెందిన క్రీస్తు శకం 1350–1425 కాలానికి చెందిన మాధవ గురించి ఆ ప్రాంతపు గణిత సంబంధమైన కృషికి ఆద్యుడని కొనియాడుతూ, గణిత శాస్త్రంలో మొదటి అనాలిసిస్ చేసిన తొలి శాస్త్రజ్ఞుడు భారతీయుల భాగ్యమంటూ గుర్తు చేయడం మనకు మహదానందంగా ఉంటుంది. ఇలా విరహాంక, హేమచంద్ర, గోపాల, నారాయణ పండితుడు, పరమేశ్వర, పింగళాచార్యుడు, ఎల్లయ్య మంత్రి, శ్రీధర, వేదము లక్ష్మీనారాయణ, తడకమళ్ళ వెంకట కృష్ణారావు, మల్లికార్జున సూరి, వల్లభామాత్యుడు, హరిశ్చంద్ర, పిడపర్తి కృష్ణమూర్తి, తెన్నేటి వెంకట సుబ్బారావు, ఆర్.సి.గుప్తా, ఆర్.వైద్య నాథస్వామి, సి.టీ.రాజగోపాల్, గోవిందస్వామి, ఆర్యభట్ట 2, ఆర్యభట్ట 1, భాస్కర 1, ఒమ్మి రామస్వామి, ఎస్.మీనాక్షి సుందరం, శ్రీపతి, పీ.సీ.మహల్నబీస్, వరాహమిహిరుడు, దత్తాత్రేయ రామచంద్ర కాప్రేకర్, శంకరనారాయణ, లక్కోజు సంజీవరాయ శర్మ, పావులూరు మల్లన, పి.ఎస్.శేషాద్రి, శకుంతలా దేవి, మహా వీరాచార్యుడు, శ్రీనివాస రామానుజన్, బ్రహ్మ గుప్త వంటి భారతీయుల గురించి వారి గొప్పతనం గురించి ఖణేల్ ఖణేల్ అంటూ పద్యాలు పడుతూ ఉంటే మనకు పులకలు రాకమానవు. న్యూటన్, టైకోబ్రాహీ, గెలీలియో, లైబ్నిజ్, బెర్నోలి, మాక్స్వెల్, బాబేజీ, కోపర్నికస్, ఐన్ స్టీన్ మొదలైన వారి గురించి చెప్పనక్కర్లేదు, అద్భుతమైన పద్యాలు ఉన్నాయి.

కొందరు అద్భుతమైన శాస్త్రవేత్తల గురించి అమోఘమైన పద్యాలు ఇలా ఉన్నాయి:

**ఇరాన్‌కు చెందిన క్రీస్తు శకం 1048–1131 కాలానికి చెందిన ఉమర్ ఖయ్యామ్ గురించి**

పంచాంగపు లెక్కల నవ రించిన గణితజ్ఞుడు, కవి, ఇంకెన్నో సాధించిన ఘటికుడు ఖయ్యామ్మొంచి హృదయపూర్వకముగ నిత్తు నివాళిన్ ఎంతో ప్రసిద్ధి చెందిన 'ది మెన్ ఆఫ్ మ్యాథమెటిక్స్' పుస్తకాన్ని రచించిన స్కాట్లాండ్ రచయిత ఈ.టీ.బెల్ (1883–1960) గురించి:

గణితజ్ఞుల జీవిత కథలను వారి గణితములను కలగలిపిన విలక్షణమైన పుస్తకము బెల్ ప్రణీతము లభించె మనదు భాగ్యము పండెన్ మన దేశానికి చెందిన క్రీస్తు శకం 598–670 కాలానికి చెందిన బ్రహ్మగుప్తుడి గురించి:

భారత గణిత పతాకను తారాపథమున నునిచిన ధన్య చరితుడౌ సూరి గద బ్రహ్మగుప్తుడు అరబ్బులు మెచ్చ రతని ఆవిష్కరణల్ ఇటలీకి చెందిన 1564–1642 కాలానికి చెందిన గెలీలియో గురించి:

గణితమ్మును గతి శాస్త్రమును వినియోగించి ప్రకృతి మోహన సత్యాలను కనబరచిన మహనీయుని, శాస్త్రజ్ఞుని గలీలెయోను స్తుతింతున్ ఆంధ్రప్రదేశ్ కడప ప్రాంతం, ప్రొద్దుటూరుకు చెందిన 1907–1998 కాలపు లక్కోజు సంజీవరాయ శర్మ గురించి:

పుట్టుకతో లేవు కనులు దిట్ట గణిత ఖేలనమున – తికమక పరచే గట్టి సమస్యలనెన్నో అట్టే ఎదుర్కొనెను శర్మ అతనిని దలతున్ మన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌కు ఇంగ్లండ్ లో ఎంతో సాయం చేసిన జి. హెచ్. హార్డీ గురించి:

భారత గణిత జ్యోతికి ప్రేరణ గల్పించి పెంచి పెద్దగా జేసెన్ కారణజన్ముడు హార్డీ గౌరవపాత్రుడు సతతము గణిత ధరిత్రిన్ అంతర్జాతీయంగా స్టాటిస్టిక్స్‌లో గొప్ప ఖ్యాతి పొందిన భారతీయ, తెలుగు శాస్త్రవేత్త సి. ఆర్. రావు గురించి:



కళ, శాస్త్రము, సాంకేతిక తలు ముప్పేటలుగా వికసితమ్మె విజ్ఞానులకు వరము సాంఖ్యకమని పలికే సి ఆర్ రావు గారు ప్రాజ్ఞులు మెచ్చన్ మన దేశానికి చెందిన, ఏ కాలపు వారో పూర్తిగా తెలియని ఎల్లయ మంత్రి గురించి:

గణితమున కృతులు, వ్యాఖ్యలు గణనీయముగా రచించి ఘనుడయెను తెనుంగున – నెల్లయ మంత్రి వరుడు ప్రణుతించ వలయునతని పరిణిత ధిషణన్ అలాగే 12వ శతాబ్దికి చెందిన తెలుగు ఘనుడు ఎలుగంటి పెద్దన గురించి:

తెలుగున గణిత గ్రంథం బులు రచియించుట సకృతు పూర్వము, ధృతితో నెలుగంటి పెద్దనార్యుడు వెలయించే నొక గణిత కృతి– వినతుల తనికిన్ తిరుపతివాసి, కెనడాలో గణితవేత్తగా రాణించిన మతుకుమల్లి వెంకట సుబ్బారావు (1921–2006) గురించి:

అంకెల కాననమందు విశృంఖలముగా తిరిగినట్టి సింహమనంగా వెంకట సుబ్బారావ్ మోదంకర బోధకుడు, గురువు తలతును ప్రీతిన్

– ఇలా ఏ పద్యానికాపద్యాన్ని అద్భుతంగా గణిత మనోరంజకంగా ఆచార్య పుదూరు విశ్వనాథ అరుణాచలం తీర్చి సృజించారు. ఎవరికి వారు గణిత శాస్త్రమర్మాలను ఎరిగి విజ్ఞాన సాహిత్యపు లోతులను తనివితీరా ఆనందపు మునకల్లో మేళవించుకోవచ్చు.

ఇక పద్య నిర్మాణంలో పెద్దలు అరుణాచలం ఎంత సంప్రదాయవాదో, అంతకు మించిన రీతిలో ప్రయోగశీలి అని కొన్ని పద్యాలలోని వారి పోకడలు గమనిస్తే బోధపడుతుంది. ఒకటవ ఆర్యభట్టు గురించి రాసిన పద్యంలో జూ (పై) ని అంతర్భాగంగా చేసేశారు. అలాన్ టూరింగ్ (1912–1954) గురించి రాసిన పద్యం ఇలా సాగుతుంది:

టీ సీ ఎస్, ఏఐ లను భాసిల్లగ జేసి
తనదు పరిశోధనలన్

వాసిగని అలాన్ టూరింగ్ సూసైడుకు
పాల్పడియెను క్షోభ మిగిల్చెన్

ఇందులో థీరిటికల్ కంప్యూటర్ సైన్స్ (టీసీఎస్), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనే మాటలను కుదించిన రూపంలోనూ ఇంకా అలాన్ టూరింగ్, సూసైడు పదాలను అలాగే కందంలో అందంగా అమర్చేశారు అరుణాచలం గారు. కనుక ఛందోబద్ధమైన పద్యం రాశారు కనుక, వీరు కరుకు సంప్రదాయవాది అని తీర్మానించాల్సిన పనిలేదు. హాయిగా ఇంగ్లీషు అదే సైన్సు పదాల్ని అలాగే తెలుగు పద్యంలో మిళితం చేసేశారు.

ఇది సంక్షిప్త గణిత విశ్వదర్శిని మాత్రమే కాదు, అరుణాచలం మహాశయుడి అమోఘ వైజ్ఞానిక సాహిత్య క్రీడా నైపుణ్యపు ప్రదర్శిని!?

– డా. నాగసూరి వేణుగోపాల్
m : 9440732392
e : venunagasuri@gmail.com

**చందా వివరాలు :**

విడి ప్రతి : రూ. 40
వార్షిక చందా : రూ. 400
2 సం॥లకు : రూ. 750

'బాల చెలిమి' పేరిట నగదు, చెక్ లేదా ఆన్‌లైన్ రూపంలో చందా చెల్లించవచ్చు.

**Account Details:**

Bank Name : Canara Bank
A/c No. : 30101010003714
BracnH : Ashoknaar, Hyderabad
IFSC Code : CNRB0013010



చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో, మణికొండ వేదకుమార్ సంపాదకత్వంలో 1990 మరియు 1991 సంవత్సరములలో వెలువడిన 'బాలచెలిమి' పిల్లల వికాస పత్రిక మంచి ఆదరణ పొందినది.
బాలల్లో సృజనాత్మకతను పెంచి విజ్ఞాన వినోదాలను అందించాలన్న లక్ష్యంతో 'బాలచెలిమి' జనవరి 2024 ఆకర్షణీయమైన రంగులతో, ఎక్కువ (52) పేజీలతో పత్రికను పునరుద్ధరించామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము.


**మా చిరునామా :**

**బాలచెలిమి**
'చంద్రం' 3-6-712/2,
స్ట్రీట్ నెం. 12,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029,
తెలంగాణ.
Mobile : 9030626288
Email: desk.chelimi@gmail.com
website : www.balachelimi.com

# భావోద్వేగాలకు జీవం పోసిన పుస్తకం

# UN/FRAMED LIVES

ఈ ప్రపంచంలో ఫోటోగ్రఫీ అనేది ఒక అద్భుతమైన కళ. ఒక మనిషి తన గురించి మరో మనిషికి చెబుతూ, తన గురించి తను తెలుసుకోవడమే ఫోటోగ్రఫీ యొక్క ఆర్టిస్టిక్ పర్పస్ అని ఈ ప్రపంచంలోనే గొప్ప ఆర్టిస్టులలో ఒకరైన Edward Jean Steichen చెబుతారు. అంతటి గొప్ప కళకు భారతదేశంలో మరింత ఎక్కువ గుర్తింపు రావాల్సిందిగా ఇక్కడి కళాకారులు భావిస్తూ ఉంటారు. నిజానికి భారతదేశంలో సగటు మనిషికి ఫోటోగ్రఫీ అనగానే పెళ్లిళ్లు, చావులు మాత్రమే గుర్తుకు వస్తాయి. అందుకు కారణాలు మరెన్నో ఉన్న, ఆ కళ యొక్క గొప్పతనం తనకు తెలియకపోయినా, ఫోటోగ్రఫీ కళ నుండి మనిషిని ఎవరూ విడదీయలేరు. అంతటి గొప్ప కళ అది. నిజానికి మనుషులకు సైన్స్ గురించి మ్యాథమెటిక్స్ గురించి మరియు మనం చదువుతున్న అన్ని సబ్జెక్టుల గురించి చాలా లోతుగా తెలుసు. అందుకు కారణం ఆ సబ్జెక్టులలో జరిగిన రీసెర్చెస్ మరియు రాయబడిన రీసెర్చ్ పేపర్స్. ప్రపంచంలో అన్ని సబ్జెక్టులపై రీసెర్చ్ చేస్తూనే ఉంటారు. కానీ కళలపైన చాలా తక్కువగా రీసెర్చ్ జరుగుతూ ఉంటుంది. "మనిషికి జీవితం అంటే ఏంటో తెలిపేదే కళ" అలాంటి కళల పైన రీసెర్చ్ చేసి అందులోని గొప్పతనం గురించి ప్రపంచానికి తెలియాల్సిన అవసరం ఎంతో ఉంది. అలాంటి కళలలో ఫోటోగ్రఫీకి చాలా ముఖ్యస్థానం ఉంది. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా హ్యూమన్ లైఫ్, ఫోటోగ్రఫీ పైన నాలుగు సంవత్సరాలు పాటు రీసర్చ్ జరిపి మన ముందుకు "UN/FRAMED LIVES" బుక్ తీసుకుని వచ్చారు జింక వరుణ్ కుమార్ నాయుడు.






ఏ కళాకారుడైన తన మనసుకు గాఢంగా తాకే ప్రశ్నలకు సమాధానాలు తన కళ నుండే తెలుసుకుంటాడు. ఇక్కడ కూడా అదే జరిగింది. UN/FRAMED LIVES పుస్తకం "What is the most exciting thing to capture in Photography" అన్న ప్రశ్న నుండి మొదలైంది. ఈ పుస్తకం కేవలం రీసెర్చ్ మరియు ఫోటోగ్రఫీ కాఫీ టేబుల్ బుక్ మాత్రమే కాదు, నిజానికి "మనిషి యొక్క పుట్టుక నుండి చివరి వరకు, ఆ మనిషికి తన గురించి తనకు తెలుపుతూ, ఆ జీవితాలను ఫోటోగ్రఫిక్ ఆర్ట్‌తో భద్రపరిచిన ఒక జీవం ఉన్న పుస్తకం UN/FRAMED LIVES.

వరుణ్ తనకు తాను ఒక ప్రశ్నగా మారి, తాను చూసిన ప్రపంచంలో, అందులో ఉన్న మనుషులు, వాళ్లలో కూడా ఉండే అవే ప్రశ్నలు? అంతులేని ఆ ప్రశ్నల నుండే వరుణ్ యొక్క Photographic perspective మొదలైంది అని చెప్పవచ్చు. వరుణ్ నమ్మే ఫిలాసఫీ ఏంటి అంటే "అంతులేని ఈ అంతరిక్షంలో ఎన్నో అంతులేని galaxies, అందులో Milky Way galaxy ఒకటి, అందులో 9 గ్రహాలు, అందులో ఒకటి అయిన భూమిలో మాత్రమే ప్రాణం ఉంది. ప్రాణం పోసుకున్న అన్ని ప్రాణులలో మనిషి మాత్రమే తెలివైనవాడు. అంతటి తెలివైన మనిషి, తాను తన కోసం క్రియేట్ చేసుకున్న ఈ సొసైటీలో ఆ మనిషే చాలా ప్రశ్నలతో ఒక ప్రశ్నగా మిగిలిపోతున్నాడు!! ఆ ప్రశ్నల్లో దాగివున్న అంతులేని ఎమోషన్స్‌ని చాలా లోతుగా అర్థం చేసుకొని, తన ఫోటోగ్రఫిక్ ఆర్ట్‌తో, ఆ ఎమోషన్స్‌కి జీవం పోస్తూ తన కెమెరాలో భద్రపరిచి UN/FRAMED LIVES పుస్తకంతో మనకు పరిచయం చేశాడు.

ఇంతటి గొప్ప పుస్తకానికి పునాది ఎలా జరిగిందో వరుణ్ ఈ పుస్తకంలో ఇలా వివరించారు. నా చిన్నప్పుడు నుండి మా నాన్నగారు ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లేవారు. ఇప్పుడూ వెళ్తున్నారు. అలా నాకు కూడా పుస్తకాలతో స్నేహం పెరిగింది. పదో తరగతికి వచ్చే లోపల అనేక పుస్తకాలు చదివేశాను. అమ్మ రమాదేవి, నాన్న రమేష్ నాయుడు నన్ను ఎంతగానో పుస్తకాల వైపు ప్రోత్సహించారు. మా చెల్లెలు పూజిత కూడా పెయింటర్. మాది ఒక చిన్నపాటి కళాకారుల ఫ్యామిలీ అని చెప్పవచ్చు. ఆ పుస్తకాలే నన్ను గ్రాడ్యుయేషన్‌లో జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌లో B.F.A (ఫోటోగ్రఫీ) చేయడానికి ఎంతగానో సపోర్ట్ చేశాయి. గ్రాడ్యుయేషన్ తర్వాత ఒక రెండు సంవత్సరాల పాటు తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో కెమెరా డిపార్ట్మెంట్‌లో వర్క్ చేశాను.

ఆ తర్వాత భారతదేశంలోనే టాప్ ఫిలింస్కూల్ అయిన సత్యజిత్ రాయ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ (SRFTI)కి ఎంట్రన్స్ రాసి ఇంటర్వ్యూకి సెలెక్ట్ అయ్యాను. ఆ ఇంటర్వ్యూలో నన్ను అడిగిన ప్రశ్న "What is the most exciting thing to capture in Photography" అని దానికి నా Perspective add చేసి హ్యూమన్ లైఫ్ అని చెప్పి అప్పటికి నేను తీసిన ఫోటోగ్రాఫ్స్ అన్ని సబ్మిట్ చేశాను.



యూనివర్సిటీలో సీటు వచ్చిన తర్వాత 'Oindrilla Hazra Ma' am SRFTIలో న్యూ CRT (Class Room Theater)లో ఫస్ట్ క్లాస్ సినిమాటోగ్రఫీ క్లాస్ అందులోను ఫోటోగ్రఫీ గురించి క్లాస్ స్టార్ట్ చేశారు. వరుణ్ హ్యూమన్ లైఫ్ పైన తన ఫోటోగ్రఫీ పైన ఉన్న పర్స్పెక్టివ్ నాకు చాలా uniqueగా అనిపించింది అంటూ నన్ను డయాస్ పైకి పిలిచి. ఆ టాపిక్‌పై క్లాస్ చెప్పించింది. మనిషి జీవితం, ఫోటోగ్రఫీ గురించి డీటెయిల్‌గా మాట్లాడిన నా నాలెడ్జ్‌ని చూసి ఒక రీసెర్చ్ పేపర్‌గా ఎందుకు రాయకూడదు అని నాకు సజెస్ట్ చేసింది. ఆర్టిస్టులకు తన ఆర్ట్‌పైన మరియు తన పైన అంతులేని ఒక చిన్నపాటి మధనం జరుగుతూ ఉంటుంది. యూనివర్సిటీలో అదికూడా మొదటి రోజు నాకు ఇష్టమైన సబ్జెక్ట్ ప్రొఫెసర్ నా ఐడియాలజీని సపోర్ట్ చేస్తూ ఉంటే ఎక్కడో తెలియని ధైర్యం. వరుణ్ నువ్వు హ్యూమన్ లైఫ్ మరియు ఫోటోగ్రఫీ పైన రీసెర్చ్ చేయగలవు. నా సపోర్ట్ నీకు ఎప్పుడూ ఉంటుందని చెప్పిన మా మేడం మాటలు వల్లనే ఈరోజు UN/FRAMED LIVES book భారతదేశంలోనే మొట్టమొదటిగా వచ్చిన హ్యూమన్ లైఫ్ ఫోటోగ్రఫీ రీసెర్చ్ కాఫీ టేబుల్ బుక్‌గా చరిత్రలో నిలిచింది.

ముందుగా మనం పుస్తకం యొక్క పేరు గురించి మాట్లాడు కోవాలి. UN/FRAMED LIVES R (UN) + (/) + (FRAMED) + (LIVES) ఇక్కడ UN మరియు WAVE (ది)కి సింబల్ అంటే ఆర్టిస్ట్ యొక్క Thought process Energy బుక్ చూసే Viewer కి అదే విధంగా పాస్ అవుతుంది అని indicate చేస్తుంది. మరియు logo of the book, FRAMED అంటే సింబాలిక్‌గా చెప్పడం ఫోటోగ్రాఫిక్ టర్మ్‌లో, మరియు LIVES అంటే వాళ్ళ జీవితాలు. ఇక cover పేజ్ గురించి మాట్లాడాల్సి వస్తే Yellow Frame border metaphoricalగా వాళ్ళ జీవితాలను ఫ్రేమ్ చేసామని ఇండికేట్ చేస్తుంది. ఎల్లో కలర్ కలకత్తాని రిప్రజెంట్ చేస్తుంది.

ఇక Cover Photograph గురించి మాట్లాడాల్సి వస్తే ఒక అద్భుతం అని చెప్పొచ్చు. ఫోటోగ్రాఫిక్ టర్మ్స్‌లో అది ఒక well artistic composed Photograph మరియు లోతైన ఎమోషన్స్ ఉన్న ఫోటోగ్రాఫ్ అని తెలుపవచ్చు. వరుణ్ మాటల్లోనే దాని గురించి ఇంకా లోతుగా తెలుసుకుందాం, చిన్నప్పుడు మనకు తెలిసే ప్రపంచం అమ్మానాన్న మాత్రమే, అమ్మ అంటే ఇలా ఉంటుంది. నాన్న అంటే ఇలా ఉంటారు అని మనకు అర్థం అవుతుంది. కానీ స్త్రీ మరియు పురుషుడు కలయికతో ఉండే Trans genders గురించి మనకు చిన్నప్పుడు అర్థం కాదు. నాకు అర్థం కాని విషయాలన్నీ ఒక ప్రశ్నగా మిగిలి పోయేవి. నేను పెరిగే కొద్దీ వాళ్ళపై భయం మొదలయింది తప్పితే వాళ్లు నాకు ఎప్పుడూ అర్థం అయ్యే వాళ్ళు కానే కాదు. ఎప్పుడు వాళ్ళ చప్పట్లతో భయపెట్టే వాళ్లు, ఆరోజు కలకత్తా రైల్వే స్టేషన్లో నేను కూర్చొని ఒక చిన్న బాబు ఫోటోగ్రాఫ్ తీస్తూ ఉంటే నా దగ్గరికి సరదాగా మాట్లాడి, ఆ చిన్న బాబు ఫోటో తీసినందుకు నన్ను మెచ్చుకొని చాలా బాగా మాట్లాడి లోకల్ ట్రైన్‌లో వాళ్లు వెళ్ళిపోతుండగా నా వైపు అంటే నా కెమెరా వైపు చూసి నవ్వుతూ బాయ్ చెప్పి వెళ్ళిపోతుంటే, అందమైన నవ్వులు నా కెమెరాలో బంధించాను!! అప్పటివరకు నాకు వాళ్ళ పైన ఉన్న ఒక అభిప్రాయం, ప్రశ్నలు ఒక్కసారిగా నా ఫోటోగ్రఫిక్ ఆర్ట్‌లోనే దొరికాయని అనిపించింది. వాళ్లపై నాకున్న అభిప్రాయమే మారిపోయింది. ఒక ప్రాణిని ప్రాణి లాగ చూడాలి. నన్ను నేను ఎంత సమానంగా చూసుకుంటానో అందర్నీ అలానే చూడాలి అని నాకు నేర్పిన చిరునవ్వులు ఆ ఫోటోగ్రాఫ్‌లో ఉన్నాయి. నన్ను నన్నుగా మార్చిన ఫోటోగ్రాఫ్ అది అంటూ వరుణ్ చాలా poeticగా ఆ ఫోటోగ్రఫీని describe చేశారు.

నిజానికి నలుపు తెలుగు రంగులతో క్రియేట్ చేయబడిన UN/FRAMED LIVES book చిత్రాలు ఒక అద్భుతం అని చెప్పాలి. ఈ పుస్తకం 100 సంవత్సరాల కంటే ఎక్కువ జీవించాలని, ఇందులో వాడిన Mont Blanc Extra White (160 GSM) పేపర్ జర్మనీ నుండి స్పెషల్‌గా తెచ్చింది. అది 100 సంవత్సరాల కంటే ఎక్కువ వరకు కాలపరిమితి ఉంటుంది.

మొట్టమొదటి UN/FRAMED LIVES పుస్తకం, వరుణ్ అమితంగా ఇష్టపడే భారతదేశంలోనే గొప్ప ఫోటోగ్రాఫర్ అయిన Raghu Rai గారిని కలిసి ఆయన మెప్పు పొంది పుస్తకం ఈ ప్రపంచంలోకి వచ్చింది. అలానే భారతదేశంలో ఉండే గొప్ప గొప్ప సినిమా దర్శకులు శ్రీ బి. నర్సింగ్‌రావు, నాగరాజ్ మంజులే, నాగ్ అశ్విని, హను రాఘవపూడి మరియు గొప్ప గొప్ప పెయింటర్స్ నుండి కళాకారుల నుండి UN/FRAMED LIVES పుస్తకానికి మరియు వరుణ్‌కి ఎంతగానో ప్రోత్సాహం, ప్రేమ దొరుకుతుంది. ఈ పుస్తకానికి పని చేసిన వ్యక్తులు Producer - Hari Charana Prasad, Editor - P. Rose Shashikala Jason, Designer - Shashi Kiran Kukudala, Post Production - Vinod Kumar Peta, Kinor Kumar, Support Team - J.Poojitha Naidu, Aishwarya.


భారతదేశంలోనే గర్వించదగ్గ ఈ పుస్తకం రూపొందడానికి తనకంటే ఎక్కువగా ఈ ప్రకృతి, ఎంతోమంది గొప్ప మనుషులు వల్లనే UN/FRAMED LIVES Book ఈ ప్రపంచం ముందర నిలబడింది అంటాడు వరుణ్. వరుణ్ లాంటి గొప్ప కళాకారులు మరెన్నో విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, భారతదేశం గర్వించదగ్గ UN/FRAMED LIVES bookకి, వరుణ్‌కి మీ ఆదరణ చూపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**Dr. A.R. KAMAL ROY,**
Head of Dept. of Photography & Visual Communication
Jawaharlal Nehru Architecture and Fine Arts University, Hyderabad.
m : 9160594642
e: arkamalroy@gmail.com

# అద్భుతమైన అల్లాదుర్గం చరిత్ర

మెదక్ జిల్లాలోని మండల కేంద్రం అల్లాదుర్గం మెదక్, ఆందోల్ దగ్గర హైదరాబాద్-నిజాంసాగర్ హైవే మీద వుంది. 1967 ఫిబ్రవరిలో అల్లాదుర్గం చెరువుకింది పొలం యజమాని ఒక గుంటలో గుడికి సంబంధించిన శిలలు, శిల్పాలను చూసినట్లు చెప్పడంతో ఆ ఊరి దేశ్‌ముఖ్‌లు లక్ష్మారెడ్డి, రంగారెడ్డిలిద్దరు పురావస్తుశాఖకు తెలియజేసారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ 1967 మార్చిలోనే తవ్వకాలు మొదలుపెట్టింది.

పురావస్తు తవ్వకాలలో అల్లాదుర్గంలో కొలనుపాక, వరంగల్లులలోని తోరణాల లెక్క రెండు తోరణస్తంభాలు బయట పడ్డాయి. అక్కడే ఎన్నో శిల్పాలు, పురావస్తువులు బయట పడ్డాయని, తాము చూసామని గ్రామస్తులు చెప్తుంటారు. ఆ రెండు తోరణస్తంభాలు ముత్యాలసరాలు, కుడులతో కీర్తిముఖాలు, స్తంభశీర్షంలో పద్మపత్రాలు, స్తంభపాదం మీద చతుర్దళపుష్పాలు అలంకరించబడివున్నాయి. స్తంభాలకు రెండింటికి రెండువైపుల బ్రాకెట్ ఫిగర్లు పెట్టడానికి తొలులున్నాయి. ఈ తోరణ స్తంభాలకు సంబంధించిన బ్రాకెట్ ఫిగర్లు సింహం, వీరుని యాళీలు, తోరణం కిందివైపు కనిపించే డ్రాప్స్ మూడు సమీపంలోని పార్వతమ్మగుడి ప్రాంగణంలో పడివున్నాయి.



అల్లాదుర్గం మ్యూరల్స్

**పార్వతమ్మగుడి:**

పార్వతమ్మగుడిలోని దేవత త్రికోణాకృతి తోరణంలో మణిమకుటంతో, హారగ్రైవేయ కాలతో, లలితాసనంలో కూర్చుని కనబడుతున్న దేవత ద్విభుజి. చేతుల్లో వుండాల్సిన ఖడ్గం, రక్తపాత్రలు అస్పష్టం. దేవతాధిష్టానపీఠం మరొక పీఠంమీద అమర్చబడి వుంది. ఆ అధిష్టానం జైనతీర్థంకరుడు మహావీరుని మూడుసింహాలతో కూడినది. ఆ పీఠం సింహాలు రెండింటిని చూపుతున్నది. పక్కనున్నది జైనయక్షిణి చామరధారిణి. దేవత ముందర నేలమీద చాళుక్యశైలి వృత్తాకార పానవట్టంమీద చిన్నలింగం, నంది వున్నాయి. గుడిప్రాంగణంలో రాష్ట్రకూటశైలి స్తంభాలు అగుపించాయి.



ఎల్లమ్మగుడి నాగులు

**బేతాళుని కొలువు:**

అల్లాదుర్గంలో తవ్వకాలు జరిపిన చెరువు పక్కన గుడివుంది. గ్రామానికి దక్షిణంవైపు కూలిన చాళుక్యశైలి గుడిశిథిలాలతో కట్టిన మంటప మొకటి కనిపిస్తుంది. మంటపంలో నల్లసబ్బురాయిలో చెక్కిన చతుర్భుజుడు, వైతస్తిక పాదభంగిమలోవున్న స్థానకశిల్పం పరహస్తాలలో ఢమరుకం, త్రిశూలాలు, నిజహస్తాలలో ఖడ్గం, డాలులతో కనిపిస్తుంటే, వీరుని శిల్పమనలేం. చరిత్రబృందం పరిశీలనలో ఆ విగ్రహం వీరభద్రునిదని బోధపడ్డది. కాని, మొదటి నుంచి గ్రామస్తులు బేతాళునిగా కొలుస్తున్నారు.


గుడిలోని ఒక రాతిస్తంభం మీద చాళుక్యరాజు త్రిభువన మల్లదేవుని (1084నాటి) శాసనం చెక్కివుంది. దీనిలో కీర్తివిలాస శాంతినాథ జినాలయమనే జైన బసది సాధువులకు చేసిన నీర్నేల దానవివరాలున్నాయి. మహామండ లేశ్వరుడు ఆహవమల్ల పెర్మానడి ఆ దానంచేసినట్లు చెప్పబడింది.

అక్కడున్న మంటపస్తంభాలు నందికంది మంటపస్తంభాలను పోలిన చిత్రకంఠస్తంభాలు. మొత్తం 16స్తంభాలలో 4స్తంభాలు ప్రత్యేకం. వీటిమీదనే శిల్పాలు, శాసనం ఉన్నాయి. బేతాళుని ముందర శంఖలతాతోరణ భాగాలున్నాయి నేలమీద. బేతాళునికి దేశంలో మంటపంలో నల్లసబ్బురాయిలో చెక్కిన చతుర్భుజుడు, వైతస్తిక పాదభంగిమలోవున్న స్థానకశిల్పం పరహస్తాలలో ఢమరుకం, త్రిశూలాలు, నిజహస్తాలలో ఖడ్గం, డాలులతో కనిపిస్తున్నది. చరిత్రబృందం పరిశీలనలో ఆ విగ్రహం వీరభద్రు నిదని బోధపడ్డది. కాని, మొదటినుంచి గ్రామస్తులు బేతాళునిగా కొలుస్తున్నారు.

బేతాళుడి గుడులు లేదా శ్రీ బేతాల్ ఆలయం అనేది హిందూ మతంలో ఒక ప్రత్యేకమైన దేవాలయం. ఇవి ప్రధానంగా బేతాల్‌ను యోధుని రూపంలో, శివుని భైరవ రూపంగా కొలుస్తూ, గ్రామ రక్షణ కోసం పూజిస్తారు. బేతాళుడి ఆలయాలు భారతదేశంలో గోవా అమోనా, ఉత్తరాఖండ్‌లోని గొర్లిలు ముఖ్యమైనవి.

**ఎల్లమ్మగుడి ఫ్రెస్కోల కాలక్రమణిక:**

పురావస్తుశాఖ తవ్వకాలు చేసినపుడు ఎల్లమ్మగుడి ఒక్క మీటరు పొడుగుతోనే బయటపడ్డది. ఎల్లమ్మగుడి గోడలమీద గీసిన రంగుచిత్రాలు (మ్యూరల్స్) 11వ శతాబ్దం నాటివి. ఆ గుడి మూడుగోడల మీద వర్ణచిత్రాలు అగుపించాయి.



ఎల్లమ్మగుడి | ఎల్లమ్మగుడి వెనక గుడి, విష్ణువు | పార్వతమ్మ గుడి | మహిషాసుర మర్దిని

తూర్పుగోడమీద లకులీశుడు లేదా శైవాగమగురువు పర్యంకిక ఆసనంలో కూర్చుని వున్నాడు. జేగురురంగు రాయితో చిత్రించబడ్డది చిత్రమంతా. శైవగురువు కుడిచేయి వ్యాఖ్యానముద్ర (ఉపదేశముద్ర)తో, ఎడమచేయి మంత్రదండం (లగుడం) ధరించివుంది. ఆసనం పద్మాసనం కాదు. కొన్ని శిల్పాలలో బుద్ధుని ఆసనాన్ని పోలివుంది. కిరీట మకుటాన్ని పోలిన ఉష్ణీషం లేదా తలపాగా ధరించాడు. కుడిచెవికి మకరకుండలం, ఎడమచెవికి పత్రకుండలాలు ధరించాడు. ఒక భుజం, మోకాళ్ళ వరకు శరీరాన్ని కప్పిన నల్లని వస్త్రం కనిపిస్తున్నది. గురువుకు కుడివైపు 4గురు శిష్యులు కనిపిస్తున్నారు. వారిలో ఒకరు ధూపపాత్ర పట్టుకుని వున్నాడు. ఎడమచేతిలో గంట వుంది. తలకు టోపివుంది. మరొకరు చామరంతో, ఇంకొకరు నమస్కారముద్రలో, 4వ వాడు దీపంతో కనిపిస్తున్నారు.

రెండు అరటిచెట్లు, పులి... గురువు పర్యంకిక కింద గోపురం వంటి చిత్రం వుంది. గుడిలో ద్వారానికి ఎదురుగా ఉమా మహేశ్వరుడు, నంది, భృంగి చిత్రించబడ్డారు. మహేశ్వరుడు త్ర్యయం బకుడు, పులిచర్మంతో ఆరు చేతులతో...



అల్లాదుర్గం కుడ్యచిత్రాలను కనుగొనడం భారతీయ మ్యూరల్ పెయింటిగ్సులలో ఎల్లోరా ఫ్రెస్కోల తర్వాత గొప్ప సంగతి. గుడిగోడలకు ప్లాస్టర్ పూత వలె వేయడానికి గులాబిరంగు సున్నం పేస్టు, బంకమన్ను, ఇసుక క్వార్ట్జ్ ముద్ద, ఎరుపు ఇటుక, కొన్ని గ్రానైట్ ముక్కలు వాడబడినట్లు పురావేత్తలు పరిశోధనాఫలితాలను చెప్పారు.

ప్రస్తుతం ఈ ఫ్రెస్కోలు తెలంగాణ వారసత్వశాఖ రాష్ట్ర పబ్లిక్ గార్డెన్స్ మ్యూజియంలో ప్రదర్శనలో వున్నాయి.

**శిలాంకోట ఎల్లమ్మగుడి:**

అల్లాదుర్గంలో ప్రధానమైన దైవం ఎల్లమ్మ. శిలాంకోట ఎల్లమ్మగా ప్రసిద్ధి. ఎక్కడెక్కడనుంచో ఎల్లమ్మను తమ కులదైవంగా భావించేవారు ఏడాదంతా వస్తూనేవుంటారు. జాతరపుడు పట్టనంత జనం. ఎల్లమ్మకొలువు గొప్పది. ఈ గుడి ప్రాంగణం ఇపుడు చాలా పెద్దగా కనపడుతున్నది.

ఎల్లమ్మగుడిలో గర్భగుడి మారిపోయింది. రెండుచేతుల ఎల్లమ్మ దేవత చతుర్భుజి ఇపుడు. నల్లరాతిలో చెక్కిన నాలుగడుగుల ఎత్తైన కొత్తశిల్పం. గర్భగుడికి ముందర వుండాల్సిన అంతరాళం లేదు. గర్భాలయ ద్వారబంధంమీద కలశాలు, లలాటబింబంగా చాముండ శిల్పమున్నాయి. గుడిముందర పక్కన రాతిగాబులలో కల్లుతీర్థంగా భక్తులు స్వీకరిస్తుంటారు. దేవతకు నైవేద్యంగా కల్లు, సారా, కోళ్ళు, మేకలు సమర్పిస్తుంటారు భక్తులు.

గర్భగుడి ముందర చిన్నరాతిగోడపై మహిషాసురమర్దిని అడుగున్నర ఎత్తున్న శిల్పముంది. పూజారులు మాతంగి అని చెప్తుంటారు. అది ప్రతిమాలక్షణాల ప్రకారం నిజంకాదు.

**ఎల్లమ్మగుడిలో చిల్లమేశ్వరాలయం-శాసనం:**

గుడిలో ఒకమూల నైరుతిదిశలో చిన్నగూడువంటి గుడిలో శివలింగం, ఎదురుగా మంటపంలో నంది, కమఠం ఉన్నాయి. అదే చిల్లమేశ్వరాలయం అని గుడివెనక వున్న శాసనంవల్ల తెలుస్తున్నది. కళ్యాణీచాళుక్య చక్రవర్తి త్రిభువనమల్ల 6వ విక్రమాదిత్యుని కాలంలో, క్రీ.శ.1094 జనవరి 8న, మహామండలేశ్వరుడు ఆహవమల్ల పెర్మానడిగల్, కినవళన సవలక్కెయ మంత్రి అధికారి దండ నాయకుడు చిల్లమయ్యగళు రాజధాని శ్రీవర్ధనకోటలోని చిల్లేశ్వరదేవరకు పూజారికి ఆచంద్రార్కం చెల్లేట్లుగ ధారా పూర్వకంగా చేసిన దానాలు వివరించబడ్డాయి.

ఎల్లమ్మగుడి ప్రవేశద్వారం జైనబసది ద్వారబంధంమీద వుండే పద్మపత్రాలు, కలశాలు కనిపిస్తాయి. మరొక ప్రవేశద్వారం మీద ద్వారబంధానికి కుడివైపు కలశం, ఎడమవైపు శైవద్వారపాలకుడున్న చిత్ర పరిస్థితి కనిపిస్తుంది. కాని, రెండుద్వారాల లలాటబింబాలుగా గజలక్ష్ములే వున్నారు. గుడికి ప్రాకారం, ద్వారంపైన కొత్తగా అలంకరించిన గోడలు కట్టివున్నాయి. ఎల్లమ్మగుడి విమానం సోపానశైలిలో వుంది. పురావస్తుశాఖ కనిపించిన దేవాలయ అవశేషాలకు ఇపుడున్న గుడికి పోలికలు లేవు. ఒక్క రాష్ట్రకూటశైలి మంటప స్తంభాలే మిగిలివున్నాయి.

**ఎల్లమ్మగుడి ప్రాంగణం:**

గుడిమందర దడిలెక్క నిలబెట్టిన నాగశిలలు వేర్వేరు కాలాలకు, వేర్వేరు ప్రతిమలశైలులకు చెందినవి. వీటిలో నరనాగవీరులు, నాగవనితలు, మానసాదేవి శిల్పాలున్నాయి. వాటి మధ్యలో కాకతీయ తొలినాళ్ళ శైలిలో కాలభైరవుని శిల్పమొకటి అగుపిస్తున్నది. వాటివెనక ఈశాన్యంగా పాతకోనేరు కొత్త సిమెంటు



చిల్లమేశ్వర శాసనం



చిల్లమేశ్వర



బేతాళుని గుడి



హనుమదాలయం

మెట్లతో కనపిస్తున్నది.

నాగశిలలపక్కన నిలిపిన రాతి కని దీపస్తంభం లెక్కున్నది. దాని ముందర రాతిబండమీద చెక్కిన పాదాలు ఎల్లమ్మపాదాలని మొక్కుతున్నారు. ఒకప్పటి జైనబసది ఇపుడిట్లా గుర్తు పట్టరానంత మారిపోయింది.

**యోగశయనమూర్తి శిల్పం:**

గుడి వెనక చెరువు ఒడ్డున మెట్లపక్కన ఒక శిథిల మంటపం ఉంది. దానిని ఆనుకుని వున్న అడ్డంగా నిలిపిన రాతిపలకమీద చెక్కిన 'యోగశయన విష్ణుమూర్తి' శిల్పముంది. అనంతుని మీద శయనించిన విష్ణుమూర్తి నిజహస్తాలలో కుడిచేత యోగముద్రపట్టి, పడుకుని వున్నాడు. శ్రీదేవి అతని పాదసంవహన చేస్తున్నది. పై అంతస్తులో ముందర అష్టదిక్పాలకులు రెండువరుసల్లో, ఆ తర్వాత దశావతారాలు చెక్కివున్నాయి. వీటిలో మత్స్య, కూర్మ, వరాహ అవతరాలు, నరసింహ, వామన, పరశురామ, రామ, కృష్ణ, బుద్ధులవలె మానుషరూపంలో వుండడం విశేషం. కల్కి అశ్వం ప్రతినిధిగా చూపబడ్డాడు.

**హనుమదాలయం:**

అల్లాదుర్గంలోని బేతాళుని గుడి మంటపస్తంభాలమీద ఉన్న రెండు శాసనాలలో రెండు జైనబసదులు 1. బద్దిగ జినాలయం, 2. కీర్తివిలాస శాంతిజినాలయం ప్రస్తావించబడ్డాయి. ఎల్లమ్మగుడి, హనుమాండ్ల గుడి, బేతాళునిగుడి మూడుచోట్ల కూడా జైనబసదుల ఆనవాళ్ళు లభిస్తున్నాయి.

హనుమాన్ గుడి ద్వారానికి రెండువైపుల ఒక ఋషభనాథ, రెండు మహావీరుల ధ్యానాసనభంగిమ శిల్పాలున్నాయి. వాటితోపాటు చాళుక్యశైలి ఆదిత్యుడు, ఏనుగు రెయిలింగ్, కళ్యాణీచాళుక్యుల కాలానికి చెందిన దిక్పాలక సహిత త్రిపురసంహార మూర్తి శిల్పశకలం వున్నాయి. దేవాలయ ద్వారబంధంలో ఉత్తరాశివరకు కట్ చేసి పెట్టినట్లుంది. దానిమీద పద్మపత్రాలు, లలాటబింబంగా జినుని శిల్పం, ఆ పైన గజలక్ష్మి, ఏనుగులపైన రెండు వానరాలు, తోరణం పై అంతస్తులో విష్ణువు, ఆదిత్యుడు పరిచారకులతో అగుపిస్తున్నారు. పురావస్తుశాఖ అల్లాదుర్గం మోనోగ్రాఫ్ లో ఈ గజలక్ష్మీఫలకం తవ్వకాలలో దొరికినట్లు రాసున్నది. గజలక్ష్మి, కింద జినుని శిల్పం బైరాంపల్లి అంగడివీరన్న గుడి ద్వారబంధాన్ని పోలివుంది. గుడిలోపల మంటపంలో నందికందిగుడిలోని చిత్రకంఠస్తంభాలను పోలిన రాష్ట్రకూటశైలి స్తంభాలు రెండు, మరికొన్ని స్తంభాలు తాండవగణపతి, నరసింహస్వామి, అలసకన్యకలు, కీర్తిముఖాలు, ముత్యాలసరుల శిల్పాలతో కనిపిస్తున్నాయి.

గుడిలో వీరహనుమంతుని విగ్రహానికి కుడివైపు గూటిలో పాలరాతి సింహాసనం, మీద పాదాలు, వెనక గుండ్రని రాతిపలక మీద నాగరిలిపిలో మూడుపంక్తుల శాసనం వున్నాయి. సింహాసనం ముందుభాగాన అభిషేక జలాలు పోవడానికి సింహముఖప్రణాళి వుంది. ఇది జినుల పాదాల సింహాసనం. ఇంతకు మునుపు మరెక్కడా కనిపించని కొత్తశిల్పం. హనుమాన్ దేవాలయం ఒకప్పటి జినాలయమే. ఈ గుడి బద్దెగ లేదా కీర్తివిలాస శాంతి జినాలయాలలో ఒకటై వుంటుంది.

**వీరభద్రాలయం:**

వీరభద్రదేవాలయం నిర్మాణం శైవమఠభవనం అనిపిస్తున్నది. గుడిముందర మూడు చాళుక్యశైలి శైవద్వారపాలకులు కాళ, మహాకాళ విగ్రహాలున్నాయి. ఇవి పురావస్తు తవ్వకాలలో దొరికాయి. వీరభద్రాలయం గోడలమీద శిల్పాలు, ఫలకలు తావడం చేసివున్నాయి. లోపల గర్భాలయంలో అడుగెత్తున్న వీరభద్రుని శిల్పముంది. ఆ పక్కన మరొక వీరభద్రశిల్పముంది. గుడిబయట హాలులో దక్షిణంగోడగూటిలో శైవగురువు శిల్పముంది. నందులు చాళుక్యశైలివి.

**వేంకటేశ్వరుని గుడి:**

వేంకటేశ్వరుని గుడి ప్రవేశద్వారం మీద శైవద్వార పాలకులున్నారు. లోపలున్న శైవదేవాలయానికి సంబంధించిన ద్వారమది. వేంకటేశ్వరుని గుడిలో రాష్ట్రకూటశైలి మంటప స్తంభాలున్నాయి. అంతరాళం, గర్భగుడులున్నాయి. ఎత్తైన వేదిక మీద వేంకటేశ్వరుడు ప్రతిష్ఠించబడివున్నాడు.

ఆ గుడి పక్కన శివాలయముంది. శివాలయం ముందర రెండు రాష్ట్రకూటశైలి నాగ, నాగినిశిల్పాలున్నాయి. గుడిలో చాళుక్యశైలి వర్తులాకారపు పానవట్టం, శివలింగం, నంది వున్నాయి. లింగం వెనక అమ్మవారు, గణపతి, నాగశిల్పం వున్నాయి.

**చాముండ:**

అల్లాదుర్గంలో పార్వతమ్మ గుడికి వెళ్ళే దారిలో ఒక రాతివేదిక మీద మూడు శిల్పాలు కనిపిస్తాయి. వాటిలో మూడడుగుల ఎత్తున్న దేవత ద్విభుజి, కుడిచేతిలో వుండాల్సిన ఖడ్గం విరిగిపోయింది. ఎడమచేతిలో రక్తపాత్ర వుంది. మూలాధారాసనంలో కూర్చున్న



జినుడు | జినపాద సింహాసనం | రుషభ నాథుడు | త్రిపుర సంహారమూర్తి | సూర్యుడు

దేవత తలమీద పెద్దకిరీటం, చెవులకు పెద్దకుండలాలున్నాయి. ఈ దేవత చాముండ. పక్కన చామరిధారి జైనయక్షుని సగం విరిగిన శిల్పముంది. మరోపక్కన వీరునితో సింహయాళి వుంది.

**అల్లాదుర్గం శాసనాలు:**

ఇప్పటివరకు అల్లాదుర్గంలో లభించినవి 6 శాసనాలు, మెదక్ జిల్లా శాసనాలలో ఉన్నవి 5. హనుదాలయంలోని శాసనం పరిష్కరింపబడవలసివుంది.

తొలిశాసనం జినశాసనం. ఇది కళ్యాణీచాళుక్య చక్రవర్తి త్రైలోక్యమల్లునికాలంలో వేయబడినది. భైరవవీరగల్లు మంటప స్తంభం మీద ఉన్నదని మెదక్ జిల్లా శాసనసంపుటిలో పేర్కొనబడ్డది. స్తంభం చతురస్రపు దిమ్మెమీద 3వైపులున్న శాసనంలో త్రైలోక్య మల్లుని ప్రశస్తి, పంపపెర్మానడి, శ్రీవర్ధనపురం, బద్దిగ జినాలయ ప్రస్తావనలున్నాయి.

మలిశాసనం పాతకోట సమీపంలో భవనంవద్ద ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ శాసనకాలం క్రీ.శ.1072. భీమయ తలారి, ఆదిత్యరాజులు ప్రస్తావించబడ్డారు శాసనంలో.

మూడవ శాసనం బేతాళుని గుడిమంటప స్తంభంమీద చెక్కబడ్డది. క్రీ.శ. 1084 సెప్టెంబరు 11న, చాళుక్యచక్రవర్తి త్రిభువనమల్ల 6వ విక్రమాదిత్యునికాలంలో వేయబడిన ఈ శాసనం ఆహవమల్ల పెర్మానడిగల్ 'కీర్తివిలాస శాంతిజినాలయం'లోని రుషిసముదాయానికి కమలదేవసిద్ధాంతుని కాళ్ళుకడిగి ధారాపూర్వకంగా చంద్రు చెరువు ఒడ్డున 2మర్తురుల భూమినిచ్చినట్లు తెలుపుతున్నది.

నాల్గవ శాసనం ఎల్లమ్మ గుడివెనక రాతిగుండుమీద చెక్కివున్నది. 6వ త్రిభువనమల్ల 6వవిక్రమాదిత్యుడు కళ్యాణపురం నుంచి పాలిస్తున్నపుడు మహామండలేశ్వరుడు ఆహవమల్ల పెర్మానడి కేసవల సవాలక్కను పాలించే మంత్రి. మహాసంధివిగ్రహి దండనాయక చిల్లమయ్య శ్రీవర్ధనకోటలోని నెరీలకెరెలో నిర్మించిన చిల్లేశ్వరదేవునికి 25మర్తురుల భూమిని బయ్యనకుంట దక్షిణాన, ఊరికి పడుమట, ఉత్తరందిక్కు సామెకుంట దగ్గర 15మర్తురుల భూమిని, పడుమటి మామిడితోట దగ్గర 15మర్తురులు, చంద్రుపొద్దయ్య చెరువు దగ్గర 2మర్తురులు, 2మర్తురుల తోటను సలేశ్వర గుడికి దక్షిణాన, సగం ముద్రాపణ, ప్రాయశ్చిత్త దశవంధము, పశుపతినాయకుని ఇల్లు, విష్ణుగృహం, దుకాణాల మీద సొంటు అంగభోగానికి, ధూప, దీప, నైవేద్యాలకు ఇచ్చాడు. ఇది 18వ చాళుక్య విక్రమ సం.లో వేయబడిన శాసనం. శ్రీముఖ సం.పౌష్య బహుళ సప్తమి, ఉత్తరాయణ సంక్రాంతినాడు ఇవ్వబడింది. కేసవల సవాలక్కను పాలించే మంత్రి పంపపెర్మానడి పేరు కనిపించే శాసనాలు మెదక్ జిల్లా శాసనసంపుటిలో పలుమార్లు కనిపిస్తాయి. ఈ శాసనంవల్ల అల్లాదుర్గం పూర్వనామం శ్రీవర్ధనకోట అని తెలుస్తున్నది.

5వ శాసనం పాతకోట పరిసరాల్లోని ఒక మంటస్తంభం మీద చెక్కబడివుంది. సరిగా అగుపించని శాసనమిది. 11వ శతాబ్దపు కన్నడలిపిలో ఉంది. రాయరాచగురువు వసుంధరాచారి జిన మూలసంఘ తిలకాయమానమైన శ్రీనందిసంఘం, సరస్వతీగచ్ఛ, బలాత్కారగణ అగ్రగణ్యులు, త్రయోదశ... కీర్తిపద్మారాధకపట్టేశుడు, దయాద్రి దినార్కరుడు, ..విగమచార్యులు ప్రస్తావించబడ్డారు.

చరిత్రకు ఆనవాలుగా శ్రీవర్ధనకోటలోని పాతకోట నిలిచేవుంది. ఈ వూరినే శిలాంకోట, అల్లాదుర్గం అని పిలుస్తున్నారు. వెతికినకొద్దీ ఊరంతట ఏదో ఒక చారిత్రక ఆధారాలు లభిస్తూనేవుంటాయి. ఎన్నోగుడులు, బసదులు ఊరినిండా పరచుకొనివున్నాయి.

అల్లాదుర్గం యాత్రలో సహచరులైన మఠం వినోద్ కుమార్, సిరిపురం నరేందర్ లకు, అల్లాదుర్గం చరిత్ర రాయడానికి పుస్తకమిచ్చి ప్రోత్సహించిన బంగారు రామాచారిగారికి, నా పరిశీలనల గురించి ప్రోత్సాహకంగా నిలుస్తున్న చరిత్రకారుడు స్థపతి ఈమని శివనాగిరెడ్డి, ప్రతిమాలక్షణవేత్త సుపర్ణమహి, పురావస్తుశాఖ మాజీ డీడీఓ శ్రీరంగం రంగాచార్యగారికి ధన్యవాదాలు.

– శ్రీరామోజు హరగోపాల్, m : 99494 98698
e: akshara25@gmail.com



శాసనాలు | ఎక్కటి వీరగల్లు | తోరణం | చాముండి | వేంకటేశ్వరాలయం

# జానపద ఇంద్రజాల కళారూపాలు

జానపద కళారూపాల్లో ఇంద్రజాల కళారూపాలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఎందుకంటే ఇంద్రజాల కళారూపాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకర్షించటమే కాకుండా ఇతర కళారూపాల కంటే ప్రేక్షకునికి ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కలిగించి సంభ్రమాశ్చర్యంలో ముంచుతాయి. అందుకే ఇంద్రజాల కళారూపాలకు ఆదరణ ఎక్కువగా ఉంది. ఇంద్రజాలం అంటే "మాయ" అని, మంత్రౌషధాదుల చేత ఒక విధమైన పదార్థాన్ని మరొక విధంగా చూపే విద్య అని, నిఘంటువులు అర్థాలు చెపుతున్నాయి.

ఇంద్రజాలకుడు అంటే కనికట్టు వాడు, ఇంద్రజాలం చేయువాడు అనే అర్థాలు కన్పిస్తాయి. అట్లాగే కనికట్టు అనే పదానికి "కన్నులకు గట్టెడు కట్టు గంత" అని నిఘంటువులో అర్థం ఉంది. ఇవే కాకుండా గారడి అనే పదం కూడా ఇంద్రజాలం అనే అర్థాన్ని సూచిస్తుంది. ఇంద్రజాలం పదానికి అర్థాలు ఎలా ఉన్నప్పటికీ ఈ విద్యను ప్రదర్శించే కళాకారులను మాయ మంత్రగాళ్లు అని, మంత్ర తంత్రాలు చేస్తారని చేతబడి చేయుటలో నేర్పరులని జానపదులు ఇప్పటికీ విశ్వసిస్తారు.



ఇంద్రజాలికుల ప్రస్తావన ప్రాచీన గ్రంథాల్లో, పురాణాల్లో కూడా కనిపిస్తుంది. శ్రీహర్షుని రత్నావళి నాటకం, పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర, కొరవి గోపరాజు రచించిన సింహాసన ద్వాత్రింశిక, కాళిదాసు మేఘసందేశం, పింగళి సూరన కళాపూర్ణోదయం, కావ్యాలలో ఇంద్రజాలంశాల ప్రస్తావన కనిపిస్తుంది. ఇంద్రజాలం అనేది అరవై నాలుగు కళల్లో ఆసక్తికరమైన కళ. ఇది అందర్నీ అలరించే కళ. ఇందులో సైన్స్‌కు సంబంధించిన అంశాలు నిమిడీకృతమై ఉంటాయి. వీటిని ప్రదర్శన ద్వారా అవన్నీ మంత్ర తంత్ర విద్యలుగా నమ్మిస్తారు. ఇంద్రజాల కళారూపాల్లో సాధనశూరులు, విప్రవినోదులు, బీరన్నలు, కాటికాపరులు, కూచిపూడి గారడి వేషం, గారడి, మోడి, మహమ్మదీయులు మోళీ, యక్షగానం మొదలైన ఇంద్రజాల కళారూపాలు కనిపిస్తాయి. ఇందులో కేవలం ఒక కులాన్ని మాత్రమే ఆశ్రయించే ఇంద్రజాల కళారూపాలు మూడు ఉన్నాయి. ఒకటి సాధనాశూరులు, రెండు విప్రనోదాలు, మూడు బీరన్నలు. ఇందులో సాధనాశూరులు. పద్మశాలి కులానికి ఆశ్రిత కళారూపం. విప్రవినోదులు బ్రాహ్మణులకు ఆశ్రిత కళారూపం,

**సాధనాశూరులు:** పద్మశాలి వంశాన్ని రక్షించటం కోసం పద్మశాలీలలోని ఆడపు, గంజి, భీమనపల్లి, వంగరి, గంజి, అనే ఇంటి పేరు గలవారు ధైర్యంతో సాహసం చేసి కృష్ణ గంధర్వుడు అనే రాజును సంహరించటంతో పద్మశాలీల వారితోనే సాధనాశురులుగా కొలువబడ్డారు. వీరు కేవలం పద్మశాలి కులాన్ని మాత్రమే ఆశ్రయిస్తారు. వీరికి దాతృ కులం దగ్గర హక్కులు కలిగి ఉంటారు. సాధనాశురులు కళాకారులు ప్రదర్శించే ఇంద్రజాలాంశాల్లో ప్రత్యేకమైనవి 1) తలపై పొయ్యి పెట్టి పూరీలు కాల్చడం 2) చొప్పల పల్లకిలో ఊరేగించటం 3) గుడారంలో ఒక మనిషిని స్తంభానికి కట్టి ఉంచి మరొక స్తంభానికి మార్చటం 4) గుడారంలో దేవతా విగ్రహాలను సృష్టించటం 5) గుడారంలో వెళ్లిన మనిషి వికృత రూపంలో బయటికి రావటం 6) చిలుక కట్టటం అంటే ఏ ఆధారం లేకుండా గాలిలో చిలుకను నిలబెట్టడం 7) శరీరంపై రాళ్లను పగలగొట్టుట 8) కరెంటు బల్బులను నమలటం 9) అగ్నిలో కాల్చిన కాగితం మరియు దారాన్ని తిరిగి రప్పించటం మొదలైన ఇంద్రజాలాంశాలు ప్రదర్శించడంలో వీరి ప్రత్యేకత.

**విప్రవినోదులు:** విప్రులకు వినోదాన్ని అందించే వారే విప్రవినోదులు. వీరు బ్రాహ్మణులకు ఆశ్రితులు. ప్రదర్శనలో గుడారంలో అలమార ఉంచి. అందులో దేవతా విగ్రహాలను సృష్టించటం. ఒక మామిడి పిక్కను పాతిపెట్టి, కొద్ది సమయం తర్వాత అడుగుఎత్తు పెరిగిన మామిడి మొక్కను చూపిస్తారు. కప్పలను తేళ్లను చిలుకలను సృష్టించటం అంతేకాకుండా అరచేతిలో విభూతిని సృష్టించటం వీరి ప్రత్యేకత. కొందరు విప్రవినోదులు రోప్ ట్రిక్ అని ఇంద్రజాల విద్యను ప్రదర్శించేవారు. ఈ విద్యలో ఒకరు త్రాడును ఆకాశం పైకి ఎగరవేయగా, అది అలాగే నిలబడి పోతుంది. మరొక ప్రదర్శనకారుడు ఆత్రాడును పట్టుకొని పైకి ఎక్కి మాయమైపోతాడు. ఈ విద్యను ప్రముఖ లండన్ ఇంద్రజాలికుడు పాల్ డేనియల్ ప్రశంసించి భారతీయులు దీన్ని ప్రదర్శించటం లేదని అంతరించి పోయిందని పేర్కొన్నాడు.

**బీరన్నలు:** బీరన్నలు కురుమ జాతికి చెందినవారు. కానీ వీరు కురుమలకు పూజారులుగా వ్యవహరిస్తారు. కురుమలు, గొల్లలు బీరన్నలు పండుగ చేసే సందర్భంలో బీరన్నలు ఏడు రోజులు కథ చెపుతారు. ఇందులో భాగంగా ఐదవ రోజున ఇంద్రజాలాం శాలను ప్రదర్శిస్తారు 1) మొక్కజొన్నలు రుమాలులో వేసి వాటిని వేడి చేయించకుండానే పేలాలుగా మార్చటం 2) గొంతులో కత్తి దింపుకోవటం 3) పురిత్రాడును నిటారుగా మరియు అడ్డంగా నిలుపటం 4) సమాధి లోనికి వెళ్లి కొద్ది సమయం వరకు ఉండి తిరిగి బయటకు రావటం 5) చేతులకు కాళ్లకు బేడీలను విప్పుకోవటం 6) అగ్నిలో నడవటం, నోటిలో లింగాలను అప్పటికప్పుడు పుట్టించటం 7) ఖాళీ పాత్ర నుండి రూపాయి నాణాలను సృష్టించటం 8) గడ్డిలో నుండి రూపాయలు నోట్లను సృష్టించడం మొదలైన అంశాలను ముఖ్యంగా ప్రదర్శిస్తారు.

**కాటికాపరులు:** కాడులో పాపల మాదిరిగా పడుకుంటారు. కాబట్టి కాటి పాపలు అనే పేరు వచ్చిందంటారు. మరో కథనంలో కాటికి కాపర్లుగా ఉండటంతో కాటికాపర్లు అంటారని చెపుతారు. వీరి వేషధారణ భయాన్ని కలిగించేదిగా ఉంటుంది. భుజాన కావడి దానికి రెండు వైపులా జోలలు. ఒక చేతిలో బోనుగ మరొక చేతిలో ఎముక పట్టుకుంటారు. వీరి దగ్గర ఎప్పుడు రాగి శాసనం, శంఖం ఉంటుంది. కాటి పాపలు గ్రామంలో




తిరుగుతూ ఇంద్రజాల అంశాలను ప్రదర్శిస్తారు. 1) తెల్ల కాగితాన్ని చూపి రూపాయి నోట్లను సృష్టించటం 2) కప్పలు పాములు తేళ్లను సృష్టించటం 3) నోట్లో నుండి గోలీలను గవ్వలను తీయటం, నోటిలోకి మేకులు మ్రింగి బయటికి తీయటం వంటి విద్యల్ని ప్రదర్శిస్తారు.

**కూచిపూడి గారడి:** కూచిపూడి వారు వేసే వేషాలలో గారడి వేషం ఒకటి. వీరు అగ్నికి సంబంధించిన విద్యలు ప్రదర్శిస్తారు. 1) కొలిమిలో కాల్చిన గడ్డపారలను చేతిలో పట్టుకోవటం 2) కొలిమిలో కాల్చిన ఇనుప గుళ్లను పళ్లతో పట్టుకోవటం 3) తలపై పోయ్యి పెట్టి గారెలు వండటం మొదలైన అంశాలు ప్రదర్శిస్తారు.

**గారడి:** గారడి అనే పదానికి నిఘంటువులు చెప్పిన అర్థాన్ని బట్టి మాయ మంత్రం తెలిసినవాడు. పాములు పట్టేవాడు, విషమంత్రం తెలిసినవాడు, ఇంద్రజాల మని అర్థం చేసుకోవచ్చు. వీరు పూర్వకాలం నుండి నేటి వరకు గారడి విద్యలు ప్రదర్శిస్తున్నారు. వీరు 1) వేపాకులు తెంపి తేళ్లను తెప్పించటం 2) అరచేతిలో రూపాయలు సృష్టించటం 3) మామిడి పిక్కను పాతిపెట్టి మొక్కగా చేయటం 4) మనిషిని బుట్టలో పెట్టి మాయ చేయటం 5) వస్తువులను మాయం చేసి చూపించటం వీరి ప్రత్యేకత!

**మోడి:** వీరు ప్రదర్శించే ఇంద్ర జాలాంశాలకు ఒక ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ప్రదర్శనలో కళాకారులు రెండు పక్షాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు మంత్ర తంత్రాలు ప్రయోగించుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటారు. ప్రదర్శన ప్రారంభంలో 1) తెల్ల కాగితాన్ని రూపాయి నోటుగా మార్చటం 2) పొడి ఇనుమును కాపి తిరిగి కోడి ఇసుకనే తీయటం 3) తడి బట్టపై పేలాలు వేయించటం 4) మండే నిప్పును మింగటం 5) నాలుకను కోసినట్లు చూపించటం 6) ఎర్రగా కాలిన గుండును నోటితో త్రాకటం 7) ఇనుప కత్తిని మింగటం 8) కళ్లు పీక్కోవటం 9) మంత్రించిన కందులు ఒకరిపై చల్లగా అవి కందిరీగల్లాగ కుట్టటం వంటి ప్రత్యేకమైన ఇంద్రజాలాంశాలను ప్రదర్శిస్తారు.

**మహమ్మదీయుల మోళీ:** ఈ విద్యను మహమ్మదీయుల్లోని ఒక వర్గం వారు ప్రదర్శిస్తారు. వీరి ప్రదర్శించే మోడీ పాముల వారు ప్రదర్శించే మోడీకి భిన్నంగా ఉంటుంది. ప్రదర్శనలో 1) బుట్టలల్లో పాములను చూపించి తిరిగి మాయం చేయటం 2) ఖాళీ బుట్టలను చూపించి పాములను సృష్టించటం 3) ఒక కుర్రవాడి కాళ్ల మధ్యన ఖాళీ డబ్బా పెట్టి ఆ కుర్రవాడి పిర్ర మీద ఒక దెబ్బ కొట్టగా డబ్బాలోకి రూపాయలు కురిపించటం 4) చేతుల్లో పట్టుకొన్న రూపాయలను మాయం చేయటం 5) ఒకరి ఉంగరాన్ని మాయం చేసి మరొకరి చేతికి ప్రత్యక్షం చేయటం వీరు ప్రదర్శిస్తారు!

**ముగింపు:** ఇంద్రజాల కళారూపాలు ప్రదర్శించే కళాకారులు ప్రదర్శన సమయంలో నిష్టగా ఉంటారు. ప్రదర్శన రక్తి కట్టించడానికి వారి అనుభవంలో ఉన్న ప్రదర్శన నైపుణ్యాన్ని సందర్భాన్ని బట్టి ప్రయోగిస్తారు. ఈ కళాకారులకు వాక్చాతుర్యం ఎక్కువగా ఉంటుంది. ప్రదర్శనలో వాక్చాతుర్యంతోనే హస్తలాఘవం, కనుకట్టుకు సంబంధించిన అంశాలను ప్రదర్శించగలుగుతారు. ప్రదర్శనాద్యంతం ప్రేక్షకున్ని ఆకట్టుకునే లా హాస్యంతో కూడిన సంభాషణలు ప్రయోగిస్తారు. అంతేకాకుండా ప్రదర్శన సందర్భంలో వీరి బృందంలోని వ్యక్తి ఒకరు హాస్యగాని పాత్ర పోషిస్తూ, ప్రేక్షకులకు కలిగే సందేహాలను ప్రశ్నలను అడుగుతూ వాటిని నివృత్తి చేస్తూ ప్రదర్శించటం వీరి నైపుణ్యం. సున్నితమైనా హాస్యం సమాజంలోని సంఘటనలు, కుల ప్రస్తావన, నిత్య అవసరాల ప్రస్తావన మొదలైన అంశాలను ఇతివృత్తంగా చేసుకొని సంభాషణ కొనసాగిస్తారు అవసరమైతే ప్రదర్శనలో తిట్లు శాపనార్థాలు వంటివి ప్రయోగిస్తారు.

ఇంద్రజాలాంశాలను ప్రదర్శించే కళాకారులు కొన్ని ఇంద్రజాలాంశాలను ప్రేక్షకులతోనే చేయించటం, తద్వారా ప్రేక్షకుల మన్ననలు పొందటం వీరి నైపుణ్యంగా చెప్పవచ్చు. కళాకారుల నైపుణ్యం ఆయా ఇంద్రజాలాంశాలను ప్రదర్శించేటప్పుడు, వారు ఉపయోగించే వస్తువులు ప్రదర్శనలో నిర్మించే గుడారాల నిర్మాణంలోనే మర్మం దాగి ఉంటుంది. ఇది తరతరాలుగా వారికి సంక్రమించిన ప్రదర్శనా నైపుణ్యం. వారి ప్రదర్శనలోని రహస్యాన్ని చెప్పటం ఒక రకంగా వారి కళా మాయా జీవితాన్ని. వారి వృత్తి ధర్మాన్ని కోల్పోయిన వారవుతారు. అందుకే కళాకారులు ఇంద్రజాలాంశాలకు సంబంధించిన రహస్యాలను బయటి ప్రపంచానికి తెలియకుండా, వారు కులం కట్టుబాట్లు ఏర్పరుచు కున్నారు.

సంస్కృతిలో భాగమైన ఇంద్రజాల కళారూపాల పరిరక్షణ పోషణ నేటి ఆధునిక యుగంలో చాలా అవసరం. నేటి ఆధునిక మెజీషియన్స్‌కు ధీటుగా హంగు ఆర్భాటాలు లేకుండా, కేవలం తమకు అందుబాటులో ఉండే వస్తువులతోనే జానపదులను సంభ్రమాశ్చర్యంలో ముంచే నైపుణ్యం కలిగిన జానపద ఇంద్రజాల కళారూపాల ఆవశ్యకత చాలావరకు ఉంది.

**ఉపయుక్త గ్రంథాలు:**


1. కళా తెలంగాణం, మామిడి హరికృష్ణసం-భాషా సాంస్కృతిక శాఖ 2017
2 జానపద గిరిజన సాంస్కృతికాంశాలు డా. శ్రీమంతుల దామోదర్, సుమంత్ ప్రచురణలు 2017.
3. పద్మశాలి ఆశ్రిత కులాల సాహిత్యం -ఒక పరిశీలన డా. బాసని సురేష్, స్వప్న ప్రచురణలు 2011.
4. పటం కథలు-కథకులు, డా. గడ్డం వెంకన్న భగత్ ప్రచురణలు, 2011
5. తెలంగాణ కళాసౌరభాలు, డా.బాసని సురేష్, భాషా సాంస్కృతిక శాఖ, 2023
6. తెలుగు వారి జానపద కళారూపాలు, మిక్కిలినేని రాధాకృష్ణ, 1992.



– ఆమంచ లోకేష్
m: 6304006470
e: lokeshamacha@gmail.com

# ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు

## జూలై 12న 'పేపర్ బ్యాగ్ డే'

అణుయుద్ధాలు, కరోనా వైరస్‌ల కంటే ప్రమాదకరంగా చాప కింద నీరులా ప్రపంచాన్ని చుట్టేస్తోన్న మరో ప్రమాదకారి ప్లాస్టిక్. ప్రస్తుతం ప్రతీ రోజు భూమిపై పోగవుతున్న ప్లాస్టిక్‌ను కంట్రోల్ చేయకపోతే 2050 నాటికి సముద్రంలో ఉన్న చేపల బరువు కంటే ఎక్కువ ప్లాస్టిక్ చెత్త అక్కడ పోగు పడిపోతుందని అంతర్జాతీయ నివేదికలు తేల్చి చెబుతున్నాయి.



పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్లాస్టిక్‌ను నిషేధించేందుకు అందరూ ముందుకు వచ్చేలా.. ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగానే వాటిపై మరింత అవగాహన కల్పించడానికి.. ప్రపంచవ్యాప్తంగా జూలై 12న పేపర్ బ్యాగ్ డేగా నిర్వహిస్తుంది.



మనం వాడే పలుచని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు పర్యావరణానికి చాలా హానికరం. ఇవి నీరు, భూమి, వాయు కాలుష్యానికి దోహదకారిగా పనిచేస్తున్నాయి. ప్రతిరోజు ఇంట్లో వాడే చెత్త, చెదారం, తిని మిగిలిపోయిన పదార్థాలు ప్లాస్టిక్ సంచుల్లో మూటగట్టి పారవేయడం పరిపాటిగా మారింది. దీనివల్ల మురికి కాలువల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మూగజీవులు తమ ఆకలి తీర్చుకొనేందుకు మూటగట్టిన ప్లాస్టిక్ సంచులను తినడం వల్ల వాటి జీర్ణకోశం చెడిపోయి మరణిస్తున్నాయి. ఈ ప్లాస్టిక్ సంచులు భూమిలోనే స్థిరంగా ఉండటం వల్ల భూ కాలుష్యం పెరుగుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సెకన్‌కు 1,60,000 ప్లాస్టిక్ సంచులు వినియోగించబడుతున్నాయి. వీటివల్ల ప్రపంచానికే ముప్పు పొంచి ఉన్నది.

వీటికి బదులు కాగితపు సంచులు వినియోగించాలి. ఇవి చాలా తక్కువ వ్యవధిలో భూమిలో కలిసిపోతాయి. కాగితపు సంచులను రీసైకిలింగ్ ద్వారా పునర్వినియోగించవచ్చు. పేపర్ బ్యాగులు 1844లో ఇంగ్లాండులో తయారుచేయబడ్డాయి. 1852లో ఫ్రాన్సిస్ వొల్లె అనే ఉపాధ్యాయుడు, అతని సోదరుడు ఒక భారీ పేపర్‌బ్యాగ్ తయారీ యంత్రాన్ని కనుగొని 'యూనియన్ పేపర్ బ్యాగ్' పేరుతో కంపెనీని స్థాపించారు. ఇంగ్లాండ్‌లోని బర్మింగ్ హమ్, కింగ్స్ నార్టన్‌కు చెందిన మరొక పేపర్ తయారుదారు 1853లో చతురస్రాకారపు కాగితపు సంచులు తయారుచేసే ఉపకరణం కోసం పేటెంట్ పొందాడు. 1859లో విలియం గూడెల్, మార్గరెట్ ఈ నైట్ ఒక యంత్రాన్ని కనుగొని 1870లో 'ఈస్టర్న్ పేపర్ బ్యాగ్ కంపెనీ' స్థాపించారు. 1883లో చార్లెస్ స్టిల్‌వెల్ మరొక యంత్రాన్ని కనుగొని చతురస్రాకారం, ముడతలు గల కాగితపు సంచులను తయారుచేసి వాటిని మడతపెట్టడం, నిల్వ చేయడం సులభతరం చేశాడు.

పేపర్ బ్యాగులు కంపోస్ట్ చేసేందుకు పనికివస్తాయి. అవి ఏ మాత్రం హానికరం కావు. గతంలో వలె కాగితం అంటే అటవీ సంపద కలప, వెదురు కాకుండా వ్యర్థ పదార్థాలు చెరకు నుంచి పంచదార తీసిన తర్వాత మిగిలిన గుజ్జు పదార్థాల నుంచి, గడ్డి ద్వారా కాగితం తయారుచేస్తున్నారు. దీనివల్ల రైతులు గడ్డిని కాల్చకుండా నివారించి వాయుకాలుష్యాన్ని నిరోధించవచ్చు. 1999లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో మొట్టమొదటగా ప్లాస్టిక్ సంచులపై నిషేధం విధించారు. భారతదేశంలో ప్లాస్టిక్ సంచులవాడకంపై నిషేధం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. నగరాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాదారులు, వినియోగదారుల నిర్లక్ష్యం వల్ల కాగితపు సంచులు వాడటం లేదు. కాగితపు సంచులు ఉపయోగించాలని రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం నిర్వహించాలి. కాగితపు సంచుల దినోత్సవం సందర్భంగా ఉచితంగా పేపరు బ్యాగులు పంచుతూ వాటి ఉపయోగాలు తెలియజేస్తే ప్రజలు వాటి వాడకానికి అలవాటుపడుతారు.

– ఎసికె. శ్రీహరి
m : 9849930145
e : ackvs08@gmail.com

# సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఛైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎస్&పిసి సిబ్బంది, స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని మరియు తెలంగాణా గీతాన్ని ఆలపించారు. అంతకు ముందు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు డైరక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రకాశం స్టేడియం నుండి కొత్తగూడెం బస్ స్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరులైన తెలంగాణ వీరులకు ఎన్.బలరామ్ నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా ఎన్.బలరామ్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆరు దశాబ్దాల పాటు కొనసాగిన అలుపు లేని పోరాటంలో, తమ సర్వస్వం ధారపోసి, ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులు కూడా పాల్గొని, తమ వంతు బాధ్యత నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణీయులకు కూడా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ అనేక రాష్ట్రాల కన్నా ముందు నిలబడుతోంది. తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణిని కూడా జాతీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి కంపెనీగా నిలపడం కోసం రాష్ట్ర ప్రభుత్వ దిశానిర్దేశంలో అనేక కొత్త ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు.

ఈ శుభ సందర్భంగా సింగరేణి భవిష్యత్తు గురించి, అభివృద్ధి గురించి, ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి, బాధ్యతల గురించి తెలిపారు.

సింగరేణి సంస్థ ఆరు జిల్లాల్లో 12 ఏరియాల్లో, 39 గనుల్లో 41 వేల మంది కార్మికులతో ఏడాదికి సుమారు 700 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకి సరిపడ బొగ్గును అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్తును అందించటంలో సింగరేణి పాత్ర ఎంతో ఉంది.

మన రాష్ట్రానికే కాదు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న దాదాపు 20 పెద్ద విద్యుత్ సంస్థలకు సింగరేణి బొగ్గు అందిస్తుంది. అలానే మరో రెండు వేల చిన్న పరిశ్రమలకు కూడా బొగ్గు అందిస్తుంది. ఈ విధంగా సింగరేణి సంస్థ రాష్ట్ర సేవలో, దేశ సేవలో తరిస్తుంది. ఇది సింగరేణి సంస్థకు ఎంతో గర్వకారణ మన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ జి.వి. కిరణ్ కుమార్ – జిఎం (పర్సనల్), శ్రీ ఎల్.వి. సూర్యనారాయణ – వెల్ఫేర్ & సిఎస్ఆర్, డైరెక్టర్ (ఆపరేషన్స్), శ్రీ కే.వెంకటేశ్వర్లు – డైరెక్టర్(పా) & (పి&పి), కే.రాజ్ కుమార్ – గుర్తింపు సంఘం (ఏఐటియూసి) జనరల్ సెక్రటరీ, ఎస్.పితాంబర రావు – ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) వైస్ ప్రెసిడెంట్, పి.రాజీవ్ కుమార్ – సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఉత్తమ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంది, ఎస్&పిసి సిబ్బంది, సేవ సెక్రటరీలు, ఇతర అధికారులు, ఉద్యోగులు, కళాకారులు, కళాశాల మరియు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

**–చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్**

దీ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ప్రభుత్వ సంస్థ)

ప్రజా సంబంధాల విభాగం, హైదరాబాద్

# మట్టి మనుషులను మరువొద్దు!

మాది తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లా. 'డయల్ యువర్ విలేజ్' టూర్ లో భాగంగా అమెరికా నుండి వెళ్లి మా స్వంత గ్రామం సందర్శించడం జరిగింది. మా అమ్మా, నాన్నలు ఇద్దరు ఈ లోకంలో లేరు, ఊర్లో మా ఇల్లు కూడా కూలి పోయింది. మాతృభూమి మట్టిపై మమకారంతో ఉరికెళ్ళిన, మా ఊళ్ళో వాళ్ళను , మిత్రులను కలవాలనుకున్న మాట్లాడలనుకున్న. ఊర్లో కొంత మంది పిల్లలు, పెద్దలతో మాట్లాడిన. పిల్లలు నన్నెప్పుడు చూడలేదు, పరిచయం లేదు. మీరు ఎవ్వరు సార్ అని అడిగితే ఫలానా వారి పిల్లగాని అని చెప్పిన. ఏమో సార్ మాకు తెల్వదు అన్నరు. ఇంతటితో ఆపకుండా గ్రామంలోని ఇంకా పలువురి వ్యక్తుల గురించి అడిగితే వాళ్ళు గూడ తెల్వదు అని చెప్పింద్రు. నాకు ఆశ్చర్యం కలిగింది. ఊరిలో ఉండి ఆ ఊరి కొంత మంది వ్యక్తులు, కుటుంబాల గురించి తెల్వక పోతే ఎట్లా అనిపించింది. వ్యక్తుల గురించే కాకుండా గ్రామ చరిత్ర వాటి ప్రత్యేకతలు కూడా తెలుసుకోవాలి. సదువులో మాత్రం ఎవరెవరిగురించో చరిత్రలో చదువుతం కానీ ఉర్లో ఉండి, ఉరి వ్యక్తుల గురించి తెలియదంటే బాధేసింది. మన గ్రామ చరిత్ర తెల్వకపోతే మన మండలం, మన జిల్లా చరిత్ర ఎట్లా తెల్సుకుంటాం. ఇక మరి చరిత్ర తెలియని వారు చరిత్ర సృష్టించలేరు.



ఊర్లలో కొంత మంది ఆర్థికంగా ఉన్నవారు వారి కుటుంబ సభ్యుల పేరుపైన పాఠశాల, బస్సు స్టాండ్, లైబ్రరీ లాంటి వికట్టించింద్రు. కట్టడాలకు కుటుంబ సభ్యుల పేర్లు పెట్టి తమ వంతు ప్రజలకు సౌకర్యాలు కల్పించి సమాజ సేవ చేసారు. ఈ రకంగా అలాంటి వారి ఊరి వ్యక్తుల గురించి, కుటుంబాల గురించి ఆ ఊరి ప్రజలకు మరియు భావి తరాలకు కొంత వరకు గుర్తుంది. ఇంకొంత మందికి గ్రామాశివారున చనిపోయిన తరువాత కనిపించే బిందానమో లేదా శిలా పలకమో! ఇది కూడా లేనివాళ్లు మట్టిలో మరిచిపోయియినట్టే!

ఇలా ఊర్లో ఉన్న మనుషులకు ఆ ఊరి సాధారణ వ్యక్తులు, కుటుంబాలు గురించి తెల్వకుంటే ఎట్లా అని నా మనసు కలిచివేసింది. ఆ మనుషుల గురించే తెల్వనప్పుడు ఇక వారి వ్యక్తిత్వం, గొప్పదనం, వారు గ్రామానికి చేసిన మంచి చెడుల చరిత్ర ఈ తరం వారికి ఎలా తెలుస్తుంది? మరి గ్రామానికి సంబందించిన చరిత్ర ఎలా సేకరిస్తాం, చరిత్ర ఎలా సంరక్షిస్తం, ఇతరులకు వివరిస్తాం?

**స్థానిక చరిత్ర లేదు:**

ప్రతి గ్రామానికి ఒక ప్రాముఖ్యత మరియు పూర్వ చరిత్రలు ఉంటాయి, ముఖ్యంగా ఆ గ్రామ జీవన శైలిలో ఆ ఊరికి చెందిన వ్యక్తులు కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రతి ఊరిలో ఎదో ఒక చెట్టు, పుట్ట, గుట్ట, పంట, గుడి, బడి, చెరువు, కుంట, వాగు, వంక, నాయకుడు, సాధారణ వ్యక్తి, కుటుంబం, ఆచారాలు, సంస్కృతికి ప్రత్యేక విశిష్టతను చాటుకుంటాయి. మన గ్రామంలో ఎనకటికి సమగ్ర పాలనా వ్యవస్థలు సరిగ్గా లేనప్పుడు ఊరి పెద్దలు మరియు ప్రజలు గ్రామ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించేవారు. గ్రామ ప్రజల జీవన శైలిలోఊరి పెద్దల ప్రభావం ఉండేది. ఆనాడు ప్రజలు భూమిపై ఆధారపడి జీవించిన మట్టి మనుషులు. ముఖ్యంగా ఆడోళ్ళు కూడా మగవారికి అన్ని రకాల సహాయంగా ఉండేవాళ్ళు. ఊరి పెద్దలు మంచి చెడు చూసేవాళ్ళు. మన ఊళ్లకు ఎన్నో ఏళ్ళ చరిత్ర ఉంది కాబట్టి ఈ ఊరి ప్రజల ప్రత్యేకతలు, విశిష్టతలు కూడా చారిత్రాత్మకం. చరిత్ర లేనిదే సంస్కృతి లేదు. మన స్థానిక చరిత్ర మూలాలను మరిచి పోకుండా మరింత శ్రద్ధ చూపాలి, పటిష్టం చేసుకోవాలి. గ్రామంలోని మట్టి మనుషులే చరిత్రకు మణులు మాణిక్యాలు. భారత దేశం చూడాలంటె పట్టణాలకన్నా ముందు పల్లెలు చూడాల్సినంత చరిత్ర మన గ్రామాలకుంది.

వ్యక్తుకులే కాకుండా అలాగే గ్రామంలోని ఆలయాలు, వాటి నిత్య నైవేద్యానికి మాన్యాలు, ఆచారాలు, వ్యవసాయ విధానాలు, గ్రామా ఆర్థిక, పరిపాలక సంస్కరణలు, గ్రామం గురించిన గాథలు, విశ్వాసాలు, గ్రామం పుట్టుక గురించి అభూతకల్పనలు, గ్రామ సరిహద్దు వివరాలు చరిత్రకు సంబంధిచినవే. గ్రామంలోని భూములు, పంటలు, పన్నులు, చేనేత వంటి ఆనాటి ఉత్పత్తులు, వృక్షసంపద, జలవనరులు, ఖనిజాలు, సామాజిక సంబంధాలు, వృత్తి కులాలకు మాన్యాలు వంటి వివరాలు ఆధునిక యుగం తెలుసుకోవాలి.

మనం పాఠ్యంశాలలో 'చరిత్ర' గురించి చదువుతాం, చరిత్రలో భాగంగా ఆనాటి రాజులు, వారి పాలన, వైభోగాలు, జీవన విధానం, మానవ అభివృద్ధి, రాష్ట్రాలు, దేశాలు, విదేశాలు మరియు గొప్ప వ్యక్తుల గురించి చదువుతం. కానీ మన ఊరి గురించి కానీ, ఆ ఊరి వ్యక్తుల గురించి చరిత్రలో ఎక్కడ చదువం. మన వాళ్లకు ఆ గుణ గణాలు లెవా? గుర్తించలేదా? మన గ్రామా వ్యక్తులు రాష్ట్ర స్థాయి లేక దేశ స్థాయి గొప్ప వ్యక్తులు కాకపోవచ్చు కానీ ఆ ఊరికి ఒక గొప్ప వ్యక్తులు కావచ్చు, వారి ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉండొచ్చు, వారి దయ గుణాలు, సేవా భావాలూ, పరిపాలన సంస్కరణలు మంచి చెడు ఏదైనా ఉండొచ్చు. మనం ఈ ఊరిని పాలించిన వాళ్ళు ఎవరని అడిగితే ఇద్దరు ముగ్గురు పేర్లకంటే ఎక్కువచెప్పరు,

మిగతా వారి గురించి అసలే తెలువదు, కొంతమందికి ఆ ఊరి ప్రత్యేకత కూడా తెల్వకపోవచ్చు. నాకు మన బాధ్యతలలో ఎక్కడో ఖాళీ ఉందని కొట్టొస్తుంది. కావున మన ఊరి చరిత్ర, మన మనుషుల గురించి మన పిల్లకు చెప్పాలనేదే నా అభిప్రాయం.

మన ఊరి మట్టి మనుషుల చరిత్ర ఎట్ల రాస్తాం, ఎవరు రాస్తారు, ఎక్కడ రాస్తరు అనేవి పెద్ద ప్రశ్నలే. ఊరికి సంబంధించి వ్యవస్థీకృత చరిత్ర వ్రాయడం అంత సులువు కాకపోయినా వ్రాయించే ప్రయత్నం చెయ్యొచ్చు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి గురించి వ్రాయకున్నా కొంత మంది చరిత్ర రాయాలి, ఇతరులకు చెప్పాలి. అది అవసరం అనిపిస్తుంది. మన చరిత్ర ఇప్పుడు రాసుకోపోతే తరువాత వక్రీకరించే ప్రమాదం వుంది. మన చరిత్రను మనం సరైన దృక్పథంతో రాసుకోని, కాపాడుకొని చదుకోవాల్సిన అవసరం ఉంది.

మనకు జీవిత అనుభవాలు, చదువుకున్న చరిత్ర ఎంత తెలిసినా మన అమ్మమ, తాత లేదా ఇంకొకరు యెనకటి చరిత్ర (ఎక్కడ వ్రాయనివి), పాతకాలం విషయాలు చెబుతుంటారు, మధుర స్మృతులను నెమరు వేస్తుంటారు. మనకు ముఖ్యంగా మన కుటుంబం గురించి లేదా గ్రామానికి సంబంధించి విషయాలు, వాటి విశేషాలు, వారు చేసిన పనులగురించి చెప్పి మనకు చరిత్ర నేర్పుతుంటారు. మన అమ్మమ్మ, తాత కొంతవరకే చెబుతారు, అందరు అందరి గురించి చెప్పక పోవచ్చు. ఇవన్నీ ఎక్కడ రాసి ఉండవు. ఈ రకంగా చరిత్ర ఒకతరం నుంచి ఇంకో తరానికి బదిలీ అవుతుంది. అదే చరిత్ర మనం మన పిల్లలకు లేక మన భావి తరాలకు చెప్పకుంటే చరిత్ర తుడుసుకుపోతుంది. మనం మన మట్టి మనుషులను మరిచిపోతాం.

**స్థానిక చరిత్ర నమోదు:**

బ్రిటిషు వాళ్ళు గ్రామ చరిత్రలు రాసినట్టు చెప్పినా మనకు ఎక్కడ కనపడవు. మన గ్రామ చరిత్రలు నమోదు చేసేముందు, ఈ రంగంలో స్వతంత్ర సామాజిక శాస్త్రవేత్తల అధ్యాయాలను, పరిశోధనలు, విశ్లేషణలు చేసినవాళ్లను ఈ రకమైన చరిత్ర నమోదు చేసిన వాళ్ళను సంప్రదించి వారి అనుమభావాలను తెలుసుకొని వారి ఆచరణలు పాటించి చరిత్ర రాస్తే భావి తరాలకు పటిష్టమైన చరిత్రను అందించిన వాళ్లమవుతాం.

మరి మనం ఎక్కడ రాయని స్థానిక గ్రామా చరిత్ర ఎట్లా రాస్తాం, ఎలా కాపాడుకుంటాం? ఎక్కడ మొదలు పెడదాం, ఎట్లా కొనసాగిస్తాం అనేవి ముందున్న సవాళ్లు. గ్రామా స్థానికుల చరిత్ర పలు రకాలుగా నమోదు చెయ్యొచ్చు. మొదటిది ఎవరికీ తెలిసింది వాళ్ళు చెప్పేది, వాళ్ళ కుటుంబ సభ్యులు చెప్పింది రాసి పెట్టడం (Unorganized). రెండోది వ్యవస్థీకృత (Organized) వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామానికి సంబదించిన చరిత్ర నమోదు చేయుట.

మన పూర్వీకులకు చదువు అంత రాకపోవొచ్చు, చరిత్రకు సంబదించిన సాక్షాలు అంత దొరకవు. కావున చరిత్రను సంరక్షించాలంటే మొదట చేయాల్సిన పని ఆ కుంటుంబానికి చెందిన వ్యక్తులు, పెద్దలు, పాత తరం వారు మౌఖికంగా చెప్పే చరిత్ర (Oral history) విషయాలను తప్పక నమోదు చేయాలి. ఒక వ్యక్తి తెలిసిన విషయాలు అతని జ్ఞాపక శక్తితో ముడి పడి ఉంటాయి. ఎదో రకంగా పెద్ద వయస్సు ఉన్న వారినుంచి వ్యక్తుల మరియు చరిత్ర అధికారంగా లేదా అనధికారంగా ఇంటర్వ్యూ రూపంలో బందించి చరిత్ర సంబంధించిన విషయాలు నమోదు చేసుకోవాలి.

ఈ సారి తెలంగాణ సందర్శించినప్పుడు మిత్రుడి అభ్యర్థన మేరకు వారి వూరికి వెళ్ళి వాళ్ళ గ్రామ సర్పంచును కలిసిన. ఒక గొప్ప భావాలూ ఉన్న వ్యక్తిని కలిసిన భావన కలిగింది. విల్లెజి డెవలప్మెంట్ డైలాగ్‌లో భాగంగా ఆ సర్పంచుతో చాలా విషయాలపై చర్చ జరిగింది. ఆ ఊరి చరిత్రలో భాగంగా ఆ గ్రామా పంచాయితీ ఏర్పడ్డ తరువాత ఆ గ్రామా సర్పంచులు, ఉప సర్పంచుల ఫోటోల తో పాటు వారిగురించి క్లుప్తంగా వ్రాసి పెట్టె ఆలోచన ఉందని చెప్పిండు. వీటిని గ్రామా పంచాయితీ ఆఫీస్లో పెడ్తా అన్నడు. నాకు అద్భుతమైన ఆలోచన అనిపించింది. ఇంకా ఒక ఉత్తరప్రదేశ్ సర్పంచ్‌తో మాట్లాడితే ఆ చిన్న ఊర్లో ఒక మ్యూజియం లాగా ఏర్పాటు చేసి ఆ ఊరికి సంబంధించిన పాత వస్తువులు పూర్వపు వ్యక్తుల ఫోటోలు పెట్టించినట్టు చెప్పిండు.

ఈ రకంగా గ్రామాలలో గ్రామా పంచాయితీ ఆఫీసులోనో, మ్యూజియంలోనో, గ్రంధాలయంలోనో ఎక్కడో ఆ ఊరి వ్యక్తుల గురించి ఇతరవాటిపై సంక్షిప్తగా రాసి పెడితే, దీనివల్ల ఎంతో కొంత గ్రామస్తులకు ఆ ఊరి వ్యక్తుల గురించి, గ్రామ చరిత్ర తెలిసే అవకాశం ఉంటది. గ్రామ పాఠశాలలో వారానికి ఒకసారి తప్పనిసరిగా 'గ్రామ చరిత్ర'ను సబ్జెక్టుగా ఊరి గురించి చెపితే బాగుంటది. హైస్కూల్ వరకు వివిధ సంవత్సరాలలో సాంఘీక శాస్త్రంలో తప్పని సరిగా గ్రామ, మండల చరిత్ర పాఠాలు చేర్చాలి. ప్రతి జిల్లా చరిత్ర ప్రత్యేకంగా ముద్రించి ఉపవాచకంగా (సప్లిమెంటరీ) ఉంచినా బాగుంటది. గ్రామంలోని ప్రతి వ్యక్తి మరణించిన తరువాత వారి కుటుంబ సభ్యులు వెంబడే ఆ వ్యక్తిపై ఒక పేజీ అతనిపై పుట్టు పూర్వోత్తరాలు, వ్యక్తిత్వం, సమాజానికి చేసిన పనుల గురించి వ్రాస్తే బాగుంటది.

ఇంకో పక్క ప్రభుత్వం కూడా స్థానికి చరిత్ర పై దృష్టి పెట్టి గ్రామానికి ఒక 'గ్రామా చారిత్రాత్మక సమాజం' ('Village Historical Society') పెడితే బాగుంటది. వీళ్లు గ్రామానికి సంబంధించి చారిత్రాత్మక విషయాలు విశ్లేషించి సేకరించడం, సంరక్షించడం, పరిశోదించి మరియు వివరచడం. ఇలా ఒక వ్యవస్థీకరణ ద్వారా చరిత్ర సేకరిస్తే, మన చరిత్ర, వారసత్వాన్ని ఒక తరం నుంచి ఒక తరానికి ఇవ్వగలుగుతాం.

మేము స్థానిక చరిత్ర నమోదు చేయాలని ఒక ప్రాజెక్ట్ రూప కల్పన చేస్తున్నం, మీకు ఆసక్తి ఉంటే మీరు భాగస్వాములై సూచనలు మరియు సలహాలు చేయండి, ఈ ఇమెయిల్ కు రాయండి.

- vcharithra@gmail.com




# సేంద్రియానికి మద్దతు భావితరాలకు భవిష్యత్తు

ఈ మధ్యకాలంలో సేంద్రియ సాగు, ప్రకృతి వ్యవసాయం, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ అనే మాటలు వింటున్నాం. నిజానికి ఇవి ఇప్పటి తరానికి కొత్త మాటలు కావచ్చు. కానీ ఇవన్నీ మన పాత తరానికి సుపరిచితాలే. మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, ఎలాంటి రసాయన ఎరువులు, జన్యు మార్పిడి విత్తనాలు వాడకుండా, సహజ వనరుల నుండి పోషకాలను, సేంద్రియ ఎరువులను ఉపయోగించి పంటలు సాగు చేయడాన్ని సేంద్రీయ వ్యవసాయం అంటారు.

పురుగులు, తెగుళ్ల తట్టుకొనే మంచి విత్తనాన్ని ఎన్నుకొని, దుక్కి లోతుగా దున్ని, సరైన సమయంలో విత్తనాన్ని నాట వలసి ఉంటుంది. ఎటువంటి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా వృక్ష సంబంధిత వ్యర్థాలు, కషాయాలు వాటం ఈ సాగు ముఖ్యఉద్దేశ్యం.

అతి ఖరీదైన రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకపోవడం వలన సాగు ఖర్చు చాలా తగ్గుతుంది. వాతావరణం, నేల, భూగర్భ జలాలు కాలుష్యం నుంచి కాపాడబడతాయి. అందరికీ ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన ఆహారం అందించబడుతుంది. ఆహార ధాన్యాలు, పప్పు దినుసులు, నూనె, కూరగాయలు, పండ్లు మొదలైనవి సేంద్రియ సాగు చేస్తున్న రైతులు తమ ఉత్పత్తులకు సేంద్రియ ధ్రువీకరణ పొందవలసి ఉంటుంది. సేంద్రియ ధృవీకరణ సంస్థ రైతు పొలాలను, తోటలను దర్శించి, అక్కడ సాగును పరిశీలించి, సేంద్రియ ఉత్పత్తులను జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తనిఖీ చేసి ధ్రువీకరణ చేస్తుంది.

ఈ ధ్రువీకరణ పొందగోరు రైతులు ఎటువంటి రసాయనక ఎరువులు, పురుగు మందులు వాడకుండా, సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసి ఉత్పత్తి చేయవలసి ఉంటుంది. చీడపీడల నివారణకు జీవ నియంత్రణ పద్ధతులు, వృక్ష సంబంధిత కషాయాలు, గోఆధారిత పోషకాలు వాడవలసి ఉంటుంది. ఈ ధ్రువీకరణ వలన వినియోగదారులకు వారు కొనుగోలు చేసే వస్తువులపై నమ్మకం బరోసా ఏర్పడతాయి. మార్కెట్లో అవకవకలు నియంత్రణలనో ఉంటాయి.

అందరికీ ఆరోగ్యం అనే ఆశయంతో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్ఫూర్తితో, గౌరవ వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు ఖమ్మం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా సేంద్రియ రైతు బజార్ (హెల్త్ మార్కెట్) ను ఏర్పాటు చేయడం జరిగింది. ఖమ్మం జిల్లా గత కలెక్టర్ శ్రీ ముజామ్మిల్ ఖాన్, ఐఏఎస్‌గారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల సహకారంతో ఉద్యానన శాఖ ఏర్పాటు చేసిన ఈ సేంద్రియ రైతు బజార్‌లో ఎటువంటి రసాయనాలు పురుగు మందులు వాడకుండా, సహజ వనరుల నుండి పోషకాలను ఉపయోగించి పంటలు సాగు చేసి ఉత్పత్తి చేసిన ఆహార ధాన్యాలు, పప్పు దినుసులు, నూనెలు, పండ్లు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచారు. సేంద్రియ రైతు బజార్ ఏర్పాటుతో జిల్లాలో సేంద్రి విధానాలతో సాగు చేసే రైతులకు కొత్త–ఉత్సాహం వచ్చింది. వ్యవసాయ ఉద్యాన సొసైటీ సలహాదారు శ్రీ నల్లమల వెంకటేశ్వరరావు సేంద్రియ రైతు బజార్ ఏర్పాటు చేయడానికి అటు అధికారులు ఇటు రైతు సోదరులకు వెన్నుదన్నుగా నిలిచారు.

ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ భాష, ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు ఈ రైతు బజార్‌లో సేంద్రియ విధానాలతో సాగు చేసిన పంటలతో పాటు ఇతర సేంద్రియ ఉత్పత్తులు, గానుగ నూనెలు, కారం, పసుపు, పాలు కూడా విక్రయించడానికి ఉంచినారు.

ప్లాస్టిక్ రహితంగా ఈ సేంద్రియ రైతు బజార్ ఉండాలని ప్రస్తుత జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ గారి ఆశయం మేరకు ప్లాస్టిక్ బదులుగా జూట్ బ్యాగులు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్యల కొరకు స్టాల్‌లు కేటాయించబడినది.

ఖమ్మం పట్టణ ప్రజలు ఉపయోగించుకుంటున్న ఈ సదవకాశం త్వరలో రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు, నగరాలకు కలగాలని ఆశిద్దాం.

–సముద్రాల విజయ్ కుమార్
m : 8374449922

# కేరళ రైతు శాస్త్రవేత్త అద్భుత ఆవిష్కారం 'విత్తన బిళ్లలు'

కేరళలోని వయనాడ్ జిల్లా అంబలవాయల్‌కు చెందిన అజి థామస్ (AjiThomas) కూరగాయలు, అరటి, రబ్బరుతో పాటు వరిని పండిస్తారు. రైతులు తగిన ఆదాయం లేక వరి సాగు మానుకుంటున్నారు. ఈ పూర్వరంగంలో బయో స్లర్రీతో వరి విత్తనాల 'పెల్లెటైజేషన్' (pelleting technique) పద్ధతిని ఆయన అభివృద్ధి చేశారు. విత్తనం చుట్టూ మట్టిని లేపనం చేస్తే వాటిని విత్తన గుళికలు అనొచ్చు. ఇది అలా కాదు. నాలుగు పలకలుగా ఉండే పేడ తదితర పోషకాలతో కూడిన బిళ్లలో వరి విత్తనం పెంచి, నాట్లేస్తారు. కాబట్టి 'విత్తన బిళ్లలు' అంటారు.

కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు దీనిపై అధ్యయనం చేసి బయో స్లర్రీలోని సూక్ష్మజీవులు పొలం మట్టిలోని పోషకాలను విచ్ఛిన్నం చేసి వరి మొక్కలకు అందించటంతో రెట్టింపు దిగుబడి వస్తున్నదని వారు తెలిపారు. ఈ పద్ధతిలో హెక్టారుకు 5.5-6 టన్నుల ధాన్యం దిగుబడి వస్తోందని, వయనాడ్ ప్రాంతంలో సాధారణ పద్ధతిలో వచ్చే ధాన్యం దిగుబడితో పోల్చితే రెట్టింపని థామస్ తెలిపారు. కూలీల ఖర్చు 25 శాతానికి తగ్గింది. ప్రతి కుదురుకు 50-60 పిలకలు వస్తున్నాయి. కంకి పొడవు పెరిగింది. ఎకరానికి వరి విత్తనాల అవసరం 30-50 కిలోల నుంచి 2.5-5 కిలోలకు తగ్గింది. పంట 15-20 రోజులు ముందే కోతకు వస్తోందని అజి థామస్ తెలిపారు.



### విత్తన బిళ్లల తయారీ ఖర్చు ఎంత?

హెక్టారుకు సరిపడా వరి విత్తన బిళ్లల తయారీకి 12-14 కిలోల బయో-స్లర్రీ అవసరం. దీనికి హెక్టారుకు రూ. 20 వేల వరకు ఖర్చవుతుందని అంచనా. ఇది సాధారణ రసాయనిక సాగు పద్ధతిలో ఎరువులు, ఇతర ఉత్పాదకాల సగటు ఖర్చు కంటే రెట్టింపు. అయినప్పటికీ, కూలీల అవసరం/ఖర్చు, విత్తనాల ఖర్చు తగ్గి ధాన్యం దిగుబడి రెట్టింపు కావటంతో ఈ పద్ధతిలో వరి సాగు లాభదాయకంగా మారిందని థామస్ వివరించారు.


### ప్రభుత్వ ప్రోత్సాహం

కేరళ ప్రభుత్వానికి చెందిన వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఈ పద్ధతిని ప్రోత్సహిస్తోంది. దీంతో, ఈ పద్ధతి కేరళలో రైతుల ఆదరణ పొందుతోంది. ఇతర రాష్ట్రాల్లో కూడా రైతులు ఈ పద్ధతిని అనుసరిస్తున్నారని అజి థామస్ చెబుతున్నారు.

### 'విత్తన బిళ్ల' అంటే? తయారీ ఎలా?

వరి విత్తనాలను ట్రేలలోని చిన్న చిన్న చతురస్రాకారపు గదుల్లో బయో స్లర్రీని నింపి, అందులో వరి విత్తనం పెట్టి, మొలకెత్తిస్తారు. ఆ తర్వాత పొలంలో నాట్లు వేసే పద్ధతి ఇది. ఆవుపేడ, పులియబెట్టిన ఆకుల ద్రావణం, పంచగవ్య, ద్రవ జీవామృతంతో పాటు సూడోమోనాస్, అజోస్పిరిల్లమ్ వంటి జీవన ఎరువులు కలిపి బయో-స్లర్రీ మిశ్రమాన్ని తయారు చేస్తారు. బల్ల మీద ఉంచిన స్టెయిన్‌లెస్ స్టీల్ ట్రేలో లేదా సాధారణ బోలు రబ్బరు మ్యాట్‌లో 1-1.5 అంగుళాల లోతు/పొడవు/వెడల్పుతో నలుచదరంగా ఉండే గుంతల్లో బయో స్లర్రీని పోసి, అందులో వరి విత్తనాలను గుచ్చుతారు. ఒక రోజులో ఆ స్లర్రీ గట్టిపడి విత్తన బిళ్లలు తయారవుతాయి. ఆ తర్వాత ట్రే నుంచి విత్తనంతో కూడిన ఆ బిళ్లలను బయటకు తీసి 12 గంటలు ఎండబెడతారు. ఆ తర్వాత వాటిపై నీరు చిలకరిస్తారు. 3 రోజుల్లో వరి మొలకలు బయటకు వచ్చి, తగినంత ఎత్తు పెరిగిన తర్వాత, ఆ బిళ్లతో కూడిన వరి నారును దమ్ము చేసిన పొలాల్లో మనుషులతో వరుసలుగా నాటుతారు. వరుసల మధ్య 25 సెం.మీ. (పది అంగుళాలు) దూరం పెడుతున్నారు. ఎకరానికి ఇట్లాంటి వరి నారు బిళ్లలు 64 వేలు అవసరమవుతాయి. ఇదే ప్యాడీ సీడ్ పెల్లెటైజేషన్ పద్ధతి.

- దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com




# పూటకూళ్ళవ్వ

(గత సంచిక తరువాయి)

(**జరిగిన కథ:** *ఎక్స్‌కర్షన్ కోసం వచ్చిన స్కూల్ పిల్లలంతా విడిదిలో అవ్వ చెప్పినా వినకుండా అశుభ్రం చేస్తుంటే... వారికి స్వచ్ఛత గురించి అవగాహన కలిగించటానికి హోమ్ థియేటర్ ఓపెన్ చేయాలనుకుంటుంది అవ్వ.*)

"పిల్లలూ.. ఈ రోజు మీరు టిఫిన్ తిన్నాక.. బయటకు వెళ్లక ముందు మీకు మంచి సినిమాలు చూపించనా" పిల్లల వైపు చూస్తూ అడిగింది అవ్వ.

పిల్లలు సంతోషంగా "చూస్తామని".. తలలూపారు.

"పూటకూళ్ళవ్వ విడిది"లో ఒక పక్కన హోమ్ థియేటర్ ఉన్న సంగతి ఎవరికీ తెలియదు. దానికే ఆకర్షితులవుతారని ఎవరికీ ముందుగా చెప్పదు. అవసరమైనప్పుడు ఇలా డైరెక్ట్‌గా ఓపెన్ చేస్తుంది.

టిఫిన్లు అయ్యాక థియేటర్‌కి తీసుకెళ్ళి మొదట పిల్లలు ఓపిగ్గా కూర్చోవాలని రెండు కార్టూన్ సినిమాలు మూడు నిమిషముల నిడివి ఉన్నవి చూపించింది. ఆ తరువాత ప్రభుత్వం ఇటీవల స్వచ్ఛభారత్ అంశంపై నిర్వహించిన పోటీ కోసం తీసిన సందేశాత్మక చిత్రం ప్రారంభించింది. సినిమా పేరు "సూర్యకాంతం". పేరు గమ్మత్తుగా ఉండటంతో పిల్లలు ఆ సినిమా చూడటంలో లీనమయ్యారు. ఆ సినిమా ఈ కింది విధంగా ఉంది.

"సూర్యకాంతం"

ఆ కాలనీలో సూర్యకాంతం నోటికి దడుచుకోని వారుండరు. పేరుకు తగ్గట్టు గయ్యాళి మనస్తత్వం. సినీ నటి సూర్యకాంతం సినిమాల్లోనే గయ్యాళితనం చూపిస్తుండేది. కానీ ఈ సూర్యకాంతం నిజజీవితంలోనూ గయ్యాళి మనిషి. ముఖ్యంగా తన స్వార్థం తాను చూసుకుంటుంది. కానీ వచ్చిన చిక్కంతా దాని గురించే. తన ఇంట్లోని చెత్తంతా ఎదురింటి ముందర, పక్కింటి ముందర పడేసి వస్తుంది. తన ఇంటి చుట్టూ శుభ్రంగా ఉండేలా చూస్తుంది. ఇదంతా ఎవ్వరూ గమనించకుండా చేసేది. కొన్నాళ్ళు గడిచిన తరువాత ఆ కాలనీలో ఉన్న అందరి ఇళ్ళల్లో నెమ్మదిగా ఒక్కొక్కరికీ అనారోగ్యం మొదలయ్యింది. కొందరు దగ్గు.. జలుబు, మరికొందరు జ్వరాలతో బాధపడసాగారు.

ఒక్క సూర్యకాంతం ఇంట్లో మాత్రం అందరూ ఆరోగ్యంగానే ఉన్నారు. అందరి ఆరోగ్యాలు గమనించింది సూర్యకాంతం. "తానేమైనా తప్పు చేస్తున్నానా" అని ఒక్క క్షణం ఆలోచించింది. కానీ తన స్వభావం అది కాకపోవటంతో వెంటనే దులిపేసుకుంది. హా.. అలా తన వల్ల ఏం కాదు.. బయట దవాఖానాలో ఎంత మంది జ్వరాలతో లేరు! అనుకుంటూ తనని తాను సమర్థించుకుంది. తన మీద ఎవరికీ అనుమానం రాకుండా ఒకసారి అందరినీ పలకరించి వద్దామని బయలుదేరింది.

మొదట ఎదురింటికి వెళ్ళింది.

"ఏంటమ్మా ఎలా ఉంది పిల్లలకీ" అంటూ ప్రేమ నటిస్తూ అడిగింది సూర్యకాంతం.

"ఏమో ఆంటీ... ఎంతకూ తగ్గటం లేదు.. డాక్టర్‌ను అడిగితే బయట ఇంత అపరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఎలా ఉంటారు... కాస్త శుభ్రంగా ఉంచుకోవాలి" అన్నారు.

"ఆంటీ మరి నేను ఇల్లంతా శుభ్రంగానే ఉంచుతాను.. బయట అలా ఎందుకుంటుందో" అన్నది.

సూర్యకాంతం ఉలిక్కిపడింది.. "ఇదేదో తిరిగి తిరిగి నాకే చుట్టుకునేట్టు ఉంది. ఇక్కడి నుండి బయటపడటం మేలనుకుంది".

"సరే జాగ్రత్తమ్మా.. నేను మళ్ళీ వస్తాను" అంటూ త్వరగా బయటికి వచ్చేసింది.

ఇలా దగ్గరి ఇళ్లకు వెళ్ళటం మంచిదికాదు. "ఇంటికి కొంచెం దూరంగా ఉన్న ఇళ్లకు వెళ్లి పలకరిద్దాం" అనుకుంది. నాలుగైదు ఇండ్ల అవతల ఉన్న ఇంటికి వెళ్లి పలకరించింది.

"అక్కడైతే గుండెల్లో రాయి పడ్డట్టే" అయ్యింది.

అక్కడ ఆరోగ్యం బాగా లేదన్న బాధతో.. "ఏంటో సూర్యకాంతం వదినా! మేము మా ఇంటితో పాటు బయట, చుట్టుపక్కల ఎంతో శుభ్రంగా ఉంచుతాం. కానీ కొన్నాళ్ళ నుండి చూస్తున్నా.. ఎవరో బుద్ధిలేనోల్లు ఎక్కడి చెత్తో తెచ్చి మా ఇంటి ముందు పోస్తున్నారు.. వాళ్ళ జీవితాలు నాశనమైపోను.. మా జీవితాలతో ఆడుకుంటున్నారు" అంటూ తిట్టటం ప్రారంభించింది.

సూర్యకాంతంకు చెమటలు పట్టాయి. ఆ టెన్షన్ తగ్గించుకోవటానికి మరో నాలుగు ఇళ్లకు వెళ్ళింది. అక్కడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. ఇక లాభం లేదనుకొని కామ్‌గా ఇంటికి వచ్చేసింది.

ఆ రోజు సాయంకాలం అందరూ బయట కూర్చొని మాట్లాడుకుంటున్నారు. అందరి ఇళ్లలోకి వచ్చి వెళ్ళటంతో అందరూ సూర్యకాంతం విషయమే మాట్లాడసాగారు. మాటల్లో వాళ్లకు సందేహం రానే వచ్చింది.. "అసలే సూర్యకాంతం గుణం మంచిది కాదు, దానికి తోడు చెత్త విషయం రాగానే వెళ్ళిపోయింది. కొంపదీసి మన ఇండ్ల ముందట తనే చెత్త పోయటం లేదు కదా" అనుకున్నారు.

ఆ రోజు రాత్రి అందరూ వాళ్ల ఇంటి కిటికీల నుండి చూడసాగారు. అనుకున్నట్టే సూర్యాకాంతం విషయం బయట పడింది.

ఒక పెద్దాయన "ఎందుకిలా చేస్తున్నావని" అడిగితే.. "నేనలా ఏమీ చేయలేదు.. నాకేం తెలియదని" దబాయించింది.

ఒకరోజు కాలనీ వారంతా కలిసి సూర్యాకాంతం ఇంటికి వచ్చారు.

"చూడమ్మా... మీరు మరోసారి ఇలాంటి పని చేస్తే సహించేది లేదన్నారు".

"ఏమిటి మీరు నాకు చెప్పేది. సహించేది" అంటూ గయ్యిమని వారిపై గట్టిగా అరిచినంత పని చేసింది.

ఆమె నోటి దురుసుతనం చూడలేక, ఆ ధాటికి తాళలేక అందరూ వెనక్కి తిరిగి వచ్చారు.

పరిస్థితి ఏ మాత్రం మారలేదు. ఇక లాభం లేదనుకొని అందరూ కలిసి ఒక తీర్మానానికి వచ్చారు.

× × ×

అలాగే కొన్ని రోజులు గడిచిపోయాయి.

"హమ్మయ్య.. నాకు భయపడిపోయి ఇక ఎవ్వరూ ఏమీ మాట్లాడటం లేదు" అని మరింత దర్జాగా ఆ పని వెలగబెట్ట సాగింది.

ఒకరోజు ఉదయమే కాలింగ్ బెల్ మోగింది. "ఎవరా" అనుకుంటూ వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా మున్సిపాలిటీ అధికారులు నిల్చుని ఉన్నారు. వెనకాల స్వచ్ఛభారత్ బండిలో చెత్త ఎత్తుతున్నారు.

"ఏమిటీ... ఇలా వచ్చారు?" లోలోన ఆశ్చర్యపోతూ బయటికి మర్యాదగా అడిగింది.

"ముందుగా మీరు వెయ్యి రూపాయలు ఫైన్ కట్టాలి" అన్నారు.

"పైనా... ఎందుకు??" నోరెల్లబెట్టింది సూర్యకాంతం.

"ఎందుకేమిటి... మీకు మున్సిపాలిటీ వారు చెత్తబుట్టలు ఇచ్చింది ఎందుకు?" ఇలా ఇంటిముందు, రోడ్లపైన చెత్త వేయకుండా ఉండడానికేగా! "అందరి ఇళ్ల ముందు ఎంత శుభ్రంగా వుందో, మీ ఇంటి ముందు ఎంత చెత్త వుందో ఒకసారి చూడండి." "మేం రోజు ఈ స్వచ్ఛభారత్ వాహనం ద్వారా కూడా మైకులో విన్పిస్తూనే వున్నాం. ఇలా బయట చెత్త పడేయకూడదు.. పడేస్తే ఫైన్ కట్టాలని... అయినా మీరు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా! దీని వల్ల ఎంతమంది అనారోగ్యపాలవుతారో తెలుసా?" అంటూ గట్టిగా మందలించేసరికి అందరి మీద ఎగిరిపడే సూర్యకాంతం నోరు విప్పలేకపోయింది. "అయినా తన వాకిట్లో చెత్త ఉండదు కదా" అనుకుంటూ వాళ్ళను దాటుకొని ఇంటి బయటికి వెళ్లి చూసి షాక్ అయ్యింది. అంతా చెత్తతో నిండిపోయి ఉంది.

ఇదంతా కాలనీ వారు తనకు బుద్ధి చెప్పాలని చేసిన పనే అని అర్థం అయిపోయింది. ఏమీ చేయలేక ఫైన్ కట్టింది.

"ఇంకోసారి ఇలా జరిగితే ఫోరంలో కేస్ పెట్టాల్సి వస్తుంది జాగ్రత్త" అంటూ బెదిరించేసరికి అవమానంతో, సిగ్గుతో తలదించుకుంది.

"తాను తీసుకున్న గోతిలో తానే పడ్డట్టు" అయ్యింది అనుకుంది.

తాను చేసిన పనివల్ల అందరికీ ఎంత ఇబ్బందయ్యేదో తెలిసి వచ్చింది.

"ఇక ముందు అలా జరగదని" కాలనీ వారికి క్షమాపణ చెప్పింది.

:: శుభం ::

**(మిగతా కథ వచ్చే సంచికలో)**

– మాదారపు వాణిశ్రీ
ఫోన్ : 9247286668
బొమ్మలు: కైరం బాబు

# చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ

హైదరాబాద్ (Regd. 720/1982)

బాల చెలిమి

పిల్లల వికాస పత్రిక

## తెలంగాణ బడి పిల్లల కథలు



10 పుస్తకాల సెట్ ధర రూ.330 • తగ్గింపు ధర రూ. 300

పిల్లలకు అత్యంత ఆనందానిచ్చేది ఆట బొమ్మలు, కథల పుస్తకాలే. పాఠ్యపుస్తకాలు అందించే జ్ఞానానికి సమాంతరంగా మరెంతో లోకజ్ఞానాన్ని అందించేది బాల సాహిత్యమే. పుస్తకాలు పిల్లల ఆలోచనా నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి. వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. చరిత్ర, సంస్కృతి, కళలు, సైన్స్, మానవ స్వభావాలు, జంతు స్వభావాలు, ఆరోగ్య సంబంధిత అంశాలు - ఒకటేమిటి ప్రాథమిక విజ్ఞానఖని బాలసాహిత్యం, పిల్లలో నైతికతను, ఆధ్యాత్మికతను, సక్రమమైన ప్రవర్తనను, మంచి చెడుల అవగాహనను పెంచే బాధ్యతను బాలసాహిత్యమే నెరవేర్చగలదు.

ఇవి అచ్చంగా మన పిల్లలు రాసిన కథలు, స్వచ్ఛమైన కథలు. 'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ' తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో గతంలో వెలువరించింది. అవి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ విశేష ఆదరణ పొందాయి.

అలాగే ఇప్పుడు పిల్లలకోసం తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల బాల సాహిత్య రచయితలు రాసిన **"పెద్దలు రాసిన పిల్లల కథలు"** పది సంకలనాలను అందమైన బొమ్మలతో వెలువరించింది. చిన్నారులు, పెద్దలు, సాహితీ వేత్తలు ఎప్పటివలె ఈ పుస్తకాలను ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

-మణికొండ వేదకుమార్

చైర్మన్, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ

## పెద్దలు రాసిన పిల్లల కథలు (ఉమ్మడి పది జిల్లాలు)



10 పుస్తకాల సెట్ ధర రూ.350 • తగ్గింపు ధర రూ. 300



ప్రతులకు

అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు. మరియు

'భూపతి సదన్' 3-6-716, స్ట్రీట్ నెం.12,

హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029

ఫోన్ : 9030 6262 88

*email: edit.chelimi@gmail.com* *website : www.balachelimi.com*



## చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన ఇతర పుస్తకాలు



DECCAN LAND,
ISSN 2581-3188

Telugu Monthly Magazine Date of Publication 26th - June 2025
Postal Dates: 28th & 29th Every Month
Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyderabad-01.

PRGI Regn. No. TELTEL/2012/46784
Postal Regn.No.HCD/1167/2024-2026




Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, 12th Street, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar